


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 18 శుక్రవారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 213

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




## తెలంగాణ రాష్ట్రానికి జపాన్ పెట్టుబడులు

- సీఎం రేవంత్ జపాన్ టూర్ సక్సెస్
- తొలి రోజే రూ.5,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- సీఎం రేవంత్ రెడ్డికి జపాన్‌లో ఘన స్వాగతం
- పలు సంస్థలతో రేవంత్ రెడ్డి భేటీ అవుతూ బిజీ బిజీ



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా.. సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి జపాన్‌లో ఘన స్వాగతం లభించింది. మరోవైపు.. జపాన్ వెళ్లింది మొదలు పలు సంస్థలతో రేవంత్ రెడ్డి భేటీ అవుతూ బిజీ బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ.1,000 కోట్ల

## సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుల నియామకం

- అవార్డుల విధి విధానాలను ఖరారు చేసే బాధ్యతను ప్రముఖ దర్శకులు 'దాసి' నరసింగరావుకు అప్పగింత



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో గద్దర్ ఫిల్మ్ అవార్డులను వీలైనంత త్వరగా ఇవ్వాలని కంకణం కట్టుకున్నారు. అందుకోసం టి.జి. ఎఫ్.డి.సి. ఛైర్మన్ గా 'దిల్' రాజును నియమించడంతో పాటు ఈ అవార్డుల విధి విధానాలను ఖరారు చేసే బాధ్యతను ప్రముఖ దర్శకులు 'దాసి' నరసింగరావు టీమ్ కు అప్పగించారు. వారు సంతృప్తికరంగా నివేదికను సమర్పించడంతో, గద్దర్ ఫిల్మ్ అవార్డుల విషయంలో మరో కీలకమైన అడుగు పడింది. ఇప్పటికే గద్దర్ ఫిల్మ్ అవార్డులను 2024 నుండి ఇవ్వాలనే నిర్ణయం జరిగిపోయింది. అలానే 2014 నుండి 2023 వరకూ యేడాదికి ఒక ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేయాలనే నిర్ణయించారు.

ఇదిలా ఉంటే... బుధవారం 2024 అవార్డులకు సంబంధించి జ్యూరీ సభ్యుల సమావేశం జరిగింది. జ్యూరీ ఛైర్ పర్సన్‌గా జయసుధ వ్యవహరిస్తారని టీజీ ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఇక కమిటీ సభ్యులుగా జీవిత రాజశేఖర్ (నటి, దర్శకురాలు), కె. దశరథ్ (దర్శకుడు), బి.వి. నందినీ రెడ్డి (దర్శకురాలు), ఇ. విజయ్ కుమార్ రావు (ఎగ్జిబిటర్), లక్ష్మీనారాయణ (జర్నలిస్ట్), ఎల్. శ్రీనాథ్ (దర్శకుడు), డా. ఆకునూర్ గౌతమ్ (ఫిల్మ్ అనలిస్ట్), కాసర్ల శ్యామ్ (గీత రచయిత), సి. ఉమా మహేశ్వరరావు (దర్శకుడు), శివనాగేశ్వరరావు (దర్శకుడు), వి.ఎన్. ఆదిత్య (దర్శకుడు), జి. వెంకట రమణ (జర్నలిస్ట్), ఏడిద రాజా (నిర్మాత) ఉన్నారు. అలానే టి.జి.ఎఫ్.డి.సి. మేనేజింగ్ డైరెక్టర్ ఈ జ్యూరీ సభ్యుడిగా ఉండటంతో పాటు కన్వీనర్ గా వ్యవహరిస్తారు.

## చారిత్రక కట్టడాలకు నష్టం కలగకుండా మెట్రో నిర్మాణం

- పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై హైకోర్టు కీలక ఆదేశాలు
- చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని ఆదేశం
- 22లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- తదుపరి విచారణను ఈ నెల 22కి వాయిదా

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు గురువారం విచారణ జరిపింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ వేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. మెట్రో నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ తన పిటిషన్‌లో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏఏజీ వాదనలు వినిపించారు. పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని ఈ సందర్భంగా కోర్టుకు స్పష్టం చేశారు. చారిత్రక కట్టడాలను కూల్చడం లేదని తెలిపారు. పరిహారం చెల్లించాకే స్థలాలు సేకరించి నిర్మాణాలు చేపడతామని, దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏఏజీ హైకోర్టును కోరారు. ఈ క్రమంలో హైకోర్టు ధర్మాసనం స్పందించింది. మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని సూచించింది. పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఏప్రిల్ 22 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక, పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 22కి వాయిదా వేసింది. ఇది ఇలావుండగా, హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెంచేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎల్

## వర్షిణిని బలి ఇవ్వనున్న అఘోరీ?

2

- సంచలన నిజాలు వెలుగులోకి..
- మధ్యప్రదేశ్‌లోని ఓ చిన్న ఆలయంలో అఘోరీ, వర్షిణి పెళ్లి
- శ్రీవర్షిణి పెళ్లి వ్యవహారం మరోసారి నెట్టింట హల్ చల్
- పరారీలో ఉన్న అఘోరీ, వర్షిణి..ఫోన్లు స్విచ్ ఆఫ్
- అతీత శక్తుల కోసం వర్షిణిని బలి ఇస్తున్నారనే ప్రచారం



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరీ అలియాస్ అల్లూరి శ్రీనివాస్ అంశం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. తాజాగా ఏపీకి చెందిన వర్షిణి అనే యువతిని గుట్టుచప్పుడు కాకుండా పెళ్లి చేసుకుంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని ఓ చిన్న ఆలయంలో అఘోరీ, వర్షిణి పెళ్లి చేసుకున్న వీడియో బయట చక్కర్లు కొట్టింది. ఈ వీడియోలో వర్షిణి మెడలో అఘోరి తాళికట్టగా.. ఇద్దరూ ఒకరికొకరు దండలు మార్చుకున్నారు. ఆ తర్వాత తలంబ్రాలు పోసుకోవడం, ఏడడుగులు కూడా కలిసి నడిచిన దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. పెళ్లి తర్వాత తనకు సంసారం సుఖం అక్కరలేదని, ఆధ్యాత్మిక జీవితం గడుపుతానని.. అవసరమైతే ఒక అనాథ బిడ్డను పెంచుకుంటానని వర్షిణి గతంలోనే వెల్లడించింది. అయితే అఘోరీ-శ్రీవర్షిణి పెళ్లి వ్యవహారం మరోసారి నెట్టింట హల్ చల్ చేస్తోంది. వీరిద్దరూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఫోన్లు స్విచ్ఛాఫ్ రావడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వర్షిణిని అఘోరీ బలి ఇవ్వబోతున్నాడా? అని కొందరి నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో అఘోరీ వర్షిణిను ఏం చేస్తాడో అన్నదానిపై తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ నెలకొంది. కన్న తల్లిదండ్రులను అన్నను వదిలి అఘోరీని పెళ్లి చేసుకున్న వర్షిణికి పిచ్చి లేసిందని కొందరు అంటున్నారు. అంతేకాకుండా వర్షిణిని అఘోరీ బలి ఇవ్వబోతున్నాడా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు మరికొందరు నెటిజన్లు. అఘోరీకి నిజంగా శక్తులున్నాయా? అంటూ మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరైతే.. అఘోరీ ఫేకా, రియలా అంటూ చర్చించుకుంటున్నారు.

# ముందుకెళ్లొద్దు!

## వక్ఫ్ చట్టంపై సుప్రీం స్టేటస్ కో

- వివాదాస్పద వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- వివాదాస్పద క్లాజ్‌లతో కూడిన వక్ఫ్ చట్టంపై దాఖలైన 73 పిటిషన్లపై విచారణ
- తమ ఆదేశాలపై అభిప్రాయం చెప్పాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు
- సుప్రీం కోర్టు ఆదేశాలపై ముస్లింలకు ఊరట

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించిన వివాదాస్పద వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. పలు వివాదాస్పద క్లాజ్ లతో కూడిన వక్ఫ్ చట్టంపై దాఖలైన 73 పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు దీనిపై ముందుకెళ్లొద్దని కేంద్రాన్ని ఆదేశించింది. అలాగే తమ ఆదేశాలపై అభిప్రాయం చెప్పాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీంతో ముస్లింలకు ఊరట దక్కినట్లయింది. దేశంలోని ముస్లిం దాతృత్వ ఆస్తుల నిర్వహణను నియంత్రించే చట్టాలలో మార్పులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో ఇవాళ రెండోరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తదుపరి విచారణ వరకు "వక్ఫ్ నియామకాలు ఉండవని, అలాగే ప్రస్తుత స్థితిలో ఎలాంటి మార్పు ఉండదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు దీనిపై స్టేటస్ కో విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను చేర్చడం వంటి చట్టంలోని కొన్ని భాగాల అమలును సుప్రీంకోర్టును మే 5 వరకూ నిలిపేస్తూ ఆదేశాలు ఇచ్చింది. అప్పటి వరకు ఈ చట్టంలోని 'వక్ఫ్ బై యూజర్' నిబంధనను కూడా డీనోటిఫై చేయరాదని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. అప్పటివరకూ వక్ఫ్ బోర్డులకు ఎలాంటి నియామకాలు జరగవని కేంద్రం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. వక్ఫ్ చట్టంలో భారీ మార్పులు చేస్తూ కేంద్రం తెచ్చిన

## క్రైస్తవ బోధకుడు గ్రాహం స్టెయిన్స్ హంతకుడికి విముక్తి



- 25 ఏళ్ల తర్వాత హంతకుడు మహేంద్ర హెంబ్రమ్ విడుదల..!
- ఆస్ట్రేలియాకు చెందిన క్రైస్తవ మత ప్రబోధకుడు గ్రాహం స్టెయిన్స్‌ను,
- ఆయన ఇద్దరు మైనర్ కుమారుల్ని జీపులో సజీవదహనం
- సత్ప్రవర్తన కింద జైలు నుంచి విడుదల చేసిన బీజేపీ ప్రభుత్వం

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

ఆస్ట్రేలియాకు చెందిన క్రైస్తవ మత ప్రబోధకుడు గ్రాహం స్టెయిన్స్‌ను, ఆయన ఇద్దరు మైనర్ కుమారుల్ని జీపులో సజీవదహనం చేసిన కేసులో దోషిగా తేలి పాతికేళ్లుగా జైలుశిక్ష అనుభవిస్తున్న మహేంద్ర హెంబ్రమ్ విడుదల య్యాడు. ఈ కేసులో పాతికేళ్లుగా జైలుశిక్ష అనుభవిస్తున్న మహేంద్ర హెంబ్రమ్‌ను ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం సత్ప్రవర్తన కింద జైలు నుంచి విడుదల చేసింది. ఈ నిర్ణయాన్ని విశ్వహిందూ పరిషత్ స్వాగతించింది. 1999 జనవరిలో ఒడిశాలోని కియోంజర్ జిల్లాలోని మనోహర్ పూర్ లో జీపులో నిద్రిస్తున్న గ్రాహం స్టెయిన్స్, ఆయన ఇద్దరు మైనర్ కుమారుల్ని పెట్రోల్ పోసి కొందరు నిప్పంటించారు. క్రైస్తవ మత మార్పిడులకు పాల్పడుతున్నాడనే కారణంతో దారాసింగ్ అనే ప్రధాన దోషితో పాటు మహేంద్ర హెంబ్రమ్ మరికొందరు ఇలా ఆయన్ను హత మార్చారు. ఈ కేసులో మొత్తం 51 మంది నిందితుల్ని పోలీసులు అరెస్టు చేశారు. సుదీర్ఘ విచారణ తర్వాత కోర్టు ఇందులో 37 మందికి మూడేళ్ల జైలుశిక్ష మాత్రమే విధించింది. కానీ ప్రధాన నిందితులైన దారాసింగ్, హెంబ్రమ్ కు మాత్రం జీవిత ఖైదు విధించింది. దీంతో వీరు అప్పటి నుంచి జైల్లోనే మగ్గుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఒడిశాలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ముందుగా మహేంద్ర హెంబ్రమ్ ను సత్ప్రవర్తన కారణంగా విడుదల చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో కియోంజర్ జైలు నుంచి హెంబ్రమ్ ఇవాళ విడుదలయ్యాడు. తాను చేయని తప్పిదానికి పాతికేళ్లు జైల్లో గడిపినట్లు హెంబ్రమ్ చెప్తున్నాడు. మరోవైపు హెంబ్రమ్ విడుదలను విశ్వహిందూ పరిషత్ స్వాగతించింది. ఇదో శుభదినం అని వీహెచ్ పీ నేతలు వ్యాఖ్యానించారు. అటు మరో నిందితుడు దారా సింగ్ క్షమాభిక్ష పెట్టి విడుదల చేయాలని సుప్రీం కోర్టుతో పాటు రాష్ట్రపతి వద్దా గతేడాది పిటిషన్లు పెట్టుకున్నాడు. ఇవి పెండింగ్ లో ఉన్నాయి.

## దాల్మియా సిమెంట్స్ రూ.793 కోట్ల విలువైన ఆస్తులు ఈడీ అటాచ్

- దశాబ్దానికి పైగా దర్యాప్తు.. జగన్ ఆస్తుల కేసుల్లో ఈడీ, సీబీఐ జోరు
- దాల్మియా సిమెంట్స్‌కు ఈడీ భారీ షాక్..ఆస్తుల ఎటాచ్‌మెంట్
- ఇప్పటికే జగన్ అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ ఛార్జిషీట్లు దాఖలు



2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దశాబ్దానికి పైగా దర్యాప్తు జరుగుతున్న ఈ కేసుల్లో ఈడీ, సీబీఐ నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నట్లు ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్లు కూడా దాఖలైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు వేగం పెంచాయి. ఈ నేపథ్యంలో ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న దాల్మియా సిమెంట్స్‌కు ఈడీ భారీ షాకిచ్చింది. దీంతో రాబోయే రోజుల్లో ఎలాంటి పరిమాణాలు చోటు చేసుకోబోతున్నాయనే టెన్షన్ నెలకొంది. గతంలో వైఎస్ ప్రభుత్వ హయాంలో కడప జిల్లాలోని 417 హెక్టార్ల సున్నపురాయి గనుల్ని దాల్మియా సిమెంట్స్‌కు లీజుకు అప్పగించింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నట్లు సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ లీజులు పొందేందుకు అప్పట్లో దాల్మియా సిమెంట్స్ జగన్ సాయం తీసుకున్నట్లు సీబీఐ ఆరోపిస్తోంది. దీనిపై ఇప్పటికే ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో దాల్మియా సిమెంట్స్‌కు చెందిన రూ.793 కోట్ల విలువైన ఆస్తుల్ని ఈడీ అటాచ్ చేసింది. దాల్మియా సిమెంట్స్ అప్పట్లో జగన్‌కు ఈ లీజు ఇప్పించినందుకు ప్రతిఫలంగా రూ.150 కోట్ల ముడుపులు చెల్లించినట్లు సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఇందులో దాల్మియా సిమెంట్స్ మరో సంస్థ రఘురామ్ సిమెంట్స్ లో 95 కోట్ల విలువ చేసే షేర్లతో పాటు 55 కోట్లు హవాలా మార్గాల్లో జగన్‌కు చెల్లించినట్లు అభియోగాల్లో తెలిపింది. దీంతో మనీలాండరింగ్ కింద ఈడీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ దాల్మియా సిమెంట్స్ ఆస్తుల్ని అటాచ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే జగన్

## గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు బ్రేక్!

- గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు
- ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వవద్దన్న హైకోర్టు
- సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించవచ్చని స్పష్టీకరణ

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1 నియామక ప్రక్రియపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామక ప్రక్రియపై విచారణ పూర్తయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఇవ్వవద్దని ఆదేశించింది. అయితే వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను మాత్రం కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

గ్రూప్-1 ఫలితాలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. రెండు

## ప్రధాని మోడీ ఏపీ పర్యటన

- మోడీ మే 2న ఢిల్లీ నుంచి బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి
- అక్కడ నుంచి బయలుదేరి అమరావతికి..పలు కార్యక్రమాలకు హాజరు
- అమరావతి సచివాలయం వెనుక భాగంలో బహిరంగ సభ వేదిక
- ప్రధాని పర్యటన నేపథ్యంలో ఎస్పీజీ బృందం భద్రత ఏర్పాట్లపై పర్యవేక్షణ

2


న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రాబోతున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆయన పర్యటన షెడ్యూల్ ను ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాష్ట్ర రాజధాని అయిన అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. ఈ మేరకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు



# తెలంగాణలో అప్పటి వరకు వానలే.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో మరో మూడురోజులు వానలు కొనసాగే అవకాశముం దని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ద్రోణి వాయువ్య రాజస్థాన్ మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి తూర్పు రాజస్థాన్, సెంట్రల్ మహారాష్ట్ర, ఇంటీరియర్ కర్నాటక, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతోందని వాతావరణశాఖ పేర్కొంది. దక్షిణ రాయలసీమ, పొరుగు ప్రాంతాల్లో ఉపరితల ఆవర్త నం సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగు తోందని చెప్పింది. తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఇంటీరియర్ కర్నాటక, మరాఠ్వాడ, ఉత్తర ఇంటీరి యర్ కర్నాటక వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్న ద్రోణి బలహీనపడిందని వివరించింది. ఈ క్రమంలో రాగల మూడురోజుల్ల రాష్ట్రంలో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంట కు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులు వచే అవకేశం ఉందని చెప్పింది. గురువారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, ఖమ్మం, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాలో వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉంది వివరించింది. మరో వైపు రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.



## 'మా ఊరికి కల్లు కావాలి.. లేదంటే చచ్చిపోతాం.. పిచ్చి లేస్తుంది'



**కామారెడ్డి జిల్లా-నవభూమి:**కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం మల్లాపూర్ గ్రామంలోని ప్రజలు కల్లు కోసం ఆందోళన చేస్తున్నారు. కల్లు లేక గ్రామంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామంటూ ఆందోళనకు దిగారు. బీర్కూర్, నరసురా బాద్ మండలాల్లోని పలు గ్రామాల్లో కల్తీకల్లు బారిన పడి గతంలో పలువురు హాస్పిటల్ పాలయ్యారు. ఈ నేపథ్యంలోనే.. కల్తీ కల్లును కట్టడి చేసే క్రమంలో.. కల్లు సరఫరా జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో.. 10 రోజుల నుంచి కల్లు దొరకకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కల్లు తాగకపోవడంతో నరాల నొప్పి, అన్నం పోవడం లేదు, స్పృహ తప్పి పడిపోతున్నామంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వింత వింతగా పరివర్తిస్తూ విచిత్ర చేష్టలు చేస్తుండటంతో బాధితుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కల్లు దుకాణాలను పునరుద్ధరించాలంటూ బాధితుల కుటుంబ సభ్యుల డిమాండ్ చేస్తున్నారు.

## మందు బాబులకు షాక్.. మళ్లీ పెరగనున్న మద్యం ధరలు..?



**హైదరాబాద్-నవభూమి:** మందుబాబులకు షాకింగ్ న్యూస్.. త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. చీప్ లిక్కర్ మినహాయించి.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్ బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు సమాచారం. ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.రెండు, మూడు విధానాల్లో లిక్కర్? ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. ఏయే విధానం ద్వారా ఎంత ఆదాయం ప్రభుత్వానికి పెరుగుతుందో కూడా ఆ నివేదికల్లో వెల్లడిస్తారు. అధికారులతో సమీక్షించిన తర్వాత మరింత లోతైన అధ్యయనం చేసి ధరలు పెంపుపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు రాబడి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది.

## ఎంత ఘోరం చేశావమ్మా..

**హైదరాబాద్-నవభూమి:** నగరం శివారులోని గాజుల రామారంలో ఘోరం జరిగిపోయింది. కన్న తల్లే తన ఇద్దరు పిల్లలను చంపేసింది. ఆ పై తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అసలేం జరిగింది.. ఆ తల్లి తన పిల్లలను ఎందుకు చంపాల్సి వచ్చింది.. తానెందుకు చనిపోయింది.. పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం..గాజుల రామారంలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. తన ఇద్దరు పిల్లలను కొడవలితో నరికి చంపింది. పిల్లలిద్దరూ చనిపోయారని నిర్ధారించుకున్నాక.. తానూ ఆత్మహత్య చేసుకుంది. భవనంపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మహిళ ఇంతటి దారుణానికి పాల్పడటానికి కుటుంబ కలహాలే కారణం అని భావిస్తున్నారు. ఈ అంశంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతులు తల్లి తేజస్విని, పిల్లలు హర్షిత్ రెడ్డి(11), ఆశిష్ రెడ్డి(9)గా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

## ఎస్ఎల్‌బీసీ కార్మికుల ఆచూకీ కోసం 3 షిఫ్ట్‌లుగా రెస్క్యూ ఆపరేషన్ : ప్రత్యేక అధికారి



**అచ్చంపేట-నవభూమి:** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్ట్‌లుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీబీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు.డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటువంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు తెలిపారు.టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు చేసినట్లు, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు, సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


## బయట చల్లని జ్యూస్ తాగుతున్నారా? చూస్తే వాంతులే.. !



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది చల్లని జ్యూసులు తాగేందుకు మొగ్గుచూపుతు న్నారు. అయితే, అపరిశుభ్రమైన ప్రదేశాలలో జ్యూసులు తయారు చేస్తున్నారనే విషయం ఆందోళన కలిగిస్తుంది. చాలా చోట్ల ముఖ్యంగా వీధి వ్యాపారులు, చిన్నపాటి దుకాణాలలో ఏమాత్రం పరిశుభ్రత పాటించటం లేదు. ప్రజల ప్రాణాలను లెక్క చేయకుండా జ్యూస్ తయారీకి అవసరమైన పండ్లను సరిగ్గా కడగకపోవడం, పాడైపోయిన పండ్లను ఉపయోగించటం వంటివి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జ్యూస్ సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు రైడ్స్ చేస్తున్నారు. తాజాగా.. నగరంలో అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన అమీర్‌పేటలోని పలు జ్యూస్ షాపులపై అధికారులు రైడ్స్ చేశారు. అక్కడ తుప్పు పట్టి అపరిశుభ్రంగా ఉన్న ఫ్రిడ్జ్‌లో స్టోర్ చేసిన కుళ్లిపోయిన పండ్లను గుర్తించారు. జ్యూస్ తయారీకి వినియోగించే పండ్లపై ఈగలు, బొద్దింకలు వాలటం, ఎక్స్‌పైరీ అయిపోయిన కలర్ సిరప్స్ వాడటాన్ని గుర్తించారు. అందుకు సంబంధించిన ఫొటోలను అధికారులు ట్విట్టర్ ఎక్స్ హ్యాండిల్‌లో షేర్ చేశారు. ఆ ట్వీట్‌కు నెటిజన్లు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అమ్మబాబోయ్ చూస్తే వాంతులు వస్తున్నాయని.. ఇవి చూశాక బయట జ్యూస్ తాగే పరిస్థితి లేదని కామెంట్స్ చేస్తున్నారు.కాగా, బయట జ్యూస్ తాగేవారు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. బయట జ్యూస్ తీసే యంత్రాలు, గ్లాసులు, ఇతర పరికరాలను సరిగ్గా శుభ్రం చేయకపోతే వాటి ద్వారా ఇన్ఫెక్షన్లు వ్యాపించే అవకాశం ఉందని చెబుతున్నారు. జ్యూసులు తయారుచేసే ప్రదేశం దుమ్ము, ధూళి, ఇతర కాలుష్య కారకాలతో నిండి ఉండవచ్చునని వాటి ద్వారా కూడా రోగాలు వస్తాయని అంటు న్నారు. అపరిశుభ్రమైన చోట్ల తయారుచేసిన జ్యూసులు తాగడం వల్ల కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. కొన్నిసార్లు మరింత తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కూడా దారితీయవచ్చునని హెచ్చరిస్తున్నారు.కాబట్టి బయట చల్లని జ్యూసులు తాగాలనిపించినప్పుడు పరిశుభ్రమైన ప్రదేశాలను ఎంచుకోవడం చాలా ముఖ్యమని అంటున్నారు. వీలైనంత వరకు బయట జ్యూసులు తాగకుండా ఇంట్లోనే తయారు చేసుకుంటే మేళని అంటున్నారు.

## పేదలకు సర్కార్ తీపి కబురు.. అర్హులైన వారికి భూములు

### మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి పోర్టల్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, అప్పీళ్లు, భూ రికార్డుల సవరణల కోసం తొలుత తెలం గాణలోని నాలుగు మండలాల్లో భూ భారతిని ప్రారంబించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపురం, నారాయణపేట జిల్లా మద్దూరు మండలాల్లో భూముల క్రయవిక్రయాలు, ఇతర భూ సంబంధిత సేవలు భూ భారతి పోర్టల్ ద్వారా నిర్వహిం చనున్నారు.భూభారతి పైలెట్ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేసిన ఈ 4 మండలాల్లో నేటి నుంచి రెవెన్యూ సదస్సులు జరగను న్నాయి. అక్కడ రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులు దరఖాస్తులు స్వీకరించి, వాటిని పోర్టల్ ద్వారా పరిష్కరిస్తారు. ఈ సదస్సులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు నారాయణపేట జిల్లా మద్దూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి పొంగులేటి.. భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ కాబోతోందని అన్నారు. గతంలో ధరణిలో డబ్బులు కట్టాల్సి వచ్చేదని.. భూ భారతిలో రూపాయి కూడా చెల్లించకుండానే అప్లికేషన్లు చేసుకోవచ్చునని చెప్పారు.అదే సమయంలో తెలంగాణలోని పేదలకు ఆయన తీపి కబురు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను కొల్లగొట్టిందని ఆరోపించిన పొంగులేటి.. ఆడిట్ చేసి ఆ భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ధరణిని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలను దొచేసిందన్నారు. ధరణిలో తప్పులు ఉన్నాయంటూ బీఆర్ఎస్ నేతలే తన వద్దకు వచ్చారని వెల్లడించారు. భూ భారతి పోర్టల్ ద్వారా ఆక్రమణ గురైన భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అనంతరం వాటిని రాష్ట్రంలోని అర్హులైన పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలోని రైతుల భూ సమస్యలను ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా పరిష్కరి స్తామని అన్నారు. అధికారులే స్వయంగా ప్రజల వద్దకు వచ్చి వారి భూ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తారని పొంగులేటి వెల్లడిం చారు. రైతుల సమస్యలు తెలుసుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. మే 1 నుంచి రాష్ట్రంలోని మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలట్ మండ లంగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తామన్నారు. భవిష్యత్తులో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా భూ భారతి చట్టం ద్వారా వారికి పూర్తి భద్రత కల్పిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

## తెలంగాణ రాష్ట్రానికి జపాన్ పెట్టుబడులు

**(1వపేజీ తరువాయి)** ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షం లో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు.“ జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ.5,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనాలున్నా యి. ఫ్యూచర్ సిటీలో.. మారుబేని ఇండస్ట్రి యల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ డిఫె న్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతా రు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరు గుపడుతుందన్నారు. తెలంగాణలో అను వైన అవకాశాలు.. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకు రావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ముఖ మంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిం చారు. అక్కడున్న అవకాశాలను వినియోగించు కునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. 65 దేశాలలో.. మారుబేని కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలా పాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ మరియు మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

## ప్రధాని మోడీ ఏపీ పర్యటన

**(1వపేజీ తరువాయి)**చేయనుంది. ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు నరేంద్ర మోడీ మే రెండవ తేదీన ఢిల్లీ నుంచి బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడినుండి బయలుదేరి ప్రధాని మోదీ అమరావతికి చేరుకుంటారు. సాయంత్రం నాలుగు గంటలకు రాజధాని పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వం భారీ బహిరంగ సభను ప్లాన్ చేసింది. ఈ భారీ బహిరంగ సభ కోసం ఇప్పటినుంచే ఏర్పాట్లను మొదలు పెడుతుంది. సభకు భారీ ప్లాన్ అమరావతి సచివాలయం వెనుక భాగంలో బహిరంగ సభ వేదికను ఇప్పటికే ఎంపిక చేసిన కూటమి ప్రభుత్వం అక్కడినుండే రాజధాని అమరావతి పున ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చాలని నిర్ణయించింది. ఇక భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో జన సమీక రణకు కూడా పక్క ప్లాన్‌తో ముందుకు వెళు తుంది. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు వచ్చే లాగా ఏర్పా ట్లు చేస్తున్నారు. నరేంద్ర మోడీ పర్యటనకు నోడల్ అధికారిగా వీర పాండ్యన్ ఇప్పటికే ప్రధాని పర్యటన నేపథ్యంలో మంత్రుల కమిటీని నియమించి పనులను పురమాయిం చారు చంద్రబాబు. అమరావతి పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి మొత్తం 5 లక్షల మంది ప్రజలు హాజరవుతా రని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు నోడల్ అధికారిగా వీర పాండ్యన్ ఉన్నారు. ఆయన ఈ మేరకు సిఎస్ విజయానంద్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సభా ప్రాంగణానికి వెళ్లేందుకు రోడ్లు ఈ కార్యక్రమానికి ప్రముఖులు, ప్రజలు హాజరు కావడానికి ఎక్కడా రాకపోకలకు అవాంతరం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణానికి వెళ్లడానికి 9 రోడ్లను గుర్తిం చి, వాటిని సిద్ధం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని అమరావతి ఉనికిని కోల్పోయి శిథిలావస్థకు చేరుకోగా, ప్రస్తుత ప్రభుత్వం రాజధాని అమరావతికి పునరుజ్జీవం పోయడం కోసం రంగంలోకి దిగింది. మోడీ చేతుల మీదుగా అమరావతి పనులు ఈ క్రమంలోనే అమరావతిలో నిర్మాణాలకు ఇప్పటికే కొన్ని టెండర్లను ఖరారు చేసిన చంద్రబాబు ప్రభుత్వం అమరావతి పనులను ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభిస్తే బాగుంటుందని భావించి ప్రధానిని కోరింది. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో మోడీ షెడ్యూల్ ఖరారైంది. ఇక ప్రధాని పర్యటన నేపథ్యంలో ఎస్పీజీ బృందం భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

## హైడ్రామాకు తెర.. ఇంట్లోకి వెళ్లిన రాజ్‌తరుణ్ పేరెంట్స్

**హైదరాబాద్-నవభూమి:** నగరంలోని కోకాపేటలో గల పావని విల్లాలో హీరో రాజ్‌తరుణ్ ఇంటి వద్ద జరిగిన హైడ్రామాకు తెరపడింది. ఎట్టకేలకు హీరో తల్లిదండ్రులు కోకాపేటలోని ఇంట్లోకి వెళ్లారు. ఈ వ్యవహారానికి సంబంధించి అర్ధరాత్రి సమయంలో లావణ్యతో పోలీసులు మాట్లాడారు. చివరకు వారిని ఇంట్లోకి రానిచ్చేందుకు లావణ్య ఓకే చెప్పడంతో.. రాజ్‌తరుణ్ తల్లిదండ్రులను పోలీసులు ఇంట్లోకి పంపించారు. బుధవారం వృద్ధాప్యంలో ఉన్న హీరో తల్లిదండ్రులు బసవరాజు, రాజేశ్వరితో పాటు వారి కేర్ టేకర్స్ కోకాపేటలోని రాజ్‌తరుణ్ ఇంటికి చేరుకోగా లావణ్య హైడ్రామా సృష్టించిన విషయం తెలిసిందే.కాగా.. సూరారంలో ఉంటున్న రాజ్‌తరుణ్ తల్లిదండ్రులు.. అద్దె ఇంట్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమ కుమారుడి ఇంట్లో ఉండేందుకు కోకాపేటకు వచ్చారు. అప్పటికే ఆ ఇంట్లో ఉంటున్నారు లావణ్య. దీంతో రాజ్ పేరెంట్స్ రాగానే వారిని ఇంట్లోకి రానీయకుండా లావణ్య అడ్డుకుంది. రాజ్‌తరుణ్ తల్లిదండ్రులు పది మందితో కలిసి వచ్చి తన ఇంటిపై దాడి చేశారంటూ లావణ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కేసు కోర్టులో ఉందని, పోలీసులతో మాట్లాడిన తర్వాత ఇంట్లోకి రావాలని ఆమె తేల్చి చెప్పారు. అంతే కాకుండా తమను ఇంట్లో నుంచి గెంటేయడానికే రాజ్‌తరుణ్ తల్లిదండ్రులు వచ్చారని లావణ్య ఆరోపించారు.

## చారిత్రక కట్టడాలకు నష్టం కలగకుండా మెట్రో నిర్మాణం

**(1వపేజీ తరువాయి)** అండ్ టీ సంస్థ నష్టాలు చవిచూస్తుండటంతో ఛార్జీలను పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2017 నవంబర్ నుంచి దశలవారీగా మెట్రో రైలు సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. అప్పట్నుంచి గత ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు మెట్రో రైలు నష్టాలు రూ. 6500 కోట్లకు చేరాయని ఎల్ అండ్ టీ సంస్థ పేర్కొంది.

## వర్షిణిని బలి ఇవ్వనున్న అఘోరీ?

**(1వపేజీ తరువాయి)**ఇలా వీరిద్దరికి సంబంధించిన ఎన్నో విషయాలు నెట్టింట రచ్చ రచ్చ చేస్తున్నాయి. ఇదిలా ఉండగా. నేనే అఘోరీ మొదటి భార్యను అంటూ రాధ అనే మహిళ మీడియా ముందు ప్రత్యక్షమైంది. అతడి పేరు అల్లూరి శ్రీనివాస్ అని వెల్లడించింది. అతడు మోసగాడని.. తనను మోసం చేశాడని పేర్కొంది. మొదట తన మెడలో తాళి కట్టి.. ఇప్పుడు వర్షిణిని పెళ్లి చేసుకున్నాడని అతడిని వెంటనే అరెస్టు చేయాలని ఈ మేరకు డిమాండ్ చేసింది. మరోవైపు అఘోరీకు సంబంధించి మరో సంచలన మోసం బయటపడింది. యోని పూజ చేస్తానని.. రూ. 10 లక్షలు తీసుకుని అఘోరీ తనను మోసం చేసినట్లు రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలానికి చెందిన ఓ మహిళ పోలీసులను ఆశ్రయించింది. లేడీ అఘోరీతో ఆరు నెలల క్రితం పరిచయం ఏర్పడిందని.. ఆమె మాటలు నమ్మి యోని పూజకు అంగీకరించానని వెల్లడించింది. ఆమె ఫిర్యాదు మేరకు లేడీ అఘోరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న వీళ్లిద్దరినీ వెతికే పనిలో ఉన్నారు పోలీసులు.

## గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు బ్రేక్!

**(1వపేజీ తరువాయి)**ఇలా వీరిద్దరికి సంబంధించిన ఎన్నో విషయాలు సెంటర్లలోనే 74 మందికి ర్యాంకులు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. గ్రూప్-1 ఫలితాల్లో అవకతవకలు జరిగాయనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. తెలుగు మీడియం విద్యార్థులను నిర్లక్ష్యం చేశారని ఆరోపణలు వచ్చాయి.

## దాల్మియా సిమెంట్స్ రూ.793 కోట్ల విలువైన ఆస్తులు ఈడీ అటాచ్

**(1వపేజీ తరువాయి)**అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ ఛార్జిషీట్లు దాఖలు చేసింది. అయితే ఇందులో విచారణ కూడా నానాటికీ ఆలస్యమవుతోంది. దీనిపై ఇప్పటికే సుప్రీంకోర్టుతో పాటు తెలంగాణ హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇప్పుడు ఈడీ అటాచ్ మెంట్ నేపథ్యంల పెండింగ్ లో ఉన్న కేసులపై విచారణ వేగం పుంజుకుంటుందని భావిస్తున్నారు. అదే జరిగితే ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న వారందరికీ ఇబ్బందులు తప్పకపోవచ్చు.

## ముందుకెళ్లొద్దు!

**(1వపేజీ తరువాయి)**వివాదాస్పద సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయసభల్లోనూ కేంద్రం ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కూడా లభించడంతో చట్టంగా మారింది. అయితే దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 73 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై నిన్న విచారణ జరిపిన సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సిద్ధమైంది. అయితే కేంద్రంతో పాటు ప్రతివాదులుగా ఉన్న ఆరు బీజేపీ పాలిత రాష్ట్రాల లాయర్లు వద్దని కోరారు. ఈ చట్టంలోని పలు క్లాజ్ లపై సుప్రీంకోర్టు నిన్న అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇవాళ జరిగిన విచారణలో ఏకంగా స్టేటస్ కో ఇచ్చేసింది.

## విద్యార్థినిల గదిలోకి ప్రిన్సిపాల్.. తిరుపతిలో దారుణం

**తిరుపతి-నవభూమి:**అది లేడీస్ నర్సింగ్ హాస్టల్. రాత్రి సమయంలో విద్యార్థినిలంతా ప్రశాంతంగా నిద్రపోతున్నారు. ఇదే సమయంలో అర్ధరాత్రి ఓ వ్యక్తి విద్యార్థినిల హాస్టల్ గదిలోకి దూరాడు. ఏదో అలికిడిగా భావించిన విద్యార్థినిలు ఒక్కసారిగా లేచి కూర్చుకున్నారు. గదిలోకి ఎవరో వచ్చారని తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చివరకు గదిలోకి వచ్చిన వ్యక్తిని పట్టుకున్నారు. వచ్చింది ఎవరో తెలిసి విద్యార్థినిలు అవాక్కయ్యారు. అసలేం జరిగింది.. విద్యార్థినిల గదిలోకి వచ్చింది ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం.

తిరుపతిలో అర్ధరాత్రి విద్యార్థినిల గదిలో ప్రిన్సిపాల్ దూరిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. తిరుపతిలోని లీలామహల్ సర్కిల్‌లో వర్మ కాలేజ్ నర్సింగ్ హాస్టల్‌లో దారుణం చోటు చేసుకుంది. కాలేజీ ప్రిన్సిపాల్ వర్మ అర్ధరాత్రి విద్యార్థినిల గదిలోకి దూరాడు. ఒక్కసారిగా ప్రిన్సిపాల్ గదిలోకి రావడంతో విద్యార్థినిలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అతడిని నిర్బంధించారు. అనంతరం ఈ ఘటనపై అలిపిరి పోలీసులకు నర్సింగ్ స్టూడెంట్స్ సమాచారం ఇచ్చారు. ఈ వ్యవహారంతో హాస్టల్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ప్రిన్సిపాల్ వర్మను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వర్మను కఠినంగా శిక్షించాలంటూ అలిపిరి పోలీస్ స్టేషన్ ఎదుట విద్యార్థినిలు డిమాండ్ చేస్తున్నారు.

అయితే ఈ ఘటనపై మరికొందరు విద్యార్థినిలు మాత్రం వేరేలా చెబుతున్నారు. పక్క భవనంలో దూకిన విద్యార్థినిని నిలదీసిన ప్రిన్సిపాల్ వర్మపై కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని కొందరు స్టూడెంట్స్ తెలిపారు. కేవలం రాత్రి సమయంలో వేరే చోటకు వెళ్తున్న వారిని నిలువరించేందుకు ప్రిన్సిపాల్ అక్కడకు వచ్చినట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చేసి వాస్తవాలపై విచారణ జరుపుతున్నారు.

విచారణ అనంతరం ప్రిన్సిపాల్ వర్మపై అలిపిరి పోలీసులు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. విషయం తెలిసిన విద్యార్థినిల తల్లిదండ్రులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపాల్ హోదాలో ఉండి ఇలాంటి పనులా అంటూ మండిపడుతున్నారు. హాస్టల్‌లో ఉన్న తమ బిడ్డలకు రక్షణ ఎలా కల్పిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అయితే ఎంతో క్రమశిక్షణతో ఉండాల్సిన ఓ ప్రిన్సిపాల్ ఇలా అర్ధరాత్రి సమయంలో విద్యార్థినిల హాస్టల్‌లోకి దూరడం పెను సంచలనంగా మారింది.

## 2025 వరల్డ్ ప్రెస్ ఫోటో ఆఫ్ ద ఇయర్ అవార్డు గెలిచింది ఈ ఫోటోనే



**న్యూఢిల్లీ-నవభూమి:** రెండు చేతులు కోల్పోయి.. దీనంగా చూస్తున్న ఈ చిన్నారిని చూశారా. తొమ్మిదేళ్ల ఈ పాలస్తీనా కుర్రాడు.. గాజాలో జరుగుతున్న మారణహోమానికి నిదర్శనం. ఈ ఫోటోను తీసిన సమర్ అబూ ఎలోఫ్‌కు.. 2025 వరల్డ్ ప్రెస్ ఫోటో ఆఫ్ ద ఇయర్(%ఔశీతీశ్రీు ూతీవంూష్రశీశీ%) అవార్డు దక్కింది. ఫోటో జర్నలిస్టు సమర్ అబూ.. న్యూయార్క్ టైమ్స్ పత్రికకు పనిచేస్తున్నారు. ఫోటోలో ఉన్న తొమ్మిదేళ్ల కుర్రాడి పేరు మహమూద్ అజ్జూర్. ప్రస్తుతం ఈ కుర్రాడు దోహ, ఖతార్‌లో చికిత్స పొందుతున్నాడు. గాజా యుద్ధం వల్ల ఈ చిన్నారికి ఈ దుస్థితి వచ్చింది. మహమూద్ చేతులు కోల్పోయిన సందర్భం గురించి అతని తల్లి వివరించింది. ఇప్పుడు నేనెలా నిన్ను హత్తు కోవాలని ఆ పిల్లవాడు వేసిన తొలి ప్రశ్నను ఆమె గుర్తు చేశారు. వరల్డ్ ప్రెస్ ఫోటో జ్యూరీ ఈ ఫోటోను మెచ్చుకున్నది. ఫోటో చాలా భావోద్వేగం ఉన్నట్లు పేర్కొన్నది. యుద్ధాల వల్ల చిన్నారులపై పడే దీర్ఘకాలిక ప్రభావం ఇదే అన్న రీతిలో ఈ ఫోటోను తీసినట్లు జ్యూరీ తెలిపింది. ప్రస్తుతం తన కాళ్లతో ఆడడం, రాయడం, డోర్లు ఓపెన్ చేయడం లాంటివి నేర్చుకుంటున్నాడు. త్వరలో అతనికి ప్రోస్థటిక్స్ చేతులను అమర్చనున్నారు. ప్రెస్ ఫోటో అవార్డు కోసం 59,320 ఎంట్రీలు వచ్చాయి. సుమారు 3778 మంది జర్నలిస్టులు వీటిని సబ్మిట్ చేశారు. అయితే పాలస్తీనా కుర్రాడి పోర్ట్రేయిట్ ఫోటోను వరల్డ్ ప్రెస్ ఫోటో దఫ్ ద ఇయర్‌గా ప్రకటించారు.

## యూపీలో దారుణం.. బధిర బాలికపై అత్యాచారం..



**ఉత్తరప్రదేశ్-నవభూమి:** ఉత్తర ప్రదేశ్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ బధిర (చెవిటి, మూగ) బాలిక అత్యాచారానికి గురైంది. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న ఆ బాలికను గ్రామస్థులు గుర్తించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన రాంపూర్ జిల్లాలో చోటు చేసుకుంది. రంగంలోకి దిగిన పోలీసులు ఎన్‌కౌంటర్ చేసి మరీ నిందితుడిని పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 11 ఏళ్ల బాలిక మంగళవారం రాత్రి సాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. దీంతో గ్రామస్థుల సాయంతో కుటుంబ సభ్యులు బాలిక కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్రంగా గాలించారు. అయినా బాలిక జాడ కనిపించలేదు. బుధవారం ఉదయం గ్రామ సమీపంలోని ఓ పొలంలో బాలిక నగ్నంగా, అపస్మారక స్థితిలో కనిపించింది. దీంతో ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మీరట్‌కు తీసుకెళ్లారు.ఈ ఘటనపై బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా.. అదే గ్రామానికి చెందిన డాన్ సింగ్ (24) అనే యువకుడు బాలికను తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఈ మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా పోలీసులపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు సైతం ఎదురు కాల్పులకు దిగడంతో నిందితుడి కాలికి బుల్లెట్ గాయమైంది. అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## వరుసగా మూడో రోజు ఈడీ విచారణకు రాబర్ట్ వాద్రా



**హర్యానా-నవభూమి:** హర్యానా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణ నిమిత్తం కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంం కాగాంధీభర్త రాబర్ట్ వాద్రా ఇవాళ వరుసగా మూడోరోజు ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఈడీ కార్యాలయం వరకు వెళ్లారు.కాగా ఈ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి వాద్రా ఈడీ మంగళవారం నోటీసులు జారీ చేసి తమముందు హాజరుకావాలని ఆదేశించింది. నోటీసులు అందిన వెంటనే ఆయన నడుచుకుంటూ ఈడీ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటలపాటు ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించడంతో ఆయన రెండో రోజు కూడా ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు. ఇవాళ మూడో రోజు కూడా విచారణకు వెళ్లారు. తన నివాసం నుంచి భార్య ప్రియాంకతో కలిసి వాద్రా ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం లోపలికి వెళ్లిపోయారు.ఇదిలావుంటే ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈడీ విచారిస్తోంది.

## ఐఎండీ అలర్ట్.. ఈ రాష్ట్రాల్లో ఏప్రిల్ 19 వరకు భారీ వర్షాలు

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో వాతావరణ పరిస్థితుల్లో ఆకస్మికంగా మార్పులు వచ్చాయి. ఈ క్రమంలో ఉత్తర ప్రాంతాలైన ఢిల్లీ ఎన్‌సీఆర్, హర్యానా, పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. మరోవైపు దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కారైకల్, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమ, తెలంగాణ, కర్ణాటకతో సహా అనేక దక్షిణాది రాష్ట్రాల్లో రాబోయే 3 రోజులు ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

**తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు భారీ వర్షాలు**

ఇదే సమయంలో తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్ర వర్షాలు కురియనున్నట్లు వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఏప్రిల్ 17న బీహార్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్‌లోని గంగా నది ప్రాంతంలో బలమైన గాలులు (గంటకు 50-60 కి.మీ. వేగంతో) వీచే అవకాశం ఉందన్నారు. ఇదే సమయంలో అరుణాచల్ ప్రదేశ్‌కు ఏప్రిల్ 20 నుంచి 22 వరకు నిరంతర వర్షాలు ఉంటాయని వెదర్ రిపోర్ట్ వెల్లడించింది.

**రాజధాని ప్రాంతాల్లో..**

భారత వాతావరణ శాఖ ) ప్రకారం, ఏప్రిల్ 17 నుంచి 19 వరకు పశ్చిమ, తూర్పు రాజస్థాన్‌లో వేడిగాలులు వీచే అవకాశం ఉంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో, గురువారం 40 (గరిష్టంగా), కనిష్టంగా 25 ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని అంచనా వేశారు. ఈ క్రమంలో వేడి, పొడి పరిస్థితులు కొనసాగుతాయని భావిస్తున్నారు. కొన్ని చోట్ల మేఘావృతమై ఉన్నప్పటికీ, ఏప్రిల్ 18 వరకు దేశ రాజధానిలో వేడి నుంచి పెద్దగా ఉపశమనం లభించదని ప్రకటించారు.

**జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లో కూడా**

ఏప్రిల్ 18, 19 తేదీల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్, గిల్గిట్-బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రదేశాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో వాతావరణం మారడం వల్ల ప్రజలు పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ఉత్తర్ ప్రదేశ్ వాతావరణం**

ఉత్తర్ ప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో రోజంతా తేలికపాటి వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉంది. తూర్పు యూపీలోని లక్నో, వారణాసి, జౌన్‌పూర్, ప్రయాగ్‌రాజ్, ఘాజీపూర్, చందౌలి, మీర్జాపూర్ వంటి ప్రదేశాలలో తేలికపాటి వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ యూపీలో కూడా తేలికపాటి చినుకులు పడవచ్చని అంచనా వేశారు.

**వాతావరణ మార్పుల ప్రభావం**

ఈ వాతావరణ మార్పులు ప్రజల జీవనశైలిపై ప్రభావం చూపించవచ్చు. వేడి, వర్షాల మధ్య మార్పులు, వ్యవసాయ కార్యకలాపాలు, నీటి సరఫరా, ఆరోగ్య పరిస్థితులు, మరెన్నో అంశాలను ప్రభావితం చేస్తాయి.

# గర్భం దాల్చకపోయినా కడుపుతో ఉన్నానంటూ డ్రామా



**న్యూఢిల్లీ-నవభూమి:** పెళ్లై ఏడు సంవత్సరాలు అవుతున్నా ఆమెకు పిల్లలు పుట్టలేదు. దీంతో అత్తమామలు, బంధువులు, భర్త నుంచి కూడా వేధింపులు మొదలు అయ్యాయి. ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా నీకు పిల్లలు పట్టలేదా, ఇంకా తల్లవ్వలేదా, గొడ్రాలివా అంటూ మాటలతోనే గుండెల్లో సూదులు గుచ్చారు. వీటిని భరించలేకపో యిన ఆమె గర్భం దాల్చకముందే నెల తప్పానంటూ అబద్ధం చెప్పింది. అదే నిజం చేయాలనుకుని నిర్ణయించుకుని.. అందరినీ నమ్మించేందుకు ఆస్పత్రులకు కూడా వెళ్లింది. అయితే ఇక్కడే ఉంటే.. కడుపు పెరగకపోతే భర్త, అత్తమామలకు అనుమానం వస్తుందని భావించి.. బెడ్ రెస్ట్ తీసుకోమన్నారని చెప్పి పుట్టింటికి వచ్చేసింది.ఇక్కడకు వచ్చాక కూడా అదే తంతు. తల్లిదండ్రుల ముందు కూడా గర్భం దాల్చినట్లుగానే నటించింది. చీరకింద బట్టలు దోపుకుని.. కడుపుతో ఉన్నట్లు కనిపించింది. ఇలా ప్రతీ నెలా కడుపును కాస్త ఎత్తుగా కనిపించేలా చేసుకుంటూ పోయిన ఆమె నెలలు నిండాయని చెప్పింది. అలా ఓ రోజు చెకప్ చేయించుకుంటానంటూ ఒంటరిగా ఆస్పత్రికి వెళ్లింది. ఆ మరుసటి రోజే ఓ పాపను ఎత్తుకుని ఇంటికి వచ్చింది. చెకప్ కోసం వెళ్తే డెలివరీ అయ్యిందంటూ అందరినీ నమ్మించింది. దీంతో పుట్టింటి వాళ్లతో పాటు అత్తింటి వాళ్లు కూడా సంబురపడిపోయారు. కానీ ఆ తర్వాత రోజే.. ఆమె అసలు బాగోతం బయట పడింది. అసలు ఆ పాప ఆమెకు పుట్టింది కాదని తెలిసింది. ఆపూర్తి వివరాలు మీకోసం.

దేశరాజధాని ఢిల్లీలోని మాల్వియా నగర్‌కు చెందిన 27 ఏళ్ల మహిళకు.. 7 సంవత్సరాల క్రితమే పెళ్లి జరిగింది. కానీ ఇంత వరకూ పిల్లలు పుట్టలేదు. దీంతో అంతా మాటలతో ఇబ్బంది పెట్టగా.. గర్భం దాల్చకముందే నెల తప్పానని చెప్పింది. రెండు, మూడు నెలలు అత్తింటి వద్దే ఉన్న ఆమె ఆ తర్వాత కూడా అక్కడే ఉంటే తన విషయం అందరికీ తెలిసిపోతుందని భావించి బెడ్ రెస్టు తీసుకోమన్నారంటూ పుట్టింటికి వచ్చేసింది. తల్లిదండ్రుల వద్ద కూడా నటిస్తూ.. కడుపు ఎత్తుగా కనిపించేలా బట్టలతో కవర్ చేసుకుంది. నెల నెలా ఆస్పత్రుల చుట్టూ కూడా తిరిగింది. వెంట ఎవరు వస్తామని చెప్పినా వద్దంటూ ఒంటరిగానే వెళ్లింది.

ఇలా ఆమెకు నెలలు నిండగా.. ఏప్రిల్ 14వ తేదీ రోజు చెకప్ కోసమని చెప్పి సఫ్దర్‌జంగ్ ఆస్పత్రికి వెళ్లింది. అదేరోజు చాణక్యపురికి చెందిన 24 ఏళ్ల మహిళకు డెలివరీ అయింది. పండంటి ఆడబిడ్డ పుట్టగా ఆమె కుటుంబ సభ్యులు అంతా మురిసిపోతూ ఎత్తుకున్నారు. ఆ సమయంలోనే సదరు మహిళ కూడా అక్కడకు వచ్చి వారితో మాట కలిపింది. తన బంధువులు ఆస్పత్రిలో ఉన్నారని చెబుతూ.. అక్కడక్కడే తిరిగింది. ఆ తర్వాతి రోజు తల్లి, బిడ్డ పడుకోగా.. వారి బంధువులు అంతా బయట మాట్లాడుకుంటూ కనిపించారు. ఆ సమయంలోనే సదరు మహిళ చిన్నారిని అపహరించి ఎవరి కంటా పడకుండా బయట పడింది.

ముఖ్యంగా తన ఇంటికి చేరుకుని.. చెకప్ కోసం వెళ్తే డెలవరీ అయిందని చెప్పింది. ఆడ బిడ్డ పుట్టిందంటూ తాను కిడ్నాప్ చేసిన పాపను చూపించింది. దీంతో ఆమె తల్లిదండ్రులు సహా.. అత్తింటి వారంతా తెగ మురిసిపోయారు. వెంటనే ఆమె ఇంటికి చేరుకుని బుజ్జాయిని ఎత్తుకుంటూ.. ప్రేమ కురిపించారు.

అయితే ఇదేమీ తెలియని చిన్నారి తండ్రి, కుటుంబ సభ్యులు లోపలికి వెళ్లగా తల్లి పక్కన ఉండాల్సిన బిడ్డ కనిపించలేదు. దీంతో ఆస్పత్రి అంతా వెతికారు. ఎలాంటి ఉపయోగమూ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏప్రిల్ 15వ తేదీ రోజు సాయంత్రం 3.15 గంటల నుంచి పాప కనిపించట్లేదని తెలిసి.. ఆ సమయంలో సీసీటీవీ కెమెరా ఫుటేజీని పరిశీలించారు. అప్పుడే ఓ స్కార్ఫ్ కట్టుకున్న మహిళ పాపను ఎత్తుకెళ్తున్నట్లు కనిపించింది. ఇలా ఆస్పత్రిలోని, బయట ఉన్న అన్ని సీసీటీవీ కెమెరాలను పోలీసులు పరిశీలించారు.అలా మహిళ రెండు రైళ్లలో ప్రయాణం చేసి మాల్వియా నగర్‌లో దిగినట్లు గుర్తించారు. ఆపై స్థానికంగా ఉన్న ఆటోల వద్దకు వెళ్లి విచారించగా.. ఓ మహిళ చిన్న పాపతో తన ఆటో ఎక్కిందని ఓ డ్రైవర్ చెప్పాడు. అలా ఆమె దిగిన ప్రాంతానికి తీసుకెళ్లి చూపించాడు. ఇలా పోలీసులు ఇంట్లోకి వెళ్లే సరికి నిందితురాలు పాపను ఎత్తుకుని కనిపించింది. దీంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు పాపను ఎందుకు కిడ్నాప్ చేశావని నిలదీయగా.. అసలు నిజం బయట పెట్టింది. ఆమె కుటుంబ సభ్యుల ముందే తాను గర్భం దాల్చినట్లు నాటకం ఆడానని.. అందుకే పాపను ఎత్తుకొచ్చానని వివరించింది. తన నేరాన్ని ఒప్పుకుని చిన్నారిని పోలీసులకు అప్పగించింది.

## ట్రాన్స్‌జెండర్లు ఆడా? మగా? ఏ వాష్‌రూమ్‌కి వెళ్లాలి?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఏదైనా... రెస్టారెంట్ లేదా మాల్, థియేటర్‌కు వెళ్తే.. రెస్ట్ రూమ్స్‌కి వెళ్లాలంటే... రెండే ఉంటాయి.. మేల్.. ఫీమేల్. కానీ, నిజానికి మనుషుల్లో.. రెండే జెండర్స్ ఉన్నాయా?? ట్రాన్స్‌జెండర్. స్వలింగ సంపర్కులు, లెస్బియన్స్, బైసెక్సువల్, ఇంట్రాసెక్సువల్.. ఇలా.. హార్మోన్ల ప్రభావం వల్ల పదుల కొద్ది జెండర్లు పుట్టుకొచ్చాయి.. అయితే... మరి వీళ్లను మగ లేదా ఆడగా పరిగణించాలా? అనే పెద్ద గందరగోళానికి తాజాగా బ్రిటన్ సుప్రీం కోర్టు తీర్పు సరైన సమాధానం ఇచ్చింది.. యూకే సమానత్వ చట్టం 2010లో "%ఖీజువీూాజు%" అనే పదం పుట్టుకతో అమ్మాయిగా పుట్టినవారిని సూచిస్తుందని... వాళ్లు ప్రస్తుతం ఏ లింగానికి చెందినవారో సూచిస్తుందని యూకే సుప్రీం కోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. అంటే చట్టప్రకారం.. అబ్బాయిగా పుట్టి... తర్వాత అమ్మాయిగా మారే ట్రాన్స్ జెండర్లను అని చెప్పుకోడానికి వీల్లేదు.. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ స్టేట్ మెంట్ పాస్ చేశారు. కీపింగ్ మెన్ అవుట్ ఆఫ్ ఉమెన్స్ స్పోర్ట్స్ అని.. అంటే మహిళల క్రీడా పోటీల్లో మహిళలు మాత్రమే ఉండాలని. మరి అమ్మాయిల పోటీల్లో అబ్బాయిలు ఎందుకుంటారు అని సందేహం రావచ్చు.. కానీ. చాలాదేశాల్లో ట్రాన్స్ జెండర్లు మహిళలుగా చెప్పుకుని మహిళా జట్టు నుంచి పోటీల్లో పాల్గొంటున్నారు. వారికి శారీకంగా శక్తి ఎక్కువ కాబట్టి సున్నితమైన అమ్మాయిలతో పోటీకి దిగితే ట్రాన్స్‌జెండర్లే గెలిచే అవకాశం ఉంది కాబట్టి.. మహిళలకు వాళ్ల వల్ల అన్యాయం జరుగుతుందని.. వాపోయారు. గతేడాది పారిస్ ఒలింపిక్స్ అల్జీరియా బాక్సర్ ఇమానే ఖలీఫాది ఇలాంటి వివాదమే.యూకే లోనూ ఇలాంటి ఓ చర్చ చాలా కాలంగానే జరుగుతుంది. మహిళల హక్కులకు భంగం కలిగిస్తున్నవారిని మహిళా గా ఎలా డిఫైన్ చేస్తారని ఫర్ విమెన్ స్కాట్లాండ్ వర్గం అంటే.. మహిళల లక్షణాలున్న వారికి మహిళగా గుర్తింపుండాలమని స్కాటిష్ ప్రభుత్వం వాదించింది.. ఈ గ్రూపుల మధ్య దీర్ఘకాలంగా సాగుతోన్న న్యాయపోరాటం తర్వాత యూకే సుప్రీ కోర్టు తీర్పు వెలువరించింది. పుట్టుకతో అమ్మాయిగా పుట్టినవారినే మహిళా గా గుర్తించాలని చెప్పింది. అయితే, మరి ట్రాన్స్‌జెండర్స్ పరిస్థితి ఏంటి అనడిగితే.. వారికీ రక్షణ ఉందని న్యాయమూర్తి లార్డ్ హెూడ్జ్ చెప్పారు.సమానత్వ చట్టం 2010 ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు లింగమార్పిడిపై వివక్ష నుంచి రక్షణ కల్పించడం మాత్రమే కాకుండా.. మార్పిడి చేయించుకున్న లింగంలో ప్రత్యక్ష, పరోక్ష వివక్ష, వేధింపులకు వ్యతిరేకంగా కూడా రక్షణ కల్పించేలా న్యాయ వ్యవస్థ చూస్తుందని" అని తెలిపారు.జెండర్ రికగ్నిషన్ సర్టిఫికెట్ (జీఆర్‌సీ)తో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు లింగ ఆధారిత రక్షణ హక్కు కలిగి ఉంటారన్నది స్కాటిష్ ప్రభుత్వం వాదన. ఆడపిల్లగా జన్మించిన వారికి మాత్రమే అవి వర్తిస్తాయని విమెన్ స్కాట్లాండ్ వాదించింది. అయితే... స్కాటిష్ ప్రభుత్వం మార్గదర్శకాలు తప్పని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. స్కాట్లాండ్, ఇంగ్లండ్, వేల్స్‌లో లింగ-ఆధారిత హక్కులు ఎలా వర్తిస్తాయనే దానిపై ఈ తీర్పు విస్తృత ప్రభావాన్ని చూపనుంది. దీంతో. యూకే సుప్రీం కోర్టు తీర్పుతో స్కాటిష్ ప్రభుత్వంపైన... ఫర్ విమెన్ స్కాట్లాండ్ కేసు గెలిచినట్టయింది.ఫర్ విమెన్ స్కాట్లాండ్ గ్రూపు మద్దతుదారులు, ప్రచారకర్తలు సుప్రీం కోర్టు తీర్పుతో సంబరపడి.. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇది ఒక గ్రూపు పరాజయంగా, మరొకరి విజయంగా చూడొద్దని న్యాయమూర్తి లార్డ్ హెూడ్జ్ చెప్పినప్పటికీ.. కోర్టు బయట పరిస్థితులు గమనిస్తే.. ఒక గ్రూపు సంబరాలు చేసుకుంటున్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది.మరి ఇప్పుడు లింగమార్పిడి చేయించుకునేవారి పరిస్థితి ఏంటి? ట్రాన్స్‌జెండర్ల విషయంలో చట్టం ఓ డైలమాకు తెరతీసింది. ఫీమేల్‌కి మాత్రమే చెందిన స్థలాలు, సేవలు, సమాన వేతన దావాలు, ప్రసూతి విధానం, క్రీడా కార్యక్రమాలు వంటివాటిపై ఈ తీర్పు ప్రభావం చూపే అవకాశం ఉంది.'లింగం' అనే పదం మీనింగ్ పైనా లండన్‌లోని న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారు. పుట్టుకతో వచ్చే లింగ గుర్తింపా? లేక 2004 లింగ గుర్తింపు చట్టం ప్రకారం లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తులు పొందే సర్టిఫికెట్ ఆధారంగా లభించే న్యాయపరమైన గుర్తింపా?.అన్నది సుప్రీం కోర్టు తేల్చింది. జీఆర్‌సీ పొందడమనేది 'అన్ని ప్రయోజనాల కోసం' లింగ మార్పును సమర్థిస్తుందని 2004 చట్టం స్పష్టంగా తెలియజేస్తుంది.

ఈ సమస్య ఎక్కడ మొదలైంది?

ప్రభుత్వ రంగ బోర్డుల్లో లింగ సమానత్వం పాటించేలా స్కాటిష్ పార్లమెంట్ ఒక బిల్లును ఆమోదించినప్పుడు 2018లో వివాదం ప్రారంభమైంది. ఆ చట్టంలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను కోటాలో భాగంగా చేర్చినందుకు మంత్రులపై ఫర్ విమెన్ స్కాట్లాండ్ ఫిర్యాదు చేసింది. స్కాటిష్ కోర్టులలో అనేక కేసుల తర్వాత...అంతిమ తీర్పు కోసం లండన్‌లోని సుప్రీంకోర్టుకు ఈ అంశాన్ని బదలాయించారు. ఒకవేళ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇస్తే... ట్రాన్స్ జెండర్ల వల్ల మహిళల ప్రైవసీ దెబ్బతింటుందని... ఆసుపత్రి వార్డులు, జైళ్లు, శరణార్థి శిబిరాలు, ఫీమేల్ ప్రైవేట్ ప్రదేశాల్లో అమ్మాయిలు తీవ్ర ఇబ్బంది పడతారని ఫర్ విమెన్ స్కాట్లాండ్ వాదించింది. దీంతో.. మహిళల కోణంలో కోర్టు సరైన తీర్పు ఇచ్చిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అది పంచుకోవడానికే నేను సీఎంను కలిశా..



**చెన్నై-నవభూమి:** ప్రముఖ సినీనటుడు, 'మక్కల్ నీదిమయ్యం' నాయకుడు కమల్‌హాసన్ సచివాలయంలో గురువారం ఉదయం ముఖ్యమంత్రి స్టాలిన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గవర్నర్‌కు వ్యతిరేకంగా జరిపిన న్యాయపోరాటంలో ముఖ్యమంత్రి స్టాలిన్ గెలిచిన ఆనందోత్సాహంలో తాను కూడా పాలుపంచుకోవడానికే ఆయనతో సమావేశమయ్యానని కమల్ పేర్కొన్నారు.గవర్నర్ విధులు, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి ఉన్న అధికారాలు, మంత్రివర్గం నిర్ణయాలను గవర్నర్ శిరసావహించాలని సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు రాష్ట్రానికే కాకుండా అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుందన్నారు. ఇంతటి చారిత్రాత్మక తీర్పును సాధించినందుకు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అభినందనలు తెలియజేశానని కమల్ తెలిపారు.స్టాలిన్‌తో నియోజక వర్గాల పునర్విభజన గురించి తానెలాంటి చర్చలు జరుపలేదన్నారు. అదే విధంగా రాజ్యసభ సీటును కోరే విషయమై కూడా స్టాలిన్‌తో మాట్లాడలేదని, అసెంబ్లీ ఎన్నికలకు కూడా యేడాది గడువు ఉండటంతో ఈ రెండు విషయాలు ప్రస్తావించలేదని కమల్ తెలిపారు.

## తనకు ఆ రోగం ఉందని తెలిసి భార్యను చంపేశాడు..



**లక్నో-నవభూమి:** మనుషులకు డబ్బు పిచ్చి పట్టుకుంది. సొంత ప్రాణం, బంధాల కంటే డబ్బే ఎక్కువ అయిపోయింది. డబ్బు కోసం చావడానికైనా.. చంపడానికైనా కొంత మంది సిద్ధపడుతున్నారు. డబ్బు లేకుండా.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు కక్కుర్తి పడుతున్నారంటే.. దారుణాలకు పాల్పడుతున్నారంటే ఓ అర్థం ఉంది. లక్షలు, కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నవారు కూడా మరింత డబ్బుల కోసం.. ఉన్న డబ్బుల్ని మిగుల్చుకోవటం కోసం గడ్డి తింటున్నారు. తాజాగా, ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి తన భార్యను తుపాకితో కాల్చి చంపాడు. తాను కూడా కాల్చుకుని చనిపోయాడు. ఆ వ్యక్తి ఎందుకు ఇలా చేశాడో తెలిస్తే .. మీకు కోపం రాకమానదు..ఆ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్, ఘజియాబాద్‌కు చెందిన 46 ఏళ్ల కులదీప్ త్యాగి రియల్ ఎస్టేట్ డీలర్‌గా ఉన్నాడు. అంతకు ముందు అతడు పోలీస్ శాఖలో పని చేసి రిటైర్ అయ్యాడు. కులదీప్ దంపతులకు ఓ ఇద్దరు కొడుకులు ఉన్నారు. కొన్ని నెలల క్రితం వరకు కులదీప్ కుటుంబం ఎంతో సంతోషంగా ఉండేది. ఇలాంటి సమయంలో క్యాన్సర్ చిచ్చు పెట్టింది. కులదీప్‌కు క్యాన్సర్ ఉన్నట్లు తేలింది. క్యాన్సర్ ఉన్నట్లు తేలటంతో అతడు బాగా కృంగిపోయాడు. ఈ నేపథ్యంలోనే దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో తన లైసెన్స్ గన్ తీసుకున్నాడు. ఆ సమయంలో ఇంట్లో భార్య తప్ప.. ఎవ్వరూ లేరు.నేరుగా భార్య దగ్గరకు వెళ్లాడు. ఆమెను గన్నుతో కాల్చిపడేశాడు. అనంతరం తను కూడా కాల్చుకున్నాడు. ఇద్దరూ అక్కడికక్కడే చనిపోయారు. ఇద్దరు పిల్లలు ఇంటికి రాగానే తల్లిదండ్రులు రక్తపు మడుగులో కనిపించారు. వెంటనే వారిని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే వాళ్లు చనిపోయినట్లు డాక్టర్లు తేల్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇంటికి వెళ్లారు. అక్కడ వాళ్లకు ఓ సూసైడ్ నోట్ దొరికింది. ' నాకు క్యాన్సర్ వచ్చిందని తెలిసింది. దానికి ఎంత డబ్బులు ఖర్చు పెట్టినా నయం అవుతుందన్న నమ్మకం లేదు. డబ్బులు వేస్ట్. అందుకే చనిపోవాలనుకున్నా. కలకాలం తనకు తోడుగా ఉంటానని నా భార్యకు మాటిచ్చా.. అందుకే తనను కూడా తీసుకెళుతున్నా' అని రాశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పుచ్చకాయల్లో ఎలాంటి రసాయనాలు కలపడం లేదు

**చెన్నై-నవభూమి:** పుచ్చకాయల్లో ఎలాంటి రసాయనాలు కలపడం లేదని మద్రాసు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. రాష్ట్రంలో ఎండలు అధికమవుతున్న కారణంగా ప్రజలు పుచ్చకాయలు, పండ్ల రసాలు సేవిస్తున్నారు. ప్రజలను ఆకర్షించేలా ఎరుపు రంగుతో కూడిన పుచ్చకాయలు విక్రయించేలా వ్యాపారులు వాటిలో రసాయనాలు కలుపుతున్నారంటూ ఆహార భద్రతా శాఖ అధికారులు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. అధికారుల దాడుల కారణంగా పుచ్చకాయల విక్రయాలు గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు నష్టాలు చవిచూశారు.ఈ నేపథ్యంలో చెంగల్పట్టు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశన్ మద్రాసు హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌లో... పుచ్చకాయలు ఎరుపుగా, రుచితో ఉండేలా రసాయనాలు కలుపుతున్నట్లు మాట్లాడి, ప్రజల మధ్య ఆందోళన రేకెత్తించేలా వ్యవహరించిన ఆహార భద్రత శాఖ అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు.

# ఇదేం రీల్స్ పిచ్చి.. గంగా నదిలో కొట్టుకుపోయిన మహిళ



**న్యూఢిల్లీ-నవభూమి:** యువత సోషల్ మీడియాలో రోజు రోజుకూ రీల్స్ పైత్యం పెరిగిపోతుంది. లైక్స్, వ్యూస్ కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. కొన్నిసార్లు ప్రమాదకర స్టంట్స్ చేస్తుంటే.. మరికొన్ని సార్లు చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడుతున్నారు. కొందరు యువకులు ఏకంగా పోలీస్ స్టేషన్‌లోనే రీల్స్ చేసిన ఘటన తెలంగాణలో కలకలం రేపింది. అలాగే, రాజస్థాన్‌లో కొందరు రైలు పట్టాలపై వాహనం నడిపి ప్రమాదకర స్టంట్ చేసిన వీడియో ఒకటి వైరల్ అయ్యింది. ఇలాంటివి తరుచూ జరుగుతూనే ఉన్నాయి. వేగంగా వెళ్తోన్న రైలుతో సెల్ఫీలు తీసుకోడానికి ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి.సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం ప్రమాదకరమైన స్టంట్లు, రీల్స్, సెల్ఫీలతో కోరి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. లైక్‌లు, కామెంట్లు, వ్యూస్ మోజులో పడి.. రిస్క్‌లు చేస్తూ అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు తరుచూ చోటుచేసుకుంటున్నాయి. తాజాగా, ఓ యువతి అలాంటి పిచ్చితోనే మృత్యువును కోరి ఆహ్వానించింది. గంగా నదిలో రీల్ చేసేందుకు యత్నించి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయింది. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడి.. మృతిచెందింది. ఉత్తరాఖండ్‌లోని చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఉత్తర కాశీలోని మణికర్ణిక ఘాట్‌లో రీల్ చేయడానికి ఆమె ప్రయత్నించింది.

గంగానది వేగానికి పట్టుతప్పి కొట్టుకుపోయి గల్లంతయ్యింది. దీంతో అక్కడ ఉన్న స్థానికులు, పోలీసులు, గజ ఈతగాళ్లు ఆమెను కాపాడేందుకు ప్రయత్నించారు. దాదాపు ఆరు గంటల అనంతరం కొద్ది దూరంలోని లోయలో ఆమెను గుర్తించి ఒడ్డుకు తీసుకొచ్చారు. అప్పటికే ఆమెకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. వైరల్ అవుతోన్న వీడియోలో కొట్టుకుపోతున్న ఆమె.. పక్కనే ఉన్న మహిళను చూస్తూ అమ్మ, అమ్మ అంటూ ఆ యువతి అరుస్తోంది.గంగానది మైదానంలోకి ప్రవేశించే ముఖద్వారం వద్ద అత్యంత వేగంగా పరుగులు తీస్తుంది. ఆ వేగాన్ని తట్టుకుని నిలవడం అసాధ్యం. ఈ వీడియోను చూసిన నెటిజన్లు.. యువతి ఆవేదనకు తమ గుండె బద్దలైందని అంటున్నారు. అయితే, ఇలాంటి ప్రమాదకంమైన రీతిలో రీల్స్ చేయాలనుకునేవారు ప్రత్యేకంగా శిక్షణ తీసుకోవాలని సూచిస్తున్నారు. కాగా, సోషల్ మీడియా పిచ్చితో రైలు పక్కన పట్టాల పక్కన పరుగులు తీస్తూ ఓ యువతి రీల్స్ చేసింది. ఢిల్లీకి చెందిన ఫిట్‌నెస్ ఇన్‌ఫుయెన్సర్ వేగంగా రైలు పక్కన పరుగెత్తుతోన్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఈ వీడియో

**నాలాగా ఎవరూ చేయకండి.. అలిపిరి వైరల్ వీడియోలోని యువతి క్షమాపణలు**

ఈ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందిసున్నారు. తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునే తీరును కొందరు ప్రశంసించగా, మరికొందరు మాత్రం ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇలాంటి ప్రమాదకరమైన స్టంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## ఆ పార్టీలకు అధికారంలో భాగస్వామ్యం ఇవ్వబోం..



**చెన్నై-నవభూమి:** అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి ఘనవిజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, మిత్రపక్షాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించే ప్రసక్తే లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం శాసనసభ నుంచి అన్నాడీఎంకే సభ్యులంతా వాకౌట్ చేసిన తర్వాత అసెంబ్లీ బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ... వచ్చే యేడాది శాసనసభ ఎన్నికల తర్వాత అన్నాడీఎంకే, బీజేపీ తదితర పార్టీలతో ఏర్పాటయ్యే మెగా కూటమి విజయం సాధిస్తుందని, ఆ తర్వాత అన్నాడీఎంకే - బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతుందన్నారు. అదే సమయంలో మిత్రపక్షాల్లో ఏ పార్టీకి కూడా అధికారంలో భాగస్వామ్యం కల్పించే ప్రసక్తి లేదన్నారు. ఇటీవల నగరంలో ఏర్పాటైన మీడియా సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన ప్రకటనను ప్రసార మాధ్యమాలు వక్రీకరిస్తున్నాయని ఆరోపించారు. అమిత్ షా రాష్ట్రంలో అన్నాడీఎంకే, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఎలాంటి ప్రస్తావనా చేయలేదన్నారు. 'ఢిల్లీకి మోదీ, తమిళనాడు ఎడప్పాడి పళనిస్వామి నేతృత్వం వహిస్తారు' అంటూ అమిత్‌షా స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. తాను కూడా అధికారంలో బీజేపీకి భాగస్వామ్యం కల్పిస్తామంటూ ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. డీఎంకే ప్రభుత్వాన్ని తొలగించడమే ఏకైక లక్ష్యంగా భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగుతామని వెల్లడించారు. ఏయే పార్టీలు అన్నాడీఎంకే కూటమిలో చేరుతాయనే విషయాన్ని ఇప్పటికిప్పుడు ప్రకటించలేనన్నారు.



## తెలుగును తప్పించి సంస్కృతానికి ఎరువేసి...

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి ద్వితీయ భాషగా తెలుగు స్థానే సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ ఆలోచన తెలుగు భాషాభిమానుల హృదయాల్లో శతఘ్నుల్ని పేల్చింది. ఇప్పటిదాకా ఈ సంస్కృత భాషా దారిద్ర్యం కేవలం ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలకే పరిమితమైంది. తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డు తాజా ప్రతిపాదనతో ఇది ప్రభుత్వ కళాశాలలకు కూడా వ్యాపించబోతోంది. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం తప్ప ఇతర భాషను ఎంచుకునే అవకాశం కూడా లేదు. అందులో చేరిన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా సంస్కృతమే తీసుకొని తీరాలి. మార్కుల యావలో పడి తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి తిలోదకాలిస్తున్న ప్రైవేటు కళాశాలల ఒత్తిడికి తలొగ్గి ఇలాంటి విషపూరిత ఆలోచన చేయడం నిజంగానే కూర్చున్న కొమ్మను మనం నరుక్కోవడమే. ఒక వైపు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలు మాతృభాషలకు, ప్రాంతీయ భాషలకు ఎంతో గౌరవమిచ్చి వాటి అభివృద్ధికి ఎన్నో నిధులు కేటాయిస్తుంటే, జాతీయ విద్యా విధానం%-%2020 కూడా ప్రాంతీయ భాషలకే ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ, తెలంగాణ ఇంటర్మీడియేట్ బోర్డు ఇలాంటి గడ్డు నిర్ణయం తీసుకోవడం తెలుగువారిని అవమానించడమే. గత రెండున్నర దశాబ్దాలుగా ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్య నిర్లక్ష్యానికి గురై యాభై శాతం మంది విద్యార్థులు తప్పులు లేకుండా తెలుగు అక్షరమాల, గుణింతాలు, ఒత్తులు రాయలేని వారే ఉన్నారు. ఇంటర్మీడియేట్, డిగ్రీ విద్యార్థులకు కూడా దోషాలు లేకుండా ఒక ప్రామాణిక లేఖ రాయరాదు.

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసన మండలిలో చేసిన ఆవేదనపూరిత ప్రసంగంలో తెలిపినట్లు అయిదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో నలభై శాతం మంది విద్యార్థులకు మూడవ తరగతి తెలుగు వాచకం చదవరాదు. మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రెండవ తరగతి తెలుగు వాచకం చదవరాదు. తెలుగు పరిస్థితే ఇలా ఉంటే సంస్కృతం పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు. తెలుగు నేర్చుకోవడం కంటే సంస్కృతం నేర్చుకోవడం చాలా కష్టం. సంస్కృతంలో కనీస భాషణ, పఠన, లేఖన సామర్థ్యాలు సాధించాలంటే సుమారు మూడు వేల శబ్దాలు నోటికి రావాలి. (రామః%-%రామౌ%-%రామాః) కొన్ని వేల క్రియాపదాలు, ధాతువులు, విభక్తులు, అవ్యయములు, సమాసాలు, వృత్తులు, సర్వనామ శబ్దాలు (సర్వ, విశ్వ... యుష్మద్, అస్మద్, కిం, ఇదమ్, అదస్ మొదలైనవి) ఇలా చాలా పద సామాగ్రి నేర్చుకోవాలి. ఇంటర్మీడియెట్‌లో రెండేళ్ళ పాటు సంస్కృతం చదివిన తొంభై శాతం మంది విద్యార్థులకు సంస్కృతంలో కనీసం ఐదు వాక్యాలు తప్పులు లేకుండా మాట్లాడరాదు. రెండు వాక్యాలు వ్యాకరణ దోషాలు లేకుండా రాయరాదు. అలాంటి సంస్కృతాన్ని కేవలం మార్కుల కోసం, స్కోరు కోసం అమాయక విద్యార్థుల మీద రుద్దడం ఎందుకు? భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలులో లేని, మాట్లాడని భాషను బలవంతంగా ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల మాయలో పడి విద్యార్థుల మీద రుద్దడం ఎంత వరకు సమంజసం? రాష్ట్ర ఇంటర్మీడియెట్ బోర్డు వెంటనే ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలి. సంస్కృత భాష ఇంత ఆకర్షణీయ భాషగా, స్కోరింగ్ సబ్జెక్ట్‌గా మారడానికి ప్రధాన కారణం సంస్కృత అధ్యాపకులు అడ్డగోలుగా మూల్యాంకనం చేసి నూటికి నూరు, తొంభై తొమ్మిది మార్కులు వేయడమే. ప్రశ్నలు కూడా బట్టీయం పట్టి రాసేవి ఎక్కువ. సంస్కృతాన్ని అమితంగా ప్రేమించి ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు దాన్ని ఇంతగా దత్తత తీసుకోవడానికి కారణం సంస్కృతాన్ని ఉద్ధరించడమో, సంస్కృత వ్మాయాన్ని రక్షించాలనే దీక్షతోనో ఏమీ కాదు. మిగతా గణిత శాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్ర అధ్యాపకులను నియమించుకున్నట్లుగా సంస్కృతం అధ్యాపకుడిని సంవత్సరం పాటు నియమించుకొని జీతాలు ఇవ్వక్కరలేదు. చివరి నెల అంటే ఫిబ్రవరి నెలలో మాత్రమే సంస్కృత అధ్యాపకుడిని నియమించుకొని ఒక్క నెలలోనే సిలబస్ అంతా చెప్పించి లేదా అయిందనిపిస్తారు. దాని వల్ల సో కాల్డ్ కళాశాలలకు స్కోరుకు స్కోరు, డబ్బు ఆదాకు ఆదా. నిజంగానే ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ రాష్ట్ర ఇంటర్మీడియెట్ బోర్డు కూడా చేపట్టని సంస్కృత భాష ఉద్ధరణను తెలంగాణ ప్రభుత్వం, ఇంటర్మీడియెట్ బోర్డు భుజాన వేసుకున్న మాట వాస్తవమే అయితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియేట్‌లో సంస్కృతం ద్వితీయ భాషగా తీసుకున్న విద్యార్థులు వార్షిక పరీక్షల్లో సంస్కృతాన్ని తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో కాకుండా దేవనాగరి లిపిలోనే రాయాలనే నిబంధన పెట్టాలి. అప్పుడు సంస్కృతానికి నిజమైన న్యాయం చేసినట్టు. అంతేగాని మార్కుల కోసం ఇలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోవడం హాస్యాస్పదం. మార్కుల కోసం చదువా? మానసిక, సాంస్కృతిక వికాసం, విజ్ఞానం, తార్కిక ఆలోచన కోసం చదువా అనేది ముందు తేల్చుకోవాలి. పోనీ ఆంగ్ల భాష నేర్చుకోవడం ద్వారా కలిగే ఉపాధి అవకాశాలు కూడా సంస్కృత భాష అధ్యయనం ద్వారా ఏమైనా కలిగే అవకాశాలు ఉన్నాయా? అనేది కూడా తల్లిదండ్రులకు వివరించాలి. అంతేకాని కేవలం ప్రైవేటు కళాశాలల మోజులో పడి విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలు ఆడటం సమంజసం కాదు. ఇంటర్మీడియేట్ విద్యార్థులకు దాదాపుగా తెలుగును పూర్తిగా తొలగించి సంస్కృతాన్ని ప్రవేశపెట్టడం కాదు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోలాగా అన్ని ప్రైవేటు, కార్పొరేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి దాకా ప్రతి విద్యార్థి తెలుగు మాధ్యమంలోనే చదివేలా నిబంధన విధించాలి. అలాగే ఎనిమిదవ తరగతి నుంచి డిగ్రీ దాకా తెలుగును ద్వితీయ భాషగా కాదు, ప్రథమ భాషగా చదవాలనే నిర్బంధం రావాలి. ఇంగ్లీష్‌ను ద్వితీయ భాషగా చదవాలి. హిందీ, ఫ్రెంచ్, అరబ్బీ, ఉర్దూ, సంస్కృతం తదితర భాషల్ని తృతీయ భాషగా, లేదా ఐచ్ఛిక భాషగా చదివే వసతి కల్పించాలి. అంతేగాని తెలుగు రాష్ట్రంలో తెలుగును తొలగించడమంటే మన తలను మనం నరుక్కోవడమే. కొన్నేళ్ళ పోరాటం తర్వాత 2021 నుండి డిగ్రీ ఫైనలియర్‌లో కూడా తెలుగును ప్రవేశపెట్టి బోధిస్తున్నాం. దీన్ని కూడా తొలగించి తెలుగుకు క్రెడిట్స్ తగ్గించాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది కూడా ప్రమాద హేతువే. ఇప్పుడిప్పుడే డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు కొంత మందైనా రచయితలుగా మారుతున్నారు. రచనా ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటున్నారు. మరికొంత మంది ఎం.ఏ తెలుగు చదవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ సందర్భంలో డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులకు తెలుగు తీసివేస్తే వారి రచనాసక్తిపైన, సృజనశక్తిపైన నీళ్ళు చల్లినట్టే. తెలుగు భాషా పునాదులు విద్యార్థుల్లో బలంగా పడాలంటే ప్రాథమిక పాఠశాలల్లోనే తెలుగు భాషోపాధ్యాయులను నియమించాలి.

# ప్రకృతి - ఆరోగ్య ఉద్యమ ఆవశ్యకత



ప్రకృతి వైపరీత్యం, ఆధునిక ఆహారపు అలవాట్లు ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. రకరకాల వ్యాధులకు గురి చేస్తున్నాయి. మనిషి జీవన ప్రమాణాలను తగ్గిస్తున్నాయి. ఫలితంగా మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నేటి ఆధునిక ప్రపంచంలో మానవుడు సాంకేతిక విజ్ఞానంతో ఎన్నో అద్భుతాలు సాధిస్తున్నాడు. నగరాలు పెరిగి పోతున్నవి. రవాణా సదుపాయాలు మెరుగుపడుతున్నవి. సమాచార వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నవి. ఈ అభివృద్ధి వెనుక ప్రకృతి పరిణామాల గురించి మనం తక్కువగా ఆలోచిస్తున్నాం. ఇదే మన సమాజాన్ని అనేక అనారోగ్య సమస్యలు, ప్రకృతి వైపరీత్యాల ప్రభావంలోకి నెట్టివేస్తుంది. మనిషి అభివృద్ధి అనే పేరుతో ప్రకృతిని మెల్లమెల్లగా నాశనం చేస్తున్నాడు. అడవులను నరికివేసి పెద్ద పెద్ద కాంక్రీట్ భవనాలను నిర్మిస్తున్నాడు. నరికిన చోట మొక్కను నాటాలని ఆలోచన మనిషికి లేకుండా పోయింది. భూమిలోని ఖనిజ సంపదను విపరీతంగా వెలికి తీస్తున్నాడు. వాహన వాడకంతో గాలిని కాలుష్యంగా మారుస్తున్నాడు. పరిశ్రమలతో నీటిని కలుషితం చేస్తున్నాడు. ప్లాస్టిక్ వాడకంతో భూమిని క్యాన్సర్ గా మారుస్తున్నాడు. ఈ మార్పుల ఫలితంగా మనం వాతావరణ మార్పులకు గురవుతున్నాం. ఒకప్పుడు సమతుల్యంగా ఉండే రుతువులు ఇప్పుడు అసమంజసంగా మారిపోయాయి. వానకాలం నిర్దిష్టంగా రాకపోవడం లేదు. వర్షం వర్షాకాలంలో కాకుండా వేసవికాలంలో, శీతాకాలంలో కూడా కురుస్తుంది. వేసవిలో భయంకరమైన తాపాన్ని



అనుభవించడం, భూమి నెర్రెలు బారడం, ఆకస్మిక వర్షాలు, వరదలు, తుఫాన్లు ప్రకృతి యొక్క హెచ్చరికలు. దీనివల్ల పంట నష్టం, ఆస్తులు నష్టం వల్ల మనిషి ఆర్థికంగా మానసికంగా కృంగి పోతున్నాడు. ఊహించని రీతిలో వినాశకరమైన అద్భుతాలు ఏర్పడి ప్రాణనష్టం కూడా జరిగిపోతుంది. ఇవన్నీ మన తప్పిదాలేనని నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఆధునిక జీవనశైలి రోగాల బారిన పడవేస్తుంది. ఆహారపు అలవాట్ల వలన ఆరోగ్యం దెబ్బతింటుంది. మనిషి ప్రకృతికి దూరమై ప్రకృతి సిద్ధమైన ఆహార పదార్థాల స్థానంలో ప్రాసెస్డ్ ఆహారం, డబ్బాలలో ప్యాక్ అయ్యే పదార్థాలు, కార్బోనేటెడ్ డ్రింకులు (కూల్ డ్రింక్స్) కల్తీ నూనెలతో తయారు చేసిన జంక్ ఫుడ్స్ ఇవన్నీ మన ఆరోగ్య శత్రువులుగా మారాయి. తినడానికి వీలుగా త్వరగా తయారయ్యే ఆహార పదార్థాలపై ఆధార పడటం వల్ల మధుమేహం, బిపి, అధిక కొవ్వు పెరగడం గుండె సంబంధిత వ్యాధులు సంభవించి మృత్యువాతకు గురికావడం, శరీర బరువు పెరగటం వంటి సమస్యలు వేగంగా పెరిగిపోతున్నాయి. కూర్చునే జీవనశైలి, శ్రమ లేకపోవడం, ఒత్తిడితో కూడిన జీవితం ఇవన్నీ కలిసి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇవిగాక మద్యం, పాన్ మసాలా గుట్కా లాంటి మత్తు పదార్థాలకు కొందరు బానిసలై పోతున్నారు. జబ్బులను కొనితెచ్చుకుంటున్నారు. దీంతో మనం ఆసుపత్రులకు పరిగెత్తడం తప్పడం లేదు. ఆర్థికంగా నష్టాన్ని చవిచూడక తప్పడం లేదు. డాక్టర్లకు సైతం అర్థం గాని చిత్రమైన, భయంకరమైన వ్యాధులు మనిషిని పీడిస్తున్న నేపథ్యంలో అవయవానికొక ప్రత్యేక డాక్టర్లు తయారవడం అనివార్యమైంది. గతంలో కొన్ని జబ్బులు వయసును బట్టి వచ్చేవి. నేడు వయసుతో నిమిత్తం లేకుండా జబ్బులు వ్యాపిస్తున్నాయి. చిన్నపిల్లలకు, యువకులకు గుండెపోటు రావడం ఏమిటి? యువకులకు బట్టతల, తెల్ల వెంట్రుకలు ఏర్పడి ముసలితనాన్ని మరిపించడమేమిటి, మహిళలకు గర్భ సంబంధమైన సమస్యలు ఎందుకు వస్తున్నాయి, క్యాన్సర్, కిడ్నీ ఫెయిల్యూర్ జబ్బులే కాకుండా, నడుం, మోకాలు నొప్పులు లాంటి అనారోగ్య సమస్యలు అందరిలో మామూలు అయిపోయాయి. వీటన్నింటికీ కారణం ప్రకృతిలో మార్పులతో పాటు మన ఆధునిక అహారపు అలవాట్లేనని ఆరోగ్య నిపుణులు తేల్చి చెబుతున్నారు. ఈ విషయాలను అర్థం చేసుకున్న మాత్రాన సమస్యలు పరిష్కారం కావు. మనం మారాలి, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మార్చాలి, మార్పు మన నుంచే మొదలవ్వాలి. మొక్కలు నాటడంతో పాటు, సరైన నిద్ర ఉండాలి. వ్యాయామం చెయ్యాలి. ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యం అంటే ఏమిటో నిర్వచనం ఇచ్చింది. మనిషి శారీరకంగా బలంగా ఉండాలి, మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి, సమాజంతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని. ఈ మూడు అంశాలలో ఏ ఒక్కటి లేకపోయినా ఆ మనిషి అనారోగ్యవంతుడే అని తేల్చి చెప్పింది. ఇలాంటి అంశాలపై దృష్టి పెట్టి ప్రకృతిని కాపాడుతూ ఆహారపు అలవాట్లలో మార్పులు తెస్తూ ఆరోగ్య సమాజాన్ని నిర్మించేందుకు సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ప్రయత్నం చేస్తుంది. ఆ ప్రయత్నంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, యోగ కార్యక్రమాలతో పాటు ఆరోగ్యకరమైన డైట్ తో దీక్షలను చేపట్టింది. ఈనెల ఏడవ తేదీన మహబూబాబాద్ లో ప్రముఖ ప్రకృతి కవి జయరాజు ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆరోగ్య దీక్షలతో ఆరోగ్య ఉద్యమానికి కారం చుట్టడం జరిగింది. ఇదే ప్రధాన ఏజెండాతో 23 మార్చి 2025న కొత్తగూడెంలో ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రముఖ కవి జయరాజు సౌజన్యంతో డాక్టర్ సుగుణారావు నిర్వహించిన ఆరోగ్య మహాసభలు ఆరోగ్య ఉద్యమానికి తొలి మెట్టుగా మారిందని చెప్పవచ్చు. అంతేగాక సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య దీక్షలతో పాటు సభలు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే ఇల్లెందులో ఈనెల 23వ తేదీన ప్రకృతి ఆరోగ్య కేంద్రం ఇల్లందు ఆధ్వర్యంలో ప్రకృతి ఆరోగ్య మహాసభలను నిర్వహించనున్నది. ప్రముఖ కవి జయరాజ్ ప్రధాన వక్తగా పాల్గొంటున్న ఈ మహాసభకు ఆరోగ్యాభిలాషులు, ప్రకృతి ప్రేమికులు పాల్గొని విజయవంతం చేయాలని, ఈ ఉద్యమంలో మాతో కలిసి రావాలని కోరుతున్నాను.

**(23న ఇల్లందులో ప్రకృతి ఆరోగ్య మహాసభల సందర్భంగా)**

**లింగాల వెంకన్న**
**ఆక్యుపంచర్ అండ్ కైరో థెరపిస్ట్**
**ప్రకృతి ఆరోగ్య కేంద్రం - ఇల్లందు**
**సెల్: 9989716736**

# పరువు హత్యాలా? అహంకారపు అకృత్యాలా?



***-తెలుగు రాష్ట్రాల్లో నానాటికి పెరిగిపోతున్న దురహంకారం హత్యలు***
***-కన్న ప్రేమను కాటికి పంపుతున్న కసాయి తల్లిదండ్రులు***
***-క్షణికవేశములో ప్రాణాలు తీస్తున్న కుల,మతోన్మాదులు***
***-విచక్షణ మరిచిన రాక్షసులుగా మారుతున్న రక్త సంబంధీకులు.***

వేరే కులం, వేరే మతం వారిని ప్రేమించారన్న కారణంతోకొన్ని చోట్ల కూతుర్ని, మరికొన్ని చోట్ల ఆమె ప్రేమించినవాడిని బలితీసుకుంటున్న అమానుష దృశ్యాలు మన చుట్టూ నిత్య కృత్యంలా మారాయి, చిన్నతనం నుంచి ఎంతో అల్లారు ముద్దగా పెంచిన తమ పిల్లలని ఎదిగిన తరువాత తన ఇష్టానుసారం నచ్చిన వాడిన ప్రేమించి పెళ్లి చూసుకోవడం నేరంగా చూస్తున్న కొంత మంది తల్లిదండ్రులు పరువు అనే భ్రమలో విచక్షణ మరిచి ప్రవర్తిస్తున్నారు

పరువు హత్యలు అనే ముసుగులో కన్న వారిని క్రూరంగా చంపుకుంటున్నారు, ఇది పరువు కోసం కాదు - కుల దురహంకారపు అకృత్యం..తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన పరువు హత్యల పేరిట జరుగుతున్న దురహంకార హత్యలు - ఇది ప్రేమ మీద మాత్రమే దాడి కాదు, కులం, మతం, మనిషి మనుగడ మీద దాడి! మిర్యాలగూడలో ప్రణయ్, సూర్యాపేటలో కృష్ణా కేసులు మీడియా లోకానికి తెలిసినవే. కానీ ప్రతి రోజు ఇలాంటివి ఎన్నో సమాజంలో జరుగుతున్నాయి. అలాంటి వాటిల్లో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు మావత్వానికి మాయని మచ్చగా, కుల, మతోన్మాదదానికి పరాకాష్టగా మారాయి. అనంతపురం జిల్లా లో తండ్రి ,తన కూతురు వేరే కులం వాడిని ప్రేమించిందనే కారణంతో దారుణంగా హత్య చేయడం

హయత్ నగర్‌లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న చెల్లెలు కులాంతర వివాహం చేసుకుందని నడిరోడ్డుపై తమ్ముడు నరికి చంపడం చిత్తూరు జిల్లాలో ప్రేమించి మతాంతర వివాహం చేసుకున్న యువతి



అనుమానాస్పద మృతి. ఇలాంటివి ఎన్నో ఇటీవల కాలంలో మానవ సంబంధాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి రక్త సంబంధికులే రాక్షసుల్లా ప్రవర్తిస్తున్న సంఘటనలునానాటికి పెరుగుతున్నాయి. క్షణికవేశంలో చేస్తున్న పనులకు జీవితాంతం తమ కుటుంబాలలోను క్షోభను మిగిలిస్తున్నారు. లిఇది పరువు కాదు

**పాశవికత్వానికి పరాకాష్ఠ !**

వేరే కులం, వేరే మతం వారిని ప్రేమించారని కన్న పిల్లలని చంపడం పరువా? కాదు మానవత్వానికి మాయని మచ్చ, ఆటవిక క్రూరత్వానికి పరాకాష్ట,

అది గౌరవం కాదు - అది ఓ క్రూరమైన అహంకారపు చీకటి కోణం, ఇలాంటి చర్యల వలన పరువు పెరగటం కాదు వున్న పరువు పోయి జీవితాంతం నేరస్థుడిగా మిగిలి కుటుంబాలకు క్షోభను మిగిలించడం తప్ప ఏమి ఉపయోగం ఉండదు

**ఈ దురహంకార హత్యలకు ప్రధాన కారణాలు:**

**కుల, మత ఉన్మాదత్వం:**

వివాహం లేదా ప్రేమ సంబంధం కులాంతరంగా, మతాంతరంగా ఉంటే అది "ఇంటి పరువు", "కుటుంబ గౌరవం"కు భంగం అని భావించి కుటుంబ సభ్యులే హత్యకు దిగే పరిస్థితులు ఎదురవుతున్నాయి.

సాంప్రదాయ ఆచారాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం యువత సాంప్రదాయాలు పాటించకుండా తమ అభిప్రాయాలను వ్యక్తీకరించినా, స్వేచ్ఛగా జీవించాలనుకున్నా పెద్దలు దాన్ని సహించలేక ఘోర నిర్ణయాలు తీసుకునే పరిస్థితి.

**స్త్రీల స్వేచ్ఛపై నియంత్రణ**

అమ్మాయి తనకు ఇష్టమైన వ్యక్తిని ప్రేమించడం, వివాహం చేసుకోవాలనుకోవడం వంటి విషయాలు కొన్ని కుటుంబాల్లో తట్టుకోలేరు. వారు తీసుకునే నిర్ణయాన్ని "అవమానంగా" భావించి హత్యలు చేస్తున్నారు

**సామాజిక ఒత్తిడులు**

"మీ ఇంటి పిల్ల పరువు తక్కువ పని చేసింది?" అన్న మాటలు వింటే తట్టుకోలేమనే భయం. తాతలు, పినతండ్రులు, బంధువుల మాటల వల్ల కుటుంబ పెద్దల గౌరవాన్ని కాపాడుకోవాలనే మానసిక స్థితిలో హింసకు పాల్పడుతున్నారు

అహంకారం మరియు సమాజ పట్ల భయం

"మా ఇంట్లో ఇలాంటివి జరుగటం సిగ్గు" అని భావించి, అది తప్పు కాకపోయినా పిల్లలపై కోపాన్ని పెంచుకొని ప్రాణాలు తీయడం సహా జీవనం

సమాజం వీటిని ఒప్పుకోకపోవడం, కుటుంబ గౌరవం దెబ్బతింటుందనే భయం కూడా హత్యలకు దారితీస్తుంది. అనుభవ శూన్యత, అసహనం పెద్దలు, కుటుంబ సభ్యులు పిల్లల మానసిక స్థితిని, ప్రేమను, అభిప్రాయాలను ఆలోచనలను అర్థం చేసుకోలేకపోవడం. ఎన్ని కరినా చట్టాలు ఉన్నా %-% మారాల్సింది ఆలోచనా విధానం IPC 302 ప్రకారం హత్య శిక్షార్హ నేరం. ఇలాంటి వాటికి తీవ్రమైన శిక్షలు ఉంటాయి కానీ సమాజంలో మనుషుల ఆలోచనా ధోరణి మారనంత కాలం ఎన్ని చట్టాలు వున్నా ఉపయోగం లేదు .

**ఈ దురహంకార హత్యలు నివారించడానికి కొన్ని మార్గాలు:**

అవగాహన కార్యక్రమాలు - ఆలోచనలు మారితేనే సమాజం మారుతుంది. కుటుంబాలలో, పాఠశాలల్లో, గ్రామస్థాయిలో ప్రేమ, సంబంధాలు, వివాహ స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కులపై అవగాహన కల్పించాలి. "పరువు" అన్నది ప్రాణాల కంటే పెద్దది కాదని తెలియ చేయాలి

కఠిన చట్టాలు - శిక్షలు

**పరువు హత్యలకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలి.**

అతి త్వరగా విచారణలు జరిపి శిక్షలు అమలు చేయాలి. దోషులెవ్వరైనా క్షమించరాదని న్యాయవ్యవస్థ స్పష్టంగా చాటాలి.

తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం పిల్లలపై పట్టు కాదు, ప్రేమతో బంధం అవసరమని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల అభిప్రాయాలను వినే పరిస్థితిని కల్పించాలి

**యువతకు అవగాహన కల్పించడం:**

ప్రేమ, వయసు, అర్థం చేసుకోవడం, సంయమనం అనే అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలి.

సంబంధాల్లో స్పష్టత, బాధ్యత అనే భావనలు నేర్పాలి.

**మహిళల సాధికారత**

అమ్మాయిలకు స్వేచ్ఛ, విద్య, ఆత్మవిశ్వాసం ఇవ్వాలి. వారు తమ నిర్ణయాలు తీసుకునే ధైర్యాన్ని కలిగి ఉండాలి.

**మత, కుల సంఘాల నేతలతో చర్చలు**

కుల సంఘాలు, మత నాయకులు ప్రగతిశీలమైన సందేశాలు ఇచ్చేలా ఒత్తిడి తేవాలి. మతాల పేరుతో హింసను ప్రేరేపించే కార్యక్రమాలు నియంత్రించాలి.

**మీడియా బాధ్యత**

హత్యలకు గౌరవ హత్యలు అనే మాటలు వాడకూడదు. స్పష్టంగా "పాశవిక హత్య", "వికృత ఆలోచన" అనే రూపంలో చూపించాలి.


బాధితులను నిందించే తీరు విడిచిపెట్టాలి.

**క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం**

గ్రామాల్లో, క్షేత్ర స్థాయిలో వీటి పట్ల స్వచ్ఛంద సంస్థలు, పోలీస్లు మొదలైన వారు వీటి పట్ల అవగాహన కల్పించాలి ఈ మార్గాలు సమగ్రంగా అమలవుతే పరువు హత్యలు అరికట్టగలము. పరువు కోసం ప్రాణాలు తీసే సమాజం కన్నా ప్రేమ కోసం ప్రాణాలు కాపాడే సమాజమే అవసరం. కులం, మతం కంటే ముందు మనమంతా మనుషులం అని గుర్తుంచుకోవాలి. ఏ కులం, మతం కూడా ప్రేమను ద్వేషించదు చంపమని చెప్పదు, మనిషి ఏర్పరుచుకున్న పరువు అనే భ్రమలో విచక్షణ మరిచి కొందరు ఆడుతున్న వికృత క్రీడలు ఇవి ఏ సమాజము వీటిని హర్షించదు.

**భక్తి**

## ఈ శివుడిని దర్శిస్తే దెబ్బకు మీ జాతకం మారాల్సిందే..



సాధారణంగా కొండ ప్రాంతాలపై ప్రతి చెట్టుపై కాకులు కనిపిస్తూ ఉంటాయి. కానీ, గుంటూరు జిల్లా నరసరావుపేటకు సమీపంలోని ఈ కోటప్ప కొండపై మాత్రం అస్సలు కాకులు వాలవు. కొండ ఎక్కుతున్నప్పుడు దారిలో అనేక కాకులు కనిపించినా కొండపై మాత్రం ఒక్క కాకి కూడా అక్కడ కనిపించదు. ఇప్పటి వరకూ ఈ కొండపై కాకులు వాలిన దాఖలాలు కూడా లేవు. అయితే, అసలు ఈ కొండపై కాకులు ఎందుకు వాలవు? వాలకపోవడానికి కారణం ఏమిటి? అనే ప్రశ్నకు సమాధానం తెలియాలంటే కోటప్ప కొండ చరిత్ర గురించి మనం తెలుసుకోవాలి.

**కోటప్ప కొండ చరిత్ర**

మహా శివుడు కైలాసంలో దక్షిణామూర్తిగా తపస్సు చేస్తాడు. ఆ సమయంలో బ్రహ్మదేవుడు దక్షిణామూర్తి అయిన శివుడిని దర్శించి తనకు జ్ఞాన బోధ చేయాలని కోరుతాడు. అందుకు పరమశివుడు బదులిస్తూ త్రికుటాచలంకు వస్తే జ్ఞానాన్ని ప్రసాదిస్తానని చెబుతాడు. దీంతో బ్రహ్మ ఇతర దేవతలతో కలిసి వెళ్లి అక్కడ శివుడి నుండి జ్ఞానం పొందుతాడు. ఆ ప్రదేశమే పాత కోటప్ప కొండగా మారింది. కోటప్ప కొండను ఎటువైపు నుంచి చూసినా సరే మూడు శిఖరాలు కనిపిస్తాయి. ఈ మూడు శిఖరాలను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులుగా అందరూ భావిస్తారు. అందుకే ఈ కొండను త్రికుటేశ్వరంగా, ఇక్కడ కొలువైన స్వామిని త్రికుటాచలేశ్వరునిగా, త్రికోటేశ్వరుడిగా భక్తులు కొలుస్తారు.

అయితే, ఈ పర్వతాలకు సమీపంలోనే కొండకావూరులో సుందుడు అనే ఒక యాదవుడు తన భార్య కుందిరితో కలిసి అక్కడ జీవించేవాడు. సుందుడు ఒకరోజు పశువులను కాచుకుంటూ కొండపై ఉన్న త్రికుటేశ్వరున్ని దర్శించి సేవిస్తాడు. ఆ తరువాత సుందుడు భార్యకు గొల్లభామ అనే కుమార్తె జన్మిస్తుంది. ఆమె జన్మించిన తరువాత సుందుడు కుటుంబం సిరి సంపదలతో ఎదుగుతుంది.

ఈ కొండపై కాకులు వాలవు..

గొల్లభామ చిన్నతనం నుంచే పరమశివుడి పట్ల భయభక్తులు కలిగి ఉండేది. ఆమె రోజూ రుద్రకొండపై ఉన్న పాత కోటేశ్వర ఆలయంలో పూజలు చేసేది. ఆమె భక్తిని పరీక్షించాలని శివుడు కన్య అయిన గొల్లభామకు గర్భాన్ని ప్రసాదిస్తాడు. అయితే, ఆమె గర్భంతో ఉన్నప్పటికీ ఆ పరమేశ్వరున్ని కొలిచేందుకు పాత కోటప్ప కొండకు ప్రతి రోజూ వెళ్లేది. ఎప్పటిలానే ఒక రోజు ఆమె శివునికి నైవేద్యంగా ఒక చల్ల కుండలో పెరుగును తీసుకుని వెళ్తూ ఆయాసంతో కొండ మెట్లపై కూర్చుంటుంది. ఇంతలోనే ఒక కాకి ఆ కుండపై వాలి గొల్లభామ దగ్గర ఉన్న పెరుగును నేలపాలు చేస్తుంది. దీంతో గొల్లభామ తీవ్ర విచారంలో ఉంటుంది. ఆ సమయంలో ఒక వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో ఆ పరమేశ్వరుడు వచ్చి ఆమె విచారానికి కారణమైన కాకులు ఇకపై ఈ కొండపై వాలవని చెబుతాడు. అప్పటి నుంచి ఈ కోటప్ప కొండపై కాకులు వాలడం లేదని పురాణం చెబుతుంది. ఇప్పటికీ కూడా అక్కడ కాకులు వాలవు అని స్థానికులు చెబుతారు.

అయితే, గర్భంతో గొల్లభామ కొండ ఎక్కలేకపోతు ఆయాసపడుతుంది. ఇక తాను కొండ ఎక్కలేకపోతున్నాని, నీవే కిందికి రావాలని ఆమె కోరడంతో పరమ శివుడు అందుకే సరే అంటాడు. కానీ, నీవు వెళ్లే దారిలో అస్సలు వెనక్కి తిరిగి చూడకూడదని షరతు విధిస్తాడు. అయితే, కొంత దూరం వెళ్లిన తర్వాత భీకరమైన శబ్ధాలు గట్టిగా వినిపించడంతో గొల్లభామ వెనక్కి తిరిగి చూస్తుంది. దీంతో శివుడు అక్కడే జంగందేవరకొండపై ఉన్న గుహలో శివలింగంగా మారిపోతాడు. ఆ ఆలయమే నేటి కొత్త కోటేశ్వర ఆలయంగా మారింది.

కోటప్ప కొండ విశేషాలు ఏంటంటే..

మహాశివరాత్రి సందర్భంగా కోటప్ప కొండ క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుంది. శివుడు దక్షిణామూర్తిగా, బ్రహ్మచారిగా వెలిసిన ఈ శిఖరంలో అమ్మవారి దేవాలయాలు అస్సలు ఉండవు. కాబట్టి, ఇక్కడ పెళ్లిళు కూడా జరగవు. పరమ శివుడు దక్షిణామూర్తి స్వరూపంతో ఉన్న ఏకైక క్షేత్రం ఏపీ రాష్ట్రంలో ఇదొక్కటే. ఇక్కడ మహాశివుణ్ణి పూజిస్తే జాతకంలో గురుబలం పెరుగుతుందని అంటారు. గురుబలం కారణంగా ఇతర గ్రహాల ప్రభావం ఆ మనిషిపై పడకుండా రక్షణ పొందుతాడని చెబుతారు. అందుకే కోటప్ప కొండ వెళ్లి త్రికుటేశ్వరున్ని సేవించాలని అంటారు. ఇక్కడ వాతావరణం చాలా ప్రశాంతంగా, ప్రకృతి అందాలు టూరిస్టులకు ఎంతో రమణీయంగా అనిపిస్తాయి.

నవభూమి

www.navabhoomi.in

www.epaper.navabhoomi.in

9

హైదరాబాద్

శుక్రవారం

18 । ఏప్రిల్ । 2025


## ఇలా చేస్తే చాలు ఇంట్లో చీమలు దెబ్బకు కనిపించవ్..!!

ఇళ్లల్లో చీమలతో పెద్ద సమస్యగానే ఉంటుంది. ఏ పదార్థాన్ని పెట్టినా ఐదు నిమిషాల్లో అక్కడకు చేరిపోతాయి. పాలు, పెరుగు, పంచదార, స్వీట్లు ఇలా ఏవి కనిపించినా సరే నిమిషాల వ్యవధిలోనే చీమలు వరుసలు కట్టేస్తుంటాయి. ఇవి కొన్ని రకాల బ్యాక్టీరియాల్ని మన ఆహారంలో చేర్చే ట్రాన్స్‌మిటర్లు గానూ పని చేస్తాయి. అంతే కాదు చీమల వల్ల వ్యాధులు కూడా వచ్చే ప్రమాదం ఉంది. వీటిలో ముఖ్యంగా పరోఫ్ యాంట్ అనే ఓ రకం చీమ వల్ల ఆస్తమా, శ్వాస కోస సంబంధమైన అలర్జీలు వస్తాయని అధ్యయనాల్లో తేలింది. మామూలుగా ఇంట్లో చీమల బెడదను తట్టుకోలేక వీటిమీద రసాయనాలను ఉపయోగించి చంపేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. కానీ ఇలా చేయడం వల్ల కలిగే ముఖ్యమైన ఇబ్బందుల్లో మనకు శ్వాస ఇబ్బంది కలుగుతుంది. ఈ కెమికల్స్ వల్ల ఊపిరి ఆడకపోవడం, ఆ ఘాటు వాసనలను పీల్చడం వల్ల ఉక్కిరిబిక్కిరి కావడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కనుక సహజ పద్ధతుల్లోనే ఈసమస్యను తరిమికొట్టాలి.

**వేప నూనె..**వేప గింజల నుంచి తీసే వేప నూనె సహజమైన పురుగుల నివారిణిగా ఉపయోగపడుతుంది. దీన్ని ఇంట్లోనే కాకుండా, మొక్కలపై కూడా స్ప్రే చేయడానికి వాడవచ్చు. ఈ వేప నూనెను స్ప్రే చేయాలి. ఆ వాసనకు చీమలు తగ్గుతాయి.

మిరియాల పొడి, కారం..నల్ల మిరియాల పొడి, ఎర్ర కారం ఇవి రెండింటిలోనూ ఘాటైన వాసన ఉంటుంది. వంటగది మూలల్లో చల్లడం వల్ల బాగా పనిచేస్తుంది.

## ఆతిథ్యంలోనూ అత్తెసరే..



**ఆతిథ్యంలోనూ అత్తెసరే.. అతిథి మర్యాదలు చేయడంలో ఆడవాళ్లే ముందుంటారు. ఇంటికి చుట్టాలు వచ్చినా.. స్నేహితులు వచ్చినా ఆత్మీయంగా చూసుకుంటారు. అందుకే.. ఆతిథ్యరంగంలోనూ ఆడవాళ్లే ఆధిపత్యం చెలాయిస్తున్నారు. హాస్పిటాలిటీలో మహిళల వాటా 52 శాతంగా లెక్కతేలింది. అయితే.. నాయకత్వంలో మాత్రం వెనకబడి పోతున్నారు.**

అతిథి మర్యాదలు చేయడంలో ఆడవాళ్లే ముందుంటారు. ఇంటికి చుట్టాలు వచ్చినా.. స్నేహితులు వచ్చినా ఆత్మీయంగా చూసుకుంటారు. అందుకే.. ఆతిథ్యరంగంలోనూ ఆడవాళ్లే ఆధిపత్యం చెలాయిస్తున్నారు. హాస్పిటాలిటీలో మహిళల వాటా 52 శాతంగా లెక్కతేలింది. అయితే.. నాయకత్వంలో మాత్రం వెనకబడి పోతున్నారు. కేవలం 30 శాతం మంది మాత్రమే కీలక పదవుల్లో ఉంటున్నారట. 'ఎంపవరింగ్ ఉమెన్ ఇన్ హాస్పిటాలిటీ' నిర్వహించిన ఓ సర్వే ఇందుకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించింది. ఆతిథ్య రంగంలో మహిళలు అద్భుతమైన పురోగతి సాధిస్తున్నా.. ఉన్నత స్థాయిల్లో వారికి ఎదురుదెబ్బలే తగులుతున్నాయని ఈ సర్వే పేర్కొంటున్నది. హాస్పిటాలిటీ రంగంలో 2023 వరకు సీఈవో స్థాయిల్లో మహిళల వాటా కేవలం 6 శాతం మాత్రమే. ఇక వేతనాల్లోనూ మహిళలపట్ల వివక్ష కనిపిస్తున్నట్లు తేలింది.

ఆతిథ్య, పర్యాటక రంగాల్లో పురుషుల కంటే మహిళలు సగటున 14.7 శాతం తక్కువగా వేతనం అందుకుంటున్నారట. అయితే, గతేడాదితో పోలిస్తే వారి జీతభత్యాలు 4.2 శాతం నుంచి 5.2 శాతానికి పెరగడం గమనార్హం. వృత్తిపరమైన విభజన వల్లే ప్రమోషన్లు, జీతాల్లో అసమానత ఉన్నదని పరిశోధకులు అంటున్నారు. జీతాలు అందించే నాయకత్వ పదవుల్లో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు. తక్కువ వేతన ఉద్యోగాలైన ఫ్రంట్‌లైన్ సర్వీసుల్లో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువ. దాంతోపాటు ఇంటి సంరక్షణ బాధ్యతల కారణంగా మహిళలు పార్ట్‌టైమ్, సౌకర్యవంతమైన పాత్రల్లోనే పనిచేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది వారి ప్రమోషన్‌లు, వేతన పెరుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని సర్వేకారులు వెల్లడించారు. అయితే, ఆతిథ్యరంగంలో మహిళలకు మార్గదర్శకత్వం కల్పించడంతోపాటు, ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లను విస్తరించడం వల్ల వాళ్లు మరింతగా రాణించే అవకాశం ఉన్నదని చెబుతున్నారు.





# జగమంత కుటీరం మాది

**ప్రపంచమంతా చుట్టేయాలని ఎవరికి ఉండదు!**

**కానీ ఎంతమందికి అది సాధ్యమవుతుంది?**

**అందుకే ఈ జంట విభిన్నంగా ఆలోచించింది.**

**పర్యాటక ప్రదేశాల సందర్శన కోసం ఇంటినే వదిలేసింది.**

**దానికి పెట్టే అద్దె డబ్బులతో... నిరంతరం పర్యటనల్లోనే గడుపుతోంది.**

**దీని వెనుక ఉన్న కథ ఏంటో జంటలో ఒకరైన హేమని చావ్డా మాటల్లోనే...**

"చదువుకొనే రోజుల్లో మార్కుల రేసులు... పోటీ పరీక్షలు... ఆ తరువాత వృత్తిపరమైన ఎదుగుదల కోసం అలుపెరుగని ప్రయత్నాలు... సగటు మనిషి జీవితం ఇదే కదా. చిన్నప్పటి నుంచీ చూసి చూసి విసుగెత్తిపోయాను. అందరిలా కెరీర్ వెంట పరుగెత్తడం... ఊహ తెలిసినప్పటి నుంచీ దాని కోసమే ప్రణాళికా రచనలో మునిగిపోవడం... డిగ్రీ చదివే రోజుల్లోనే జీవితం అంటే ఇది కాదనిపించింది. ఛత్తీసఘడ్ రాజధాని రాయ్‌పూర్ మాది. మూస ఉద్యోగాలకు భిన్నంగా చదువు అవ్వగానే ఆర్జెగా కెరీర్ ప్రారంభించాను. అందులో ఊహించినంత కిక్ దొరకలేదు. దాంతో ట్రావెల్ బ్లాగర్‌గా మారాను. తరచూ కొత్త ప్రాంతాలకు వెళ్లడం, అక్కడి ప్రత్యేకతలను సామాజిక మాధ్యమాల్లో అందరితో పంచుకోవడం... చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా అనిపించింది. దాంతో ఆర్జెగా స్వస్తి చెప్పి ట్రావెల్ బ్లాగింగ్‌కు పూర్తి సమయం కేటాయించాలని అనుకున్నాను.

**ఆయనదీ అదే దారి...**

ఇక నా భర్త సాగర్ పటేల్‌కు కూడా పర్యటనలంటే చాలా ఇష్టం. ఆయన సొంతూరు మధ్యప్రదేశ్‌లోని ఝబువా. భౌగోళిక సమాచార రంగంలో పని చేసేవారు. మా ఇద్దరినీ కలిపింది మా అభిరుచే. ఆయన ఆధ్యాత్మిక పర్యాటకంపై వీడియోలు చేసి ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌ల్లో అప్‌లోడ్ చేసేవారు. నేనేమో పిల్లా పెద్ద అందరూ కలిసి ఆస్వాదించే ప్రాంతాలను చుట్టివచ్చేదాన్ని. అనుకోకుండా ఇద్దరం ఒక ఊరు వెళ్లినప్పుడు కలిశాం. ముందు అభిరుచులు కలిశాయి. తరువాత మనసులు ముడిపడ్డాయి. రెండున్నరేళ్ల కిందట ఇద్దరం పెళ్లి చేసుకున్నాం. అప్పటివరకు విడివిడిగా పర్యటించిన మేము... పెళ్లి తరువాత నుంచి ఎక్కడికైనా కలిసి వెళుతున్నాం. మా వృత్తుల కంటే ఇలా విహరించడమే మాకు బాగా నచ్చింది. అందుకే ట్రావెల్ బ్లాగింగ్‌కే పూర్తి స్థాయి సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నాం.

**ఇల్లు ఖాళీ చేసి...**

అంతకుముందు మేమిద్దరం అహ్మదాబాద్‌లోని ఓ అద్దె ఇంట్లో ఉండేవాళ్లం. నెలకు అద్దె 40 వేలు. మెయింటెనెన్స్, పని మనిషి, కరెంటు... మరో పది వేలు అయ్యేవి. ఇవి కాకుండా సరుకులు, ఇతర నిత్యావసర వస్తువులు...అన్నీ కలుపుకొంటే దాదాపు లెక్క లక్ష తేలేది. ఇంతా చేసి నెలలో కనీసం ఓ వారం రోజులు కూడా మేం ఇంట్లో ఉండేవాళ్లంకాదు. పెళ్లయ్యాక మొదటి ఏడాదంతా జీవితంలో స్థిరపడాలనే ప్రయత్నాలతోనే సరిపోయింది. దాని కోసం ఎన్నో ప్రణాళికలు. లేచింది మొదలు మెదడులో ఇవే తిరుగుతుండేవి. ఇలాంటి జీవితం కాదు కదా నేను కోరుకున్నది! ఒక రోజు కూర్చొని ఆలోచిస్తుంటే... ఇద్దరి దారి, గమ్యం ఒకటే అయినప్పుడు ఇవన్నీ అవసరమా అనిపించింది. నెల తిరిగే సరికి ఇంత ఖర్చు భరించడం అంటే... తెలియకుండానే మాపై ఆర్థికంగా, మానసికంగా ఒత్తిడి పెరుగుతోంది. దీనివల్ల చేసే పని మీద ఏకాగ్రత కుదరడంలేదు. అన్నీ బేరీజు వేసుకున్నాక... ఇల్లు ఖాళీ చేయాలనే నిర్ణయానికి వచ్చాం. మాకున్న కొద్దిపాటి సామాను అత్తగారి ఇంట్లో పెట్టాం.

**అద్దె డబ్బుతో...**

ఇకపై పూర్తిగా పర్యటనల్లోనే గడపాలని ఇద్దరం అనుకున్నాం. అలా ఐదు నెలల కిందట ఇల్లు ఖాళీ చేసేశాం. అప్పటి నుంచి నిరంతరాయంగా ఊళ్లు తిరుగుతున్నాం. ఇప్పుడు మాకంటూ ఒక ఇల్లు లేదు. మేం ఎక్కడికి వెళితే అక్కడే మా నివాసం. ఎలాంటి బరువు, బాధ్యతలూ లేవు. నెల నెలా మేం కట్టే అద్దె డబ్బులతో నచ్చిన ప్రాంతాలన్నీ సందర్శిస్తున్నాం. 'మేం ఇలా గడపాలనుకున్నాం' అని మా పెద్దవాళ్లను కూడా ఒప్పించాం. అప్పుడప్పుడూ వారిని కూడా మాతో తీసుకువెళుతుంటాం. కొన్ని ఊళ్లకు తరచూ వెళుతుండంవల్ల స్థానికులతో పరిచయాలు ఏర్పడ్డాయి. దానివల్ల కొన్నిసార్లు కొత్త ప్రాంతానికి వెళ్లిన అనుభూతి కలగదు. అంతా మనవాళ్లే అనిపిస్తుంది. అలాగే బయటివారి కంటే తక్కువ ధరకే వసతి దొరుకుతోంది. మా ప్రయాణ ఖర్చులు, అక్కడి హోటల్‌లో బస, భోజనం... అన్నీ కలుపుకొంటే మేం కట్టిన అద్దె డబ్బు కంటే మించడంలేదు. సరుకులు కొనాల్సిన అవసరం లేదు. ఇద్దరికీ కలిపి ఒక సూట్‌కేస్, ఒక బ్యాక్‌ప్యాక్. ఇదే మా సంసారం.

**లక్షల్లో ఫాలోవర్స్...**

ప్రస్తుతం మేం తీసే వీడియోలన్నీ నా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్నాం. అక్కడ నాకు దాదాపు మూడున్నర లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ట్రావెల్ బ్లాగింగ్‌ను ఫుల్‌టైమ్ కెరీర్‌గా మార్చుకున్నాక ఫాలోవర్స్ విపరీతంగా పెరిగారు. మా ఆలోచనకు అభినందనలు తెలుపుతున్నారు. 'మీది సాహసోపేత నిర్ణయం' అంటూ పొగుడుతున్నారు. ఆ కామెంట్లు చూసినప్పుడు... 'ఇల్లు, కెరీర్‌ను వదిలేసి కొత్త మార్గంలో పయనిస్తున్నామంటే... నిజంగానే మాది సాహసమే కదా' అనిపిస్తుంది. అయితే జీవితం మొత్తాన్నీ ఒక సూట్‌కేసులో పెట్టేసి జీవించడమంటే అంత సులువు కాదు. కానీ ఒక్కటి నిజం... లగేజీ ఎంత తక్కువ ఉంటే ప్రయాణం అంత సౌకర్యంగా ఉంటుంది. ఏదిఏమైనా మా పర్యాటక అభిరుచిని జీవితాంతం కొనసాగించాలన్నదే మా ధ్యేయం. ఎందుకంటే ఇలాంటి అద్భుత అవకాశం అందరికీ రాదు కదా."

ప్రయోగాత్మకంగా...మేం మొదలుపెట్టినప్పుడు ఎన్ని రోజులు కొనసాగిస్తామో తెలియదు. ప్రయోగాత్మకంగా ఏడాది పాటు ఇలా చేసి చూద్దామని అనుకున్నాం. ఐదు నెలలు గడిచిపోయాయి. రోజు రోజుకూ ఉత్సాహం, ఆసక్తి పెరుగుతున్నాయే కానీ తగ్గడంలేదు. కుదిరితే జీవితాంతం ఇలా పర్యటనల్లోనే గడిపేయాలని కోరుకొంటున్నాం. పర్యటిస్తూనే మేం సంపాదించుకొంటున్నాం. వెళ్లదలుచుకున్న చోట రెస్టారెంట్లు, దర్శనీయ స్థలాల నిర్వాహకులను సంప్రతిస్తాం. వారు కోరితే వాటికి ప్రచారం కల్పిస్తాం. వారి సామాజిక మాధ్యమాల ఖాతాలను నిర్వహిస్తాం. సాంకేతికంగా మాకు మంచి నైపుణ్యం ఉంది. ఈ సేవలకు గానూ వారు మాకు కొంత మొత్తం చెల్లిస్తారు. రెస్టారెంట్లు, కేఫ్‌ల్లో తాత్కాలికంగా హెల్పర్‌గా పని చేస్తాం. ఇవే మా ఆదాయ మార్గాలు.

## మొటిమల సమస్య ఉన్న వాళ్లు పొరపాటున కూడా పల్లీల జోలికి వెళ్లకండి

నట్స్ ఆరోగ్యానికి మంచివే. కానీ..చర్మ సమస్యలున్న వాళ్లు మాత్రం కొన్ని రకాల నట్స్ కి దూరంగా ఉండడమే బెటర్. ముఖ్యంగా పీనట్స్ అసలు తినకూడదు. ఇందులోని ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్ చర్మ సంబంధిత వ్యాధులు తలెత్తేలా చేస్తాయి. కొన్ని రకాల డ్రైఫ్రూట్స్ తోనూ ఇదే రకమైన ఇబ్బందులు వచ్చే అవకాశముంది. యాంటీ ఆక్సిడెంట్స్ లు ఎక్కువగా ఉన్న నట్స్, డ్రై ఫ్రూట్స్ తో పాటు కూరగాయలను తీసుకుంటే చాలా వరకూ యాక్నీ సమస్య నుంచి బయటపడొచ్చు. వీటితో పాటు సీ ఫుడ్ కూడా తీసుకోవచ్చు. ఇందులోని ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యాన్నీ అందిస్తాయి.

బరువు తగ్గాలని అందరికీ ఉంటుంది. ఇందుకోసం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ..ఆరోగ్యకరంగా బరువు తగ్గాలనుకుంటే మాత్రం నట్స్, డ్రై ఫ్రూట్స్ తినడం చాలా మంచిది. ఉదయం ఆయిల్ ఫుడ్స్ ని తినడం మానేసి నట్స్ తీసుకుంటే శరీరం తేలిగ్గా ఉండడంతో పాటు చాలా త్వరగా బరువు తగ్గేందుకు అవకాశముం టుంది. చాలా మంది వీటిని స్నాక్స్ లా కూడా తీసుకుంటారు. వీటిని ఉదయం తింటేనే ప్రయోజనాలుంటాయి. అయితే ఇవి ఆరోగ్యకరమైనవే అయినా, కొన్ని సమస్యలున్న వాళ్లు కొన్ని రకాల నట్స్ ని అవాయిడ్ చేయడమే మంచిది. ముఖ్యంగా మొటిమలు సహా మరి కొన్ని స్కిన్ ప్రాబ్లమ్స్ ఉన్న వాళ్లు విపరీతంగా నట్స్ తినడం ఏ మాత్రం మంచిది కాదు. వీటి కారణంగా మొటిమలు ఇంకా పెరిగే ప్రమాదముంటుంది. కొన్ని సార్లు డ్రై ఫ్రూట్స్ కూడా ఇదే విధంగా యాక్నీకి దారి తీస్తాయి. అందుకే వీటిని మరీ అతిగా తీసుకోవద్దు. వాల్ నట్స్ తో పాటు వేరు శనగల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని ఇన్ ఫ్లమేటరీ రెస్పాన్స్ యాక్టివ్ అయిపోతుంది. సాధారణంగా ఏదైనా గాయమైనా, ఇన్ ఫెక్షన్ వచ్చినా చాలా కాలం పాటు అది అలాగే ఉంటే..క్రమంగా అది ఇన్ ఫ్లమేషన్ కి దారి తీస్తుంది. శరీరంపై వాపులు వస్తాయి. ముఖ్యంగా కీళ్లవాపులతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. స్కిన్ ప్రాబ్లమ్స్ ఉన్న వాళ్లు వాల్ నట్స్, పీ నట్స్ ఎక్కువగా తింటే ఇలాంటి ప్రమాదమే తలెత్తుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



**ఈ నట్స్ అసలు తినకూడదు..**

తరచూ యాక్నీ వచ్చే వాళ్లు వాల్ నట్స్, పీ నట్స్ కి వీలైనంత దూరంగా ఉండాలి. వాటికి బదులుగా బాదం, హేజల్ నట్స్, చెస్ట్ నట్స్ లాంటివి తీసుకోవచ్చు. వీటిలో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్ తక్కువగా ఉంటాయి. పైగా వీటిలో విటమిన్-ఇ తో పాటు సెలీనియం ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మ కణాలకు రక్షణ కవచంగా నిలుస్తాయి. ఇవి డ్యామేజ్ కాకుండా కాపాడడంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. కేవలం నట్స్ మాత్రమే కాదు. కొన్ని రకాల డ్రై ఫ్రూట్స్ కూడా యాక్నీకి దారి తీస్తాయి. డ్రై ఫ్రూట్స్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. ఆహార పదార్థాల్లో ఉండే కార్బొహైడ్రేట్స్ రక్తంలో ఉండే చక్కెర స్థాయిని ఎంత వేగంగా పెంచుతాయని సూచించేదే ఈ గ్లైసెమిక్ ఇండెక్స్. ఈ ఇండెక్స్ అధికంగా ఉంటే రక్తంలో షుగర్ లెవెల్స్ అమాంతం పెరిగిపోతాయి. అదే ఈ ఇండెక్స్ తక్కువగా ఉంటే..అంత వేగంగా కాకుండా క్రమంగా షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశముంటుంది. ఏదైనా సరే ప్రమాదకరమే. డ్రై ఫ్రూట్స్ లో ఇది అధికంగా ఉంటుంది.

**ఈ డ్రై ఫ్రూట్స్ తో ఇబ్బందులు**

కిస్‌మిస్ లు, డేట్స్ తో పాటు అప్రికాట్స్ లో షుగర్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి తింటే చర్మం సీబమ్ అనే ఆయిల్ ని అధికంగా విడుదల చేస్తుంది. చర్మం అంతా జిడ్డుగా మారిపోతుంది. ఆ తరవాత మొటిమలు వస్తాయి. చక్కెర ఎక్కువగా ఉండే డ్రై ఫ్రూట్స్ ని తినకుండా వాటికి బదులుగా షుగర్ లెవెల్స్ తక్కువగా ఉండే క్రాన్ బెర్రీస్ ని తీసుకోవాలి. పాలు ఆరోగ్యానికి చాలా మంచిది అనుకుంటాం కానీ యాక్నీ లాంటి సమస్యలున్న వాళ్లు పాలు తాగకపోవడమే బెటర్. పాలల్లో ఉండే సహజ హార్మోన్స్ చర్మం జిడ్డుగా తయారయ్యేలా చేస్తాయి. పాల ఉత్పత్తులు ఇన్ ఫ్లమేషన్ కి దారి తీసి యాక్నీని కలిగించే అవకాశమూ ఉంటుంది. వీటితో పాటు పాస్తా కూడా మొటిమలకు కారణమవుతుంది.

**ఏం తింటే మంచిది:**మొటిమలు తగ్గాలన్నా, చర్మం జిడ్డుగా మారకుండా ఉండాలన్నా డైట్ లో కొన్ని మార్పులు చేసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. వీటితో పాటు ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉండే ఫుడ్ తీసుకోవాలి. ఎప్పుడూ బాడీ హైడ్రేటెడ్ గా ఉండేలా చూసుకోవడమూ ముఖ్యమే. ఇక్కడ మరో విషయమూ గుర్తుంచుకోవాలి. ఒక్కొక్కరి చర్మం ఒక్కోలా ఉంటుంది. ఏయే ఫుడ్ తీసుకున్నప్పుడు స్కిన్ ఎలా రియాక్ట్ అవుతోంది అన్నది గమనించుకోవాలి. ఈ జాగ్రత్త తీసుకుంటే కొంత వరకూ సమస్య తీరిపోతుంది. ఫైబర్ ఎక్కువగా ఉండే కూరగాయలు తీసుకుంటే చర్మ సమస్యలు దూరమవుతాయి. క్యారెట్, బ్రకోలిలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. పైగా గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువే. అంటే రక్తంలో షుగర్ లెవెల్స్ ని పెంచకుండా కట్టడి చేస్తాయి. వీటిని రోజూ వారీ డైట్ లో చేరుకుంటే యాక్నీ సమస్యకు చెక్ పెట్టొచ్చు. సీ ఫుడ్ లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిని తరచూ తినడం వల్ల చర్మ రోగాలు తగ్గుతాయి. వాల్ నట్స్ లోనూ ఈ ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. వీటినీ రెగ్యులర్ గా తీసుకోవాలి. ఆహారపు అలవాట్లలో ఈ చిన్న చిన్న మార్పులు చేసుకుంటే మొటిమలు రాకుండా చూసుకోవచ్చు.

## వేసవిలో వికసించే ఈ పూలమొక్క..







అగాపంథస్ అనేది వేసవిలో ఎక్కువగా పుష్పించే బల్బు ఆకారపు పూల జాతి. అగాపంథస్‌ను సాధారణంగా "లిల్లీ ఆఫ్ ది నైలు" అని పిలుస్తారు, కానీ ఇది లిల్లీ కాదు, అధ్యయనం ప్రకారం అధికారులచే గుర్తించబడిన జాతుల సంఖ్య 6 నుండి 10 వరకు ఉంటుంది. వీటిలో అనేక జాతులు, సాగు, ఉత్పత్తి చేయబడుతున్నాయి. అవి ప్రపంచంలోని వెచ్చని ప్రాంతాలలో సాగు చేస్తారు.

వేసవి ప్రారంభంలో నుండి మధ్య మధ్యలో అద్భుతమైన నీలిరంగు పూల సొగసు కోసం వీటిని పెంచుతారు. అగాపంథస్‌లో రెండు జాతులు ఉన్నాయి, అనేక సంకరజాతులు కూడా ఉన్నాయి, వీటిని సాధారణంగా తేలికపాటి ప్రాంతాలలో ల్యాండ్‌స్కేప్ మొక్కలుగా లేదా చల్లని వాతావరణంలో ఇంట్లో పెరిగే మొక్కలుగా పెంచుతారు. మరగుజ్జుగా కంటైనర్ ప్లాంట్ల వలె అందంగా అమరిపోతాయి..

అగాపంథస్ పట్టీ లాంటి ఆకులు, నీలం లేదా తెలుపు పువ్వులు ఆకర్షణీయంగా ఉంటాయి. చిన్న కాండం మీద ఆకుల టఫ్ట్ ఉత్పత్తి అవుతాయి. వంపు, పట్టీ లాంటి ఆకులు 12-24" పొడవు, 1-2" వెడల్పుతో ఉంటాయి. అగాపంథస్ మొక్కలు 60 సెంటీమీటర్ల పొడవు ఉంటాయి. పుష్పం కాండం 90 సెంటీమీటర్ల ఎత్తుకు చేరుకుంటుంది. ఇవి జనవరి, ఫిబ్రవరిలో దక్షిణ అర్ధగోళంలో పుష్పిస్తాయి.

ఇది కూడా చదవండి: ఉల్లిపాయతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసా..!

పెరుగుతున్న కాలంలో మొక్కలకు సమృద్ధిగా నీరు అవసరం. పూర్తి సూర్యకాంతిలో బాగా ఎండిపోయిన నేలలో నాటాలి. అవి మంచి కంటైనర్ ప్లాంట్‌లను తయావుతాయి. వాటిని ఇతర మొక్కలతో కూడా కలపవచ్చు. అవి బాగా పుష్పించవు. ఆకురాల్చేవి అయినప్పటికీ, వర్షాన్ని తట్టుకుంటాయి. ఇవి తక్కువ వ్యవధిలో తక్కువ ఉష్ణోగ్రతలను తట్టుకోగలవు.మొక్క పుష్పించనప్పుడు కూడా ముదురు, నిగనిగలాడే ఆకుపచ్చ ఆకులు ఆకర్షణీయంగా ఉంటాయి. సాధారణ రకాలు చాలా వరకు సతతహరితమైనవి, కానీ కొన్ని ఆకురాల్చేవి. సతత హరిత మొక్కలు ప్రతి సంవత్సరం కొన్ని పాత ఆకులను తొలగిస్తాయి. పెరుగుతున్న రెమ్మ నుండి కొత్త ఆకులు పెరుగుతాయి.పూల గుత్తులు నిటారుగా ఉండే కాండం మీద బాగా ఆకుల పైన ఉంటాయి. గంట ఆకారపు పువ్వులు, ప్రతి ఒక్కటి 6 భాగాలను కలిగి ఉంటుంది. ప్రతి గుండ్రని గొడుగులో 20 నుండి 100 పువ్వులు ఉంటాయి, ఇది వివిధ రకాలు., జాతులపై ఆధారపడి ఉంటుంది. మొగ్గలు విడవక మునుపు, పువ్వులు ఒక చిన్న కలువ పువ్వులా కనిపిస్తాయి, తరచుగా ప్రతి టెపాల్ మధ్యలో ముదురు రంగు చారలు ఉంటాయి (3 రేకులు, 3 సీపల్స్ అన్నీ ఒకేలా కనిపిస్తాయి). పువ్వుల రంగు లోతైన వైలెట్-నీలం నుండి లేత నీలం, అలాగే స్వచ్ఛమైన తెలుపు వరకు ఉంటుంది. ఇవి ప్రధానంగా వేసవిలో వికసిస్తాయి, అయితే మంచు లేని వాతావరణంలో అవి ఎక్కువ కాలం పాటు వికసిస్తాయి. పువ్వులు కూడా మంచి కట్ పూలను తయారు చేస్తాయి.

## చాకు పదును బావుండాలంటే..ఈ ఈజీ పద్ధతుల్ని ట్రై చేయండి.. !


అప్పుడప్పుడు వంటగదిలోని చాకులు పదును లేకుండా కూరగాయలు కోయడానికి విసిగిస్తూ ఉంటాయి. కొన్నప్పుడు ఉన్న పదును కొద్దిరోజుల్లోనే మొండిగా పదును లేకుండా తయారవుతుంది. ఇలాంటి కత్తుల్ని పక్కన పడేసి మళ్ళీ కొత్తవి కొనుక్కోవడమో లేక ఉన్నవాటికి పదును పెట్టించడమో ఇలా చేస్తూ ఉంటాం. పదును పెట్టడం అనే మాట అంత సులువైన పని కాదు. అస్తమానూ బజారుకు వెళ్ళి ఈ పని చేయాలంటే కాస్త విసుగ్గానే ఉంటుంది. ఈ సమస్యను దాటాలంటే చిన్న చిట్కాలున్నాయి.

**పదును పెట్టే రాయి..**

పదును పెట్టే రాయిని ఒక్కసారి కొనేసుకుంటే అది ఎప్పటికీ పనిచేస్తుంది. కత్తులు, చాకులు ఇలా వేటినైనా ఈజీగా పదును పెట్టచ్చు. మనీ సేవ్ చేయడమే కాదు. సమయం కూడా వృథా కాదు.

**నైఫ్ షార్పెనర్..**

ఎలక్ట్రిక్, మ్యాన్యువల్ కత్తి షార్పనర్లు సౌకర్యవంతంగా ఉంటాయి. మరీ ఎక్కువ పదును లేకుండా చూసుకుంటూ పదును పెట్టాలి.



చాకుల్ని పొడిగా ఉంచాలి..

తేమ తుప్పు పట్టేలా చేస్తుంది. కూరగాయలు కోయడం అయిపోయాకా కత్తుల్ని కాగితం, తువ్వాళ్లలో కట్టి ఆరనీయాలి.

**చాపింగ్ బోర్ట్..**

గాజు, గ్రానైట్ లేదా సిరామిక్ ప్లేట్లలో కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను కట్ చేయడం వల్ల చాకులు ఇట్టే పదును పోతాయి. ఈ పదును ఎక్కువ కాలం ఉండాలంటే చెక్క వస్తువు మీదనే కట్ చేసేలా చూడాలి.

**కట్టింగ్ టెక్నిక్..**

చాకు మీద ఒత్తిడి తగ్గించి సరైన కట్టింగ్ మెథడ్స్ పాటిస్తూ కట్ చేయడం వల్ల పదును తగ్గే అవకాశాలు తక్కువగా ఉంటాయి.డిష్వాష్ వద్దు..

డిష్వాష్ ఉపయోగించకుండానే చాకులు, కత్తెరలు వంటి వంటగది సామాన్లను శుభ్రం చేయడం మంచిది. లేదంటే ఈ రసాయనాలు పదును పోయేలా చేయవచ్చు.




## స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. సెన్సెక్స్ 1,500 పాయింట్లు జంప్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. అన్ని రంగాల్లో కొనుగోళ్లు కనిపించడంతో లాభపడ్డాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 78వేల మార్క్ ఎగువన ముగియగా.. నిఫ్టీ 24వేల పాయింట్లకు చేరువైంది. ఉదయం నష్టాల్లో మార్కెట్లు మొదలైనా.. ఆ తర్వాత కోలుకున్నాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లతో ర్యాలీ కొనసాగింది. క్రితం సెషన్ (77,044.29)తో పోలిస్తే సెన్సెక్స్ 76,968.02 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో ఈ క్రమంలో సెన్సెక్స్ 76,665.77 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి దూసుకెళ్లాయి. చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 1,508.91 పాయింట్లు పెరిగి.. 78,553.20 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 414.45 పాయింట్లు పెరిగి.. 23,851.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,340 షేర్లు లాభపడగా.. 1,468 షేర్లు పతనమయ్యాయి. టెలికాం, పీఎస్‌యూ, బ్యాంక్, ఆయిల్, గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ లాభాలను ఆర్జించాయి. విప్రో, హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టపోయాయి.

## వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి.. ఉద్యోగులు ఇకపై ఆఫీసుకు రావాల్సిందే..!




**న్యూఢిల్లీ-నవభూమి:** వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్ కు స్వస్తి పలకాలని నిర్ణయించింది. ఇకపై ఉద్యోగులంతా తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆదేశించింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ మనీ కంట్రోల్ నివేదించింది. కరోనా మహమ్మారి కారణంగా 2019లో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని కల్పించిన విషయం తెలిసిందే. ఇటీవలే మహమ్మారి తగ్గిపోవడంతో పలు సంస్థలు హైబ్రిడ్ పద్ధతిలో ఉద్యోగులను ఆఫీసులకు రప్పిస్తున్నాయి. ఇప్పుడు పూర్తిగా డబ్ల్యూఎఫ్‌హెచ్‌కు ముగింపు పలుకుతున్నాయి. ఈ క్రమంలో ఫ్లిప్‌కార్ట్ సైతం వర్క్‌ఫ్రమ్ హోమ్ పాలసీకి ముగింపు పలకాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదట సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ఆఫీసుకు రవాల్సిందిగా ఆదేశించింది. ఇప్పుడు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ కార్యాలయాలకు రావాల్సిందేనని స్పష్టం చేసింది. వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పని చేయాలని తెలిపింది.

## అధిక టారిఫ్‌లతో తీవ్ర పరిణామాలు తప్పవు..
### ట్రంప్ విధానాలపై ఫెడ్ చైర్మన్ ఆగ్రహం




**న్యూఢిల్లీ-నవభూమి:** రెండో సారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపిన విషయం తెలిసిందే. భారత్, చైనా సహా ప్రపంచ వ్యాప్తంగా 70కిపైగా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికా కంపెనీలు, పరిశ్రమలపై పెను ప్రభావం చూపుతోంది. దీంతో ట్రంప్ ఆర్థిక విధానాలపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే అమెరికాలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగిన కాలిఫోర్నియా.. ట్రంప్ యంత్రాంగంపై న్యాయపోరాటానికి దిగిన విషయం తెలిసిందే. తాజాగా సెంట్రల్ బ్యాంక్ ఫెడ్ చైర్మన్ జోరోమ్ పావెల్ సైతం ట్రంప్ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు.. ఊహించిన దానికంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. వీటి గురించి ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావట్లేదన్నారు. ట్రంప్ టారిఫ్ విధానాలతో అమెరికాలో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ (అమెరికా కేంద్ర బ్యాంకు)ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఏప్రిల్ 18న బ్యాంకులు బంద్..
### ఒక రోజు తర్వాత మళ్లీ సెలవు..




**న్యూఢిల్లీ-నవభూమి:** గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజుల్లో ఒకటి. యేసు క్రీస్తు శిలువపై త్యాగం చేసిన ఈ రోజును వారు ప్రార్థనలతో నిర్వహించుకుంటారు. అయితే ఈసారి గుడ్ ఫ్రైడే 2025 ఏప్రిల్ 18న శుక్రవారం రోజు వస్తుంది. దేశవ్యాప్తంగా ఈరోజు కొన్ని ప్రాంతాల్లో అధికారిక సెలవుగా గుర్తించబడినప్పటికీ, ఇతర ప్రాంతాల్లో మాత్రం సాధారణ పనిదినంగా ఉంటుంది. అయితే బ్యాంకుల విషయంలోనూ ఇదే రూల్ వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో బ్యాంకులు పూర్తిగా మూసివేయబడితే, మరికొన్ని రాష్ట్రాల్లో మాత్రం వాటి పని కొనసాగుతుంది.

**రాష్ట్రాల వారీగా సెలవు ఉంటుందా..**

ఈ క్రమంలో బ్యాంకు పనులు ఉన్న వారు మీరుండే ప్రాంతంలో గుడ్ ఫ్రైడే రోజు సెలవు ఉందా, లేదా అనే విషయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే లావాదేవీలు, చెక్కుల క్లియరెన్స్ వంటి ఇతర ఆర్థిక సేవలను నిర్వహించాలంటే తప్పనిసరిగా బ్యాంకు సెలవుల గురించి తెలుసుకోవాలి. ఈ క్రమంలో మనం రాష్ట్రాల వారీగా గుడ్ ఫ్రైడే సందర్భంగా బ్యాంకులు ఎక్కడెక్కడ పనిచేస్తాయి. ఎక్కడ పనిచేయవనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**బ్యాంకులు ఏప్రిల్ 18న మూసివేయబడతాయా..**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెలవుల జాబితా ప్రకారం, గుడ్ ఫ్రైడే 2025 (ఏప్రిల్ 18న) రోజున కొన్ని రాష్ట్రాల్లో బ్యాంకులు మూసివేయబడతాయి. అయితే దేశవ్యాప్తంగా ప్రభుత్వ సెలవుదినం కాదు, కొన్ని రాష్ట్రాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో ప్రధానంగా త్రిపుర, చండీగఢ్, అసోం, జైపూర్, జమ్మూ, సిమ్లా, శ్రీనగర్ ప్రాంతాలు మినహా దేశవ్యాప్తంగా సెలవు ఉంది. ఇక ఏప్రిల్ 19న మూడో శనివారం కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంకులు తెరిచి ఉంటాయి. కానీ ఆ తర్వాత ఏప్రిల్ 20న ఆదివారం మళ్లీ బ్యాంకులకు సెలవు ఉంటుంది.

**బ్యాంకింగ్ సేవలు**

అయితే బ్యాంకులు మూసివేయబడినప్పటికీ, వినియోగదారులు డిజిటల్ సేవలను ఉపయోగించుకోవచ్చు. చెల్లింపులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలను ఉపయోగించుకోవచ్చు.

# ఐటీ దిగ్గజం ఇన్ఫీకి బిగ్ షాక్..




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని దిగ్గజ ఐటీ కంపెనీలు వరుసగా చివరి త్రైమాసికం ఫలితాల్ని ప్రకటిస్తూ వస్తున్నాయి. ఇప్పటికే టీసీఎస్ తొలుత క్యూ4 ఫలితాల్ని ప్రకటించింది. తర్వాత విప్రో కూడా కిందటి రోజే ఫలితాల్ని వెల్లడించింది. ఇప్పుడు.. భారతదేశపు రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్, 2024-25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో నిరాశపరిచే ఫలితాలను ప్రకటించింది. సంస్థ నికర లాభం ఏడాది ప్రాతిపదికన దాదాపు 12 శాతం తగ్గి రూ. 7,033 కోట్లకు చేరుకుంది. విశ్లేషకుల అంచనాల్ని కూడా అందుకోలేకపోయింది. మునుపటి త్రైమాసికంతో పోలిస్తే (%ుశీు%) నికర లాభం 3.3 శాతం పెరిగినప్పటికీ, వార్షికంగా భారీగా తగ్గడం ఇన్వెస్టర్లను నిరాశకు గురి చేసింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ ఏప్రిల్ 17న రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ వివరాలను వెల్లడించింది.

**ఆదాయం, వృద్ధి..**

సంస్థ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 8 శాతం పెరిగి రూ. 40,925 కోట్లకు చేరుకుంది. స్థిర కరెన్సీ పరంగా చూస్తే, ఆదాయ వృద్ధి 4.8%గా ఉంది. అయితే, త్రైమాసిక ప్రాతిపదికన స్థిర కరెన్సీలో ఆదాయం 3.5% తగ్గింది.

ఇన్ఫోసిస్ రాబోయే ఆర్థిక సంవత్సరం 2025-26లో స్థిర కరెన్సీ రూపేణా 0-3 శాతం మధ్య ఆదాయ వృద్ధిని అంచనా వేసింది. ఇది చాలా తక్కువ అంచనాగా విశ్లేషకులు భావిస్తున్నారు. అంతకుముందు, జనవరిలో ఇన్ఫోసిస్ %ఖీ%25 ఆదాయ వృద్ధి అంచనాను 4.5-5%కి పెంచింది.

**ఇన్ఫోసిస్ డివిడెండ్..**

ఫలితాలతో పాటు, ఇన్ఫోసిస్ బోర్డు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఒక్కో షేరుకు రూ. 22 తుది డివిడెండ్‌ను సిఫార్సు చేసింది.

**అట్రిషన్ రేటు..**

మార్చి 31, 2025 నాటికి స్వచ్ఛందంగా ఉద్యోగం వదిలేసే వారి రేటు (%ాౌతీ్‌ఱశీఅ =ుఛవ%) 14.1 శాతానికి పెరిగింది. ఇది గత త్రైమాసికంలో 13.7 శాతంగా ఉంది. ఇదే పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఐటీ కంపెనీల్ని గత కొం తకాలంగా వేధిస్తున్న అతిపెద్ద సమస్య అట్రిషన్ రేటే.

**ఉద్యోగుల సంఖ్యలో స్వల్ప పెరుగుదల..**

మొత్తం ఉద్యోగుల సంఖ్య స్వల్పంగా 199 పెరిగి 3,23,578 కి చేరుకుంది. మొత్తంగా ఆర్థిక సంవత్సరంలో చూస్తే ఉద్యోగుల సంఖ్య 6,388 పెరిగారు. వరుసగా మూడో త్రైమాసికంలోనూ ఇన్ఫీలో ఉద్యోగుల సంఖ్య పెరిగినప్పటికీ.. ఈ త్రైమాసికంలో టీసీఎస్, విప్రో కంటే ఇందులోనే తక్కువగా పెరిగారు.

త్రైమాసికానికి కంపెనీ నిర్వహణ మార్జిన్ 21%గా ఉంది. ఇది ఏడాది ప్రాతిపదికన 0.9 శాతం పాయింట్లు పెరిగినప్పటికీ, త్రైమాసిక ప్రాతిపదికన 0.3 శాతం పాయింట్లు తగ్గింది.

మొత్తంగా, ఇన్ఫోసిస్ క్యూ4 ఫలితాలు నికర లాభంలో క్షీణత, తక్కువ వృద్ధి అంచనాలతో ఇన్వెస్టర్లను నిరాశపరిచాయి. డివిడెండ్ ప్రకటన, ఉద్యోగుల సంఖ్యలో కాస్త పెరుగుదల వంటి సానుకూల అంశాలు ఉన్నప్పటికీ, ప్రధానంగా లాభాల క్షీణత, భవిష్యత్తు వృద్ధిపై ఉన్న సందేహాలు మార్కెట్‌ను కలవరపెడుతున్నాయి. ఇప్పటికే టీసీఎస్ లాభాలు తగ్గినప్పటికీ.. అంతలా తగ్గలేదు. ఇక విప్రో మాత్రం అంచనాల్ని మించి రాణించిన సంగతి తెలిసిందే.

## ఫోన్‌పేలోనూ యూపీఐ కొత్త సేవలు..
### ఒకే దానిపై ఐదుగురు వాడొచ్చు.. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఎవరైనా!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇప్పటికే గూగుల్ పే అందిస్తున్న యూపీఐ సర్కిల్ ఫీచర్‌ను ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే కూడా అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా యూపీఐ ఖాతా ఉన్నవారు (ప్రైమరీ యూజర్) తమ కుటుంబ సభ్యులు లేదా విశ్వసనీయ వ్యక్తులను (సెకండరీ యూజర్) వారి యూపీఐ ఐడీ లేదా క్యూఆర్ కోడ్‌తో తమ సర్కిల్‌లో యాడ్ చేయవచ్చు. ఒక ప్రైమరీ యూజర్ గరిష్టంగా ఐదుగురు సెకండరీ యూజర్లను ఈ సర్కిల్‌లో చేర్చుకునే అవకాశం ఉంది. ఇలా చేయడం వల్ల సెకండరీ యూజర్లు ఎక్కడి నుంచైనా ప్రైమరీ యూజర్ బ్యాంక్ ఖాతా వివరాలు అవసరం లేకుండా సులువుగా చెల్లింపులు జరపవచ్చు. ఈ ఫీచర్ ముఖ్యంగా కుటుంబ సభ్యులు, ఆధారపడినవారు లేదా డిజిటల్ చెల్లింపులపై తక్కువ అవగాహన ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ ఒకటే బ్యాంక్ అకౌంట్ ఉంటే సరిపోతుంది. మిగతా వారికి అవసరం లేదన్నమాట. అయితే, సెకండరీ యూజర్ చేసే ప్రతి చెల్లింపు అభ్యర్థనను ప్రైమరీ యూజర్ సమీక్షించగలరు, ఖర్చులను ట్రాక్ చేయగలరు ఇంకా అవసరమైతే వారి యాక్సెస్‌ను తొలగించగలరు. అంటే, వినియోగంపై పూర్తి నియంత్రణ ప్రైమరీ యూజర్‌కు ఉంటుంది. ముందుగా మీ ఫోన్‌పే యాప్‌ను తెరవండి. హోమ్ స్క్రీన్‌లో కొంచెం కిందకు స్క్రోల్ చేస్తే Manage Payments విభాగంలో UPI Circle ఆప్షన్ కనిపిస్తుంది. దానిని ఎంచుకోండి.

తర్వాత Secondary Contactu ఆప్షన్ కింద Inviteపై క్లిక్ చేయండి. మీరు సెకండరీ యూజర్‌ను వారి యూపీఐ ఐడీని నమోదు చేయడం ద్వారా లేదా వారి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆహ్వానించవచ్చు. మీరు పంపిన ఆహ్వానాన్ని సెకండరీ యూజర్ వారి ఫోన్‌పే యాప్‌లో అంగీకరించాలి.

ఒకసారి సెకండరీ యూజర్ సర్కిల్‌లో చేరిన తర్వాత, వారు చెల్లింపులు చేసేటప్పుడు ప్రైమరీ యూజర్ ఖాతాను ఎంచుకుని లావాదేవీలు జరపవచ్చు. ఫోన్‌పే చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సోనికా చంద్రా మాట్లాడుతూ, "యూపీఐ సర్కిల్ అనేది డిజిటల్ చెల్లింపుల సౌలభ్యాన్ని తక్కువ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నవారికి, ఈ వ్యవస్థకు కొత్తగా వచ్చిన వారికి విస్తరించడానికి ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది కళాశాల విద్యార్థులకు ఖర్చులు అందించే తల్లిదండ్రులు, డిజిటల్ చెల్లింపుల గురించి భయపడే వృద్ధుల తరపున చెల్లింపులను ఆమోదించేవారు లేదా ఇంటి పనులను ఇతరులకు అప్పగించాలనుకునే బిజీ వ్యక్తులకు ఉపయోగపడుతుంది. యూపీఐ సర్కిల్‌ను ఫోన్‌పే యాప్‌లో చేర్చడం ద్వారా, డిజిటల్ చెల్లింపులను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే మా లక్ష్యానికి ఇది సరిగ్గా సరిపోతుంది" అని అన్నారు.

## నెల నెలా చేతికి రూ.1 లక్ష ఇస్తూనే.. ఆదాయ వృద్ధి..



**న్యూఢిల్లీ-నవభూమి:** కష్టపడి సంపాదించిన సొమ్ము తగ్గిపోకుండా చూసుకుంటేనే నెల నెలా స్థిరమైన రాబడి జనరేట్ చేయడం అనేది చాలా మంది ఇన్వెస్టర్లకు రిటైర్మెంట్‌లోకి మారడం అనేది క్లిష్టమైన ప్రశ్న. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా తమ పోర్ట్ ఫోలియో వృద్ధిని కొనసాగిస్తూనే దశాబ్దాల పాటు ఆదాయాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న వారిలో ఈ ఆందోళన ఎక్కువగా ఉంటుంది. జతిన్ బింద్రా అనే ఇన్వెస్టర్ వద్ద ప్రస్తుతం రూ.2.76 కోట్లు విలువైన మ్యూచువల్ ఫండ్ పోర్ట్ ఫోలియో ఉంది. ప్రస్తుతం XIRR రిటర్న్స్ 17 శాతంగా ఉన్నాయి. అయితే, తన ఫండ్ తగ్గిపోకుండానే నెల నెలా చేతికి రూ.1 లక్ష రావాలంటే ఏం చేయాలి అనే ప్రశ్న అడుగుతున్నారు. దాని గురించి తెలుసుకుందాం. ఈ ప్రశ్నకు ఫండ్స్ ఇండియా సీఈఓ గిరిరాజన్ మురుగన్ ఈటీ మ్యూచవల్ ఫండ్స్‌తో సమాధానమిచ్చారు. మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ స్టాటజిక్ అసెట్ అలొకేషన్, క్రమశిక్షణతో కూడిన పోర్ట్ ఫోలియో మేనేజ్మెంట్ ఎలాంటి ఉండాలో తెలిపారు. ప్రాణాళిక బద్ధమైన పెట్టుబడి పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పడేందుకు ఉపయోగపబడుతుందన్నారు. రిటైర్మెంట్ వంటి దీర్ఘకాలిక లక్ష్యాలను చేరుకునేందువకు ఇది ఎంతో అవసరమని తెలిపారు. పదవీ విరమణ తర్వాత రెగ్యులర్ ఆదాయం ఇచ్చే మార్గం లేకుంటే సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ అనేది మీకు స్థిరమైన నెలవారీ ఆదాయం అందించే వనరుగా ఉపయోగపడు తుందన్నారు. సరైన ప్లాన్ ద్వారా ఇన్వెస్ట్ చేస్తే నెల నెలా ఆదాయం రావడంతో పాటుగా మీ కార్పస్ పెరుగుతుందని తెలిపారు. 60 శాతం ఈక్విటీ ఎక్స్‌పోజర్ ఉన్న పోర్ట్ ఫోలియోకు 4-5 శాతం వార్షిక విత్ డ్రావల్ రేటు దీర్ఘకాలికంగా సాధ్యమేనని ఆయన తెలిపారు. అలాగే పెట్టుబడి పెరిగుతున్నప్పుడు మీరు నెల వారీగా ఉపసంహరించుకునే మొత్తాన్ని సైతం పెంచుకునేందుకు ఉపయోగపడుతుని సూచించారు. దీర్ఘకాలికంగా మంచి రాబడిని అందించే స్కీమ్స్ ఎంచుకోవాలి. స్వల్పకాలికంగా స్థిరాత్వాన్ని కలిగి ఉండాలి. ఈ రెండింటి కలయికలో పోర్ట్ ఫోలియోను నిర్మించుకోవాలన్నారు. అందుకోసం ఈక్విటీ, డెట్ ఫండ్లను ఎంచుకోవచ్చని సూచించారు. సాధారణ మార్కెట్ పరిస్థితుల్లో ఈక్విటీ పెట్టుబడుల నుంచి విత్ డ్రా చేసుకోవచ్చన్నారు. ఇక మార్కెట్లు స్వల్పకాలికంగా ఒడిదొడుకులకు లోనైనప్పుడు ఈక్వీటీ పెట్టుబడుల నుంచి సిస్టమాటిక్ విత్ డ్రావల్ ఆపేసి డెట్ పెట్టుబడుల నుంచి వెనక్కి తీసుకోవచ్చున్నారు. ఒకసారి మార్కెట్ పరిస్థితులు మెరుగుపడినప్పుడు మళ్లీ సాధారణ %ాఖౌ%కి మారిపోవచ్చని తెలిపారు. అయితే, మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది. తమ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ తీసుకునే సామర్థ్యం , మార్కెట్ పరిస్థితులు అన్నీ బేరీజు వేసుకుని పోర్ట్ ఫోలియోను నిర్మించుకోవాలి. మార్కెట్ నిపుణుల సలహాలు తీసుకోవాలి. లేదంటే నష్టపోయే ప్రమాదం అధికంగా ఉంటుంది.

## క్రెడిట్ స్కోరు చాలా తక్కువగా ఉందా?
### అయినా రూ. 3 లక్షల పర్సనల్ లోన్.. కష్టమేం కాదు!

**న్యూఢిల్లీ-నవభూమి:** డబ్బు అత్యవసరం వచ్చినప్పుడు వ్యక్తిగత రుణం ఒక ఊరటనిస్తుంది. వైద్య ఖర్చులు, పిల్లల చదువులు, ఇంటిని రెనోవేట్ చేసుకోవడం.. ఇలాంటి ఎన్నో అవసరాల కోసం ఇది మనకు అండగా నిలుస్తుంది. కానీ, మీ క్రెడిట్ స్కోర్ అంతంతమాత్రంగా ఉంటే మాత్రం, కనీసం రూ. 3 లక్షల వరకైనా రుణం పొందడం ఒక పెద్ద సవాలే. అయితే అలాగని నిరాశ చెందాల్సిన పనిలేదు! మీ క్రెడిట్ రిపోర్ట్‌లో కొన్ని ప్రతికూల సంకేతాలు ఉన్నా, కొన్ని తెలివైన మార్గాల ద్వారా మీరు కోరుకున్న ఆర్థిక సహాయం పొందవచ్చు. ప్రముఖ ఆర్థిక సంస్థలు సైతం, మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని, మీరు చూపించే విశ్వాసాన్ని బట్టి రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. అదెలాగో ఇప్పుడు చూద్దాం! సాధారణంగా, 750 లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీ ఆర్థిక చరిత్ర అద్భుతంగా ఉందని అర్థం. అప్పుడు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు మీకు ఎర్ర తివాచీ పరుస్తాయి. తక్కువ వడ్డీ రేట్లతో రుణాలు, క్రెడిట్ కార్డులు మీ సొంతమవుతాయి. టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్

**టర్మ్ ఇన్సూరెన్స్ - ఉచిత కోట్ పొందండి**

కొంతమంది రుణదాతలు 650-685 స్కోర్‌ను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. కానీ ఇక్కడ వడ్డీ రేట్లు కాస్త ఎక్కువగా ఉంటాయి. తిరిగి చెల్లించే నిబంధనలు కూడా కాస్త కఠినంగానే ఉంటాయి. ఇక 650 కంటే తక్కువ స్కోర్ ఉంటే.. మీ దరఖాస్తును చూడటానికి కూడా బ్యాంకులు జంకుతాయి.

**ఇలా లోన్ వస్తుంది..**

బజాజ్ ఫైనాన్స్, మణప్పురం ఫైనాన్స్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు.. మీ ఆదాయ స్థిరత్వాన్ని, మీరు పెట్టే బంగారం లేదా ఇతర ఆస్తుల విలువను చూసి రుణాలు ఇస్తాయి. మీ పాత క్రెడిట్ రికార్డును అంతగా పట్టించుకోవు. మీకున్న ఆస్తి, బంగారం వంటి విలువైన వస్తువులను బ్యాంకులో పెట్టి రుణం తీసుకోవచ్చు. ఇలా పూచీకత్తు ఇవ్వడం వల్ల మీ రిస్క్ తగ్గుతుంది, రుణం సులభంగా మంజూరవుతుంది. మంచి క్రెడిట్ హిస్టరీ ఉన్న వ్యక్తిని మీతో పాటు సహ-దరఖాస్తుదారుగా చేర్చండి. వారి మంచి రికార్డు మీ రుణానికి భరోసా ఇస్తుంది.

ఈ చిట్కాలతో..ఇంకా మీరు లోన్ యోగ్యతను పెంచుకునేందుకు.. మీ క్రెడిట్ రిపోర్ట్‌లో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దండి. మీ బిల్లులు, అప్పులు ఎప్పుడూ సమయానికి చెల్లించండి. ఇది మీ స్కోర్‌ను మెల్లగా అయినా కచ్చితంగా మెరుగుపరుస్తుంది. మీ క్రెడిట్ కార్డులను విచ్చలవిడిగా వాడకండి. మీ పరిమితిలో 30 శాతం కంటే తక్కువ వాడటానికి ప్రయత్నించండి. ఒకేసారి చాలా బ్యాంకులకు రుణం కోసం దరఖాస్తు చేస్తే మీరు నిధుల కోసం వెతుకుతున్నట్లుగా వారు భావిస్తారు. అప్పుడు లోన్ వచ్చే అవకాశాలు తగ్గిపోతాయి.

## పసిడి ప్రియులకు షాక్..
### పెరిగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ వ్యాప్తంగా ఎప్పటికీ డిమాండ్ ఉండే వస్తువు ఏదైనా ఉంది అంటే.. అది కచ్చితంగా బంగారమే అని చెప్పాలి. పెట్టుబడి పెట్టాలనుకునే వారు.. ఎక్కువగా బంగారం వైపే మొగ్గుతూ ఉంటారు. ఇక, ఆడవాళ్లకు బంగారానికి ఉన్న అవినాభావసంబంధం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆడాళ్ల దగ్గర ఎంత బంగారం ఉన్నా.. ఇంకా కావాలి అనుకుంటారే తప్ప వద్దు అనరు. ఇండియన్ కల్చర్‌లో ఓ భాగం అయిన బంగారం ధరలు గత కొద్దిరోజుల నుంచి తగ్గుతూ వచ్చాయి. పసిడి ప్రియులు హమ్మయ్య అనుకునే లోపే మరో సారి పెరిగాయి. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు బంగారం ధరలు కొద్దిగా పెరిగాయి.

**హైదరాబాద్‌లో బంగారం ధరలు ఇలా..**

నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 88,150 రూపాయలు..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 96,170 రూపాయలు.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 72,130 రూపాయలుగా ఉండింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 96,180 రూపాయలు.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 88,160 రూపాయలు..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 72,140 రూపాయలుగా ఉంది.

**వెండి ధరలు ఇలా..**

వెండి విషయానికి వస్తే.. హైదరాబాద్ నగరంలో ఒక గ్రాము వెండి ధర నిన్న 110 రూపాయలు ఉండింది. కేజీ వెండి ధర నిన్న 1,10,000 ఉండింది. ఈ రోజు వెండి ధర కూడా స్వల్పంగా పెరిగింది. ఒక గ్రాము వెండి ధరపై 10 పైసలు పెరిగి.. 110.10గా ఉంది. కేజీ వెండి పెరిగిన ధర చూసుకుంటే.. 100 రూపాయలుగా ఉంది. ఈ రోజు వెండి ధర 1,10,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. భవిష్యత్తులో బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## విమానయానంపై రూ.20 లక్షల కోట్ల పెట్టుబడి



**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే పదేళ్ల కాలంలో ఆసియా-పసిఫిక్, పశ్చిమా సియా ప్రాంతాల్లో మొత్తం 124 కోట్ల మంది ప్రయాణికుల రాకపోకలకు అవసరమైన వసతులు కల్పించేందుకు విమానయాన రంగంలోకి 24 వేల కోట్ల డాలర్ల (రూ.20.40 లక్షల కోట్లు) పెట్టుబడులు రానున్నట్టు ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ) అంచనా వేసింది. 68 కోట్ల మంది అదనపు ప్రయాణికుల సామర్థ్యం, 1.4 కోట్ల టన్నుల అదనపు కార్గో సామర్థ్యం జోడు కానున్నట్టు తాజా నివేదికలో తెలిపింది. 30 కీలక ప్రాంతీయ విమానాశ్రయాలపై ఏసీఐ సమగ్ర సర్వే నిర్వహించి ఈ నివేదిక రూపొందించింది. పదేళ్లలో చేసే ఈ భారీ పెట్టుబడి కేవలం కాంక్రీట్, రన్‌వేలకే పరిమితం కాదనిబీ సమగ్ర సామాజిక, ఆర్థికాభివృద్ధికి ఈ పెట్టుబడులు దోహదపడతాయని ఏసీఐ ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంత ప్రెసిడెంట్ ఎస్‌జీకే కిశోర్ అన్నారు. రాబోయే 5-10 సంవత్సరాల కాలంలో భారత్‌లో భారీ విమానయాన హబ్‌లు అభివృద్ధి చెందనున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం దేశీయ విమానయాన సంస్థల చేతిలో 1700 కొత్త విమానాలకు ఆర్డర్లున్నాయని ఆయన తెలిపారు. విమానయానంలో 10.5% వృద్ధి: వచ్చే ఏడాది నాటికి భారత్ విమాన ప్రయాణికుల సంఖ్యలో 10.5% వృద్ధితో పొరుగు దేశం చైనాను అధిగమించనున్నదని ఏసీఐ అంచనా వేసింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో భారత్ ఒకటిగా ఉంది.

## కేఫిన్‌టెక్ చేతికి సింగపూర్ కంపెనీ

**న్యూఢిల్లీ-నవభూమి:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే కేఫిన్ టెక్నాలజీస్ తన అంతర్జాతీయ ఫండ్ నిర్వహణ కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా సింగపూర్ కేంద్రంగా పని చేసే యాక్సెంట్ ఫండ్ సర్వీసెస్ పీటీఈ లిమిటెడ్ కంపెనీ ఈక్విటీలో 51 శాతం వాటాను 3.47 కోట్ల డాలర్లకు (సుమారు రూ.297.30 కోట్లు) కొనుగోలు చేసింది. మిగతా 49 శాతం వాటానూ వచ్చే ఐదేళ్లలో మూడు సమాన వాయిదా ల్లో కొనుగోలు చేస్తామని కేఫిన్ టెక్నాలజీస్ తెలిపింది. యాక్సెంట్ 18 దేశాల్లోని 260 అంతర్జాతీయ ప్రత్యామ్నాయ పెట్టుబడుల నిర్వహణ సంస్థలకు సేవలు అందిస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థలు వివిధ పెట్టుబడులకు సంబంధించి 576 ఫండ్స్ నిర్వహిస్తున్నట్టు పేర్కొంది.



## ఐస్‌క్రీంపై జీఎస్టీని తగ్గించండి : ఐఐసీఎమ్ఏ



**న్యూఢిల్లీ-నవభూమి:**ఐస్‌క్రీం.. ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఎండ, వాన, చలి.. ఇలా ఏ కాలమైనా సరే ఐస్‌క్రీం తినకమానరు. అయితే, ప్రస్తుతం దుకాణాలు లేదా పార్లర్ల ద్వారా విక్రయించే ఐస్ క్రీంపై జీఎస్టీ రేటు 18%గా ఉంది. ఈ నేపథ్యంలో ఐస్‌క్రీం కంపెనీలు జీఎస్టీ రేటును తగ్గించాలంటూ చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నాయి.
ఇందులో భాగంగా ఇండియన్ ఐస్‌క్రీం తయారీదారుల సంఘం ప్రతినిధులు ఇవాళ ఆర్థిక సేవల విభాగం కార్యదర్శిని కలిశారు. ఐఐసీఎమ్ఏ అధ్యక్షుడు సుధీర్ షా నేతృత్వంలోని బృందం ఢిల్లీలోని ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి నాగరాజును కలిసింది. ఈ మేరకు ఐస్‌క్రీంపై ఉన్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కోరింది. అంతకుముందు ఈనెల 15న ఈ బృందం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలిసింది. జీఎస్టీ తగ్గింపుపై నిర్మలమ్మకు పలు విజ్ఞప్తులు చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోను నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్టు కూడా చేశారు.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య.. పాము కాటుతో చనిపోయినట్లు డ్రామా



**లక్నో-నవభూమి:**ఒక మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. మృతదేహం వద్ద పామును ఉంచింది. అది కాటు వేయడంతో అతడు మరణించినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించింది. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో అసలు విషయం తెలియడంతో వారిద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్బర్‌పూర్ సాదత్ గ్రామానికి చెందిన అమిత్ మంచంపై నిద్రిస్తుండగా పాము కాటు వేసిందని అతడి భార్య రవిత మంగళవారం హడావుడి చేసింది.కాగా, స్థానికులు ఆ ఇంటికి చేరుకున్నారు. మంచంపై ఉన్న అమిత్ పక్కన పాము ఉండటాన్ని చూశారు. అచేతనంగా పడి ఉన్న అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అమిత్ అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పాము కాటు వల్ల అతడు చనిపోయినట్లు భావించారు. పోలీసులకు ఈ సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అమిత్ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించారు.మరోవైపు గొంతు నొక్కడం వల్ల అమిత్ చనిపోయాడని, పాము కాటు వల్ల కాదని పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తేలింది. పాము కాటు వేయడానికి ముందే అతడు మరణించడంతో విషం శరీరంలోకి వ్యాపించలేదని నిర్ధారణ అయ్యింది. దీంతో అమిత్ భార్య రవితపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ప్రియుడు అమర్జీత్‌తో ఏడాదిగా ఆమెకు సంబంధం ఉందని తెలుసుకున్నారు. వారిద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.కాగా, తమ సంబంధం గురించి అమిత్‌కు తెలిసి గొడవ చేస్తుండటంతో నిద్రిస్తున్న అతడ్ని గొంతు నొక్కి హత్య చేసినట్లు పోలీసులకు వారు తెలిపారు. పాములు పట్టే వ్యక్తికి వెయ్యి ఇచ్చి పామును కొనుగోలు చేసినట్లు చెప్పారు. అమిత్ మృతదేహం వద్ద పామును ఉంచి దాని కాటు వల్ల మరణించినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించినట్లు వెల్లడించారు. దీంతో రవిత, ఆమె ప్రియుడు అమర్జీత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.మరోవైపు ముస్కాన్, ఆమె ప్రియుడు సాహిల్ కలిసి భర్త సౌరభ్‌ను హత్య చేసి మృతదేహాన్ని డ్రమ్‌లో దాచిన మీరట్ తరహాలో అమిత్ మర్డర్ కూడా కలకలం రేపింది. దీంతో పోలీసులు మరింతగా దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రపతికి ఎలా ఆదేశాలిస్తారు? సుప్రీంకోర్టు వ్యాఖ్యలను తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి



**న్యూఢిల్లీ-నవభూమి:** రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్‌తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు.ఇవాళ ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి పదవి చాలా అత్యున్నతమైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్రపతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాదన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకోలేదన్నారు.డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహారాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉందన్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తున్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తించదు అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయవ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిందన్నారు.

## తనకు స్వాగతం పలకలేదని.. డాక్టర్ బదిలీకి మంత్రి ఆదేశం

**లక్నో-నవభూమి:**ఒక మంత్రి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాడు. దివ్యాంగుడైన డాక్టర్ రోగులను చూడటంలో బిజీగా ఉన్నాడు. అయితే ఆ డాక్టర్ తనకు స్వాగతం చెప్పకపోవడంపై ఆ మంత్రి ఆగ్రహించాడు. ఆయనను అటవీ ప్రాంతానికి బదిలీ చేయాలని ఆదేశించాడు. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లోని సోన్‌భద్ర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సాంఘిక సంక్షేమం, షెడ్యూల్డ్ కులాలు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంజీవ్ గోండ్, తన నియోజకవర్గం పరిధిలోని దిబుల్‌గంజ్‌లో ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం సందర్శించాడు. అక్కడ సోలార్ పవర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించాడు. మంత్రి మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు.కాగా, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవి సింగ్ తనకు స్వాగతం చెప్పకపోవడంపై మంత్రి సంజీవ్ గోండ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత అక్కడకు వచ్చిన దివ్యాంగుడైన ఆ డాక్టర్‌ను ఆయన నిలదీశాడు. మాస్క్ ఎందుకు ధరించావని ప్రశ్నించాడు. రోగికి వైద్యం చేస్తున్నానని ఆ డాక్టర్ చెప్పినా వినిపించుకోలేదు.మరోవైపు మంత్రి సంజీవ్ గోండ్ వెంటనే జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు ఫోన్ చేశాడు. 'ఇక్కడ ప్రధాన వ్యక్తి ఎవరు? మీరు అతడ్ని ఇక్కడ ఎందుకు ఉంచారు? మరెవరూ లేరా? అతడి ప్రవర్తన సరిగ్గా లేదు. ప్రజలను ఎలా కలవాలో తెలియదు. అతడ్ని బయటికి పంపండి. ఏదో అడవికి బదిలీ చేయండి. ఇలాంటి వారిని నా నియోజకవర్గంలో ఎందుకు ఉంచారు? అతడ్ని వేరే చోటికి పంపండి. ప్రజలతో ఎలా మాట్లాడాలో ఆ డాక్టర్‌కు తెలియదు. పేషెంట్లతోనూ ఇలాగే ప్రవర్తిస్తూ ఉండవచ్చు' అని అన్నాడు.కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ప్రతిపక్షాలైన ఎస్పీ, కాంగ్రెస్ నేతలు ఆ మంత్రి తీరును విమర్శించారు. సీఎం యోగి ప్రభుత్వంపై మండిపడ్డారు.

## తల్లిదండ్రులకు ఇష్టం లేకుండా పెళ్లి చేసుకున్న జంటలకు పోలీసు రక్షణ కల్పించలేం..: హైకోర్టు



**న్యూఢిల్లీ-నవభూమి:** తల్లిదండ్రులకు ఏమాత్రం ఇష్టం లేకుండా పెళ్లి చేసుకున్న జంటలకు పోలీసులు భద్రత కల్పించలేమంటూ అలహాబాద్ హైకోర్టు తేల్చి చెప్పింది. వారికి పెళ్లి ఇష్టం లేదని ఒకే కారణం చూపిస్తూ.. భద్రత కల్పించమనడం సరికాదని వ్యాఖ్యానించింది. ఒకవేళ తమ జీవితానికి, స్వేచ్ఛకు నిజంగా ముప్పు ఉంటే అప్పుడు భద్రత కల్పిస్తామని వివరించింది. అంతేకాకుండా ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట భద్రత కావాలంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. ఆ పిటిషన్‌ను కొట్టి వేస్తున్నట్లు వెల్లడించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శ్రేయ కేసర్వానీ ఓ అబ్బాయిని ప్రేమించింది. ఆ విషయం తెలిసిన తల్లిదండ్రులు అతడిని మర్చిపోవాలంటూ ఒత్తిడి తెచ్చారు. కానీ ఆమె మాత్రం మనసిచ్చిన వాడి కోసం ఇంట్లో నుంచి బయటకు వచ్చేసింది. తల్లిదండ్రులకు ఏమాత్రం ఇష్టం లేకపోయినా సరే అతడినే వివాహం చేసుకుంది. అయితే కోపంతో తన తల్లిదండ్రులు ఏమైనా చేసే అవకాశం ఉందని భావించిన ఆమె.. తమకు రక్షణ కల్పించడంతో పాటు వైవాహిక జీవితంలో ఇతరులు జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని శ్రేయ కేసర్వానీ, ఆమె భర్త ఇటీవలే అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు.ఆ ఒక్క కారణంతో భద్రత కల్పించలేం..
అయితే వీరి పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం షాకింగ్ కామెంట్లు చేసింది. శ్రేయ కేసర్వానీ, ఆమె భర్త వేసిన పిటిషన్ పరిశీలించిన తర్వాత ఈ జంటకు ఎలాంటి తీవ్రమైన ముప్పు పొంచి లేదని అర్థం అవుతోందని చెప్పింది. కేవలం తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నంత మాత్రాన.. వారికి పోలీసు భద్రత కల్పించాల్సిన అవరం లేదని పేర్కొంది. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇదే తరహా కేసులో తీర్పు ఇచ్చిందని గుర్తు చేసింది. దాన్ని ఆధారంగా చేసుకునే ఇప్పుడు తీర్పు ఇస్తున్నట్లు వివరించింది. తాజా పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. అలాగే ఈ కేసులో పిటిషనర్ల జీవితానికి, స్వేచ్ఛకు ప్రమాదం ఉందని చెప్పేందుకు ఒక్క కారణం కూడా లేదని వెల్లడించింది.

**నిజంగా ముప్పు ఉండే జంటలకే పోలీసు భద్రత**

అయితే నిజంగా ముప్పు ఉండే కేసుల్లో జంటలకు మాత్రం తాము కచ్చితంగా భద్రత కల్పిస్తామని అలహాబాద్ హైకోర్టు వివరించింది. కానీ అలాంటి ప్రమాదం లేనప్పుడు, ఇష్ట పడి పెళ్లి చేసుకున్న దంపతులు ఇద్దరూ ఒకరికొకరు అండగా నిలుస్తూ సమాజాన్ని ఎదుర్కోవాలని సూచించింది. వీరు వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది.

# కలిసి కూర్చుని మాట్లాడుకోండి..

## సీఎం విడాకుల కేసుపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:**నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విడాకుల కేసుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. భార్య పాయల్ అబ్దుల్లాతో విడాకులు కోరుతూ జమ్మూ కశ్మీర్ సీఎం అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 15న విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. ఒమర్ అబ్దుల్లా దంపతులిద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలని సూచించింది. తమ మధ్య ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని న్యాయస్థానం పేర్కొంది. 'ఈ కేసులో కౌన్సిలింగ్ ప్రక్రియ విఫలమైంది.. దంపతులకు మరో ఛాన్స్ ఇవ్వాలని భావిస్తున్నాం... తమ మధ్య విబేధాలకు కారణమైన అంశాలపై శాంతియుతంగా చర్చించుకోవాలి.. ఈ ప్రక్రియ మూడు వారాల్లోగా పూర్తి కావాలి" అని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. 'వివాహ వ్యవస్థ ఒక బంధమే కాదు, బాధ్యత కూడా. సంసారంలో సమస్యలు వచ్చినప్పుడు చర్చల ద్వారా పరిష్కారం ఉండాలనే అంశానికి ప్రాధాన్యత ఉంది.. వ్యక్తిగత జీవితం కంటే శాంతియుత ముగింపు అవసరం' అని న్యాయస్థానం అభిప్రాయపడింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల7కు వాయిదా వేసింది.ఫరూక్ అబ్దుల్లా తనయుడైన ఒమర్ అబ్దుల్లా.. జేడీయూ సీనియర్ నేత రామ్‌నాథ్ ఠాకూర్ కుమార్తె పాయల్‌కు 1994లో వివాహం జరిగింది. వీరికి జమీర్ అబ్దుల్లా, జహీర్ అబ్దుల్లా అనే ఇద్దరు అబ్బాయిలు ఉన్నాయి. అయితే, దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో 2009 నుంచి విడివిడిగా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో తనకు విడాకులు ఇప్పించాలని కోరుతూ ఒమర్ అబ్దుల్లా 2016లో కుటుంబ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కానీ, కోర్టు ఆయన విడాకుల పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ 2023లో ఆయన ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు.కానీ, అక్కడా ఒమర్‌కు నిరాశే తప్పలేదు. కింది కోర్టు తీర్పును ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. దీంతో గతేడాది ఆయన సుప్రీం కోర్టు గడపతొక్కారు. తాజాగా దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ దంపతులకు మరో అవకాశం కల్పించింది. సమస్యను కలిసి కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి సూచనలు చేసింది. కాగా, పదేళ్ల అనంతరం గతేడాది జమ్మూ కశ్మీర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి విజయం సాధించడంతో ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

## అన్న ఫస్ట్ నైట్ .. తమ్ముడిపై కేసు



**న్యూఢిల్లీ-నవభూమి:** చూడాలనుకున్న తమ్ముడు.. సన్ సైడ్ ఎక్కి ఏం చేశాడంటే? పెళ్లి అనేది ఒక పవిత్రమైన బంధం. మొదటి రాత్రి (శోభనం) నూతన దంపతులకు ఎంతో ప్రత్యేకమైనది. పెళ్లి అనేది ఒక పవిత్రమైన బంధం. మొదటి రాత్రి (శోభనం) నూతన దంపతులకు ఎంతో ప్రత్యేకమైనది. ఎన్నో ఆశలు, ఊహలతో ఆ గదిలోకి అడుగుపెడతారు. అయితే, ఓ ఘనుడు మాత్రం ఈ పవిత్రమైన క్షణాలను తన వికృత చేష్టతో భంగం కలిగించాడు. సొంత అన్న శోభనం గదిలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే దుర్బుద్ధితో దొంగలా చొరబడి ఏకంగా కెమెరా పెట్టి రికార్డ్ చేయబోయాడు. అతడు చేసిన పనికి అందరూ షాకయ్యారు. ఇంతకీ ఆ ఘనుడు ఏం చేశాడంటే... కొత్తగా పెళ్లయిన జంట కోసం కుటుంబ సభ్యులు శోభనం ఏర్పాటు చేశారు. కొంచెం భయంగా, కొంచెం ఆత్రుతగా నూతన దంపతులు గదిలోకి ప్రవేశించారు. అయితే, వారికి తమ గదిలో ఎవరో ఉన్నారనే అనుమానం కలిగింది. అనుమానంతో గది అంతా వెతకగా, సన్‌సైడ్ మీద ఒక వ్యక్తి దాక్కొని ఉండటం చూసి షాకయ్యారు. వెంటనే అతన్ని బయటకు రమ్మని గట్టిగా హెచ్చరించారు. వారి కేకలు విన్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని ఆ వ్యక్తిని పట్టుకున్నారు. లోపల ఏం చేస్తున్నావని నిలదీయగా, అతను చెప్పిన సమాధానం విని అందరూ అవాక్కయ్యారు. శోభనం రోజు ఏం జరుగుతుందో తనకు తెలియదని, అందుకే తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో నూతన జంట రాకముందే గదిలో దాక్కున్నానని చెప్పాడు. అంతేకాదు, గదిలో కెమెరా పెట్టి అటక మీద దాక్కొని అంతా రికార్డ్ చేయాలనుకున్నానని కూడా చెప్పాడు. అయితే, రికార్డ్ చేసేలోపే నూతన దంపతులు అతన్ని గుర్తించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఆ యువకుడిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఫస్ట్ నైట్ రూమ్‌లో దాక్కున్న వ్యక్తిని బయటకు లాగుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికే సోషల్ మీడియా పిచ్చి ఎక్కువైపోయిందని, ఇలాంటి దిక్కుమాలిన చేష్టలు హద్దులు దాటుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రూ.80 పార్కింగ్ ఫీజు వసూలు చేసినందుకు కస్టమర్‌కు

## రూ.12 వేలు చెల్లించనున్న షాపింగ్ మాల్.. రూల్స్ తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:**షాపింగ్ మాల్స్.. ప్రధాన నగరాలతో పాటుగా ఇప్పుడిప్పుడు పట్టణాలకు కూడా విస్తరిస్తున్నాయి. ఏ అవసరం పడినా.. సమస్తం అక్కడే దొరుకుతాయనే ఉద్దేశంతో అందరూ షాపింగ్ మాళ్లకు పరుగులు తీస్తుంటాం. అయితే షాపింగ్ మాల్స్‌కు సొంత వాహనాల్లో వెళ్లేవారికి పార్కింగ్ ఫీజుల రూపంలో ఊహించని షాక్‌లు తగులుతుంటాయి. పార్కింగ్ ఫీజుల పేరుతో ఛార్జీలు బాదుతుంటాయి షాపింగ్ మాల్స్. షాపింగ్ ఖర్చుతో పాటుగా పార్కింగ్ ఫీజుల రూపంలో అదనపు షాక్ ఇస్తుంటాయి. అయితే షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ ఫీజులు వసూలు చేయడంపై తమిళనాడులోని చెన్నై వినియోగదారుల కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అలా ఓ వినియోగదారుడి నుంచి పార్కింగ్ ఫీజు వసూలు చేసిన షాపింగ్ మాల్‌కు జరిమానా విధించింది. షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ ఫీజులు వసూలు చేయడం అన్యాయమైన వాణిజ్య పద్ధతి అని ఈ సందర్భంగా చెన్నై కంజ్యూమర్ కోర్టు అభిప్రాయపడింది.ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వి. అరుణ్ కుమార్ అనే వ్యక్తి షాపింగ్ కోసమని ఓ షాపింగ్ మాల్‌కు వెళ్లాడు. అయితే ద్విచక్ర వాహనం మీద షాపింగ్ మాల్‌కు వెళ్లిన అరుణ్ కుమార్.. తన వాహనాన్ని షాపింగ్ మాల్ పార్కింగ్ ఏరియాలో పార్క్ చేశారు. అయితే రెండు గంటలు వాహనాన్ని పార్క్ చేసినందుకు షాపింగ్ మాల్ సిబ్బంది అరుణ్ కుమార్ నుంచి 80 రూపాయలు వసూలు చేశారు. దీంతో అరుణ్ కుమార్ సదరు షాపింగ్ మాల్ యాజమాన్యంపై వినియోగదారుల కోర్టులో పిటిషన్ వేశారు. రూల్స్ ప్రకారం షాపింగ్ మాల్స్ ఉచిత పార్కింగ్‌ను అందించాలని పిటిషన్‌లో అరుణ్ కుమార్ వాదించారు. అయితే తమిళనాడు బిల్డింగ్ రూల్స్ 2019లో పార్కింగ్ ఉచితంగా అందించాలనే నిబంధన ఎక్కడా లేదని షాపింగ్ మాల్ యాజమాన్యం వాదించింది.ఇరు పక్షాల వాదనలు విన్న చెన్నై కంజ్యూమర్ కోర్టు.. షాపింగ్ మాల్ వాదనలను తోసిపుచ్చింది. షాపింగ్ మాల్‌లో పార్కింగ్ ఛార్జీలు వసూలు చేయడాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే వినియోగదారుడికి మానసిక క్షోభను కలిగించినందుకు.. పిటిషనర్ ఖర్చుల కోసం అరుణ్ కుమార్‌కు రూ.12 వేలు ఇవ్వాలని ఆదేశించింది.షాపింగ్ మాల్స్‌లో

**పార్కింగ్ ఉచితమా?**

షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ ఫీజులు ఉచితమా కాదా అనేది ఆ షాపింగ్ మాల్, దాని విధానాలు, ఆ ప్రాంతంలోని నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, చాలా షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తారు, కానీ, కొన్ని చోట్ల కొన్ని షరతులతో ఉచిత పార్కింగ్ అందుబాటులో ఉంటుంది. హైదరాబాద్ విషయానికి వస్తే హైదరాబాద్‌లోని షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ ఫీజులు పూర్తిగా ఉచితం కాదు, అయితే తెలంగాణ ప్రభుత్వం 2018లో జారీ చేసిన జీవో నంబర్ 63 ప్రకారం.. కొన్ని షరతులతో ఉచిత పార్కింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది. ఏదైనా షాపింగ్ మాల్ లేదా మల్టీప్లెక్స్‌లో మొదటి 30 నిమిషాల పాటు పార్కింగ్ పూర్తిగా ఉచితం. ఈ సమయంలో ఎలాంటి ఫీజు వసూలు చేయకూడదు. ఇక అరగంట దాటితే పార్కింగ్ ఫీజు వసూలు చేయవచ్చు.
పార్కింగ్ సమయం 30 నిమిషాల నుంచి గంట వరకూ ఉంటే పార్కింగ్ ఫీజు వసూలు చేయవచ్చు. అయితే మీరు షాపింగ్ మాల్, మల్టీప్లెక్స్‌లో ఏదైనా కొనుగోలు చేసిన బిల్లు చూపిస్తే, ఒక గంట పార్కింగ్ కూడా ఉచితం అవుతుంది. గంట కంటే ఎక్కువ సమయం వాహనాన్ని పార్కింగ్ చేసిన సందర్భంలో.. మీరు చూపించే బిల్లు లేదా మూవీ టికెట్ మొత్తం.. ఆ పార్కింగ్ ఫీజు కంటే ఎక్కువ ఉంటే, పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదనే నిబంధన ఉంది. ఉదాహరణకు మీరు 600 రూపాయలు పెట్టి మూవీ టికెట్ కొంటే.. పార్కింగ్ ఫీజు 30 అయితే, పార్కింగ్ ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది. పార్కింగ్ ఫీజులకు సంబంధించి ఈ నిబంధనలు 2018 నుంచి అమల్లో ఉన్నప్పటికీ.. కొన్ని మాల్స్ పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇలాంటి సందర్భాలలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇటీవల ఇలాంటి ఉత్తర్వులు జారీ చేసింది.

## గౌరీఖాన్ రెస్టారెంట్‌పై 'ఫేక్ పనీర్' ఆరోపణలు.. స్పందించిన టోరి యాజమాన్యం

**న్యూఢిల్లీ-నవభూమి:**షారుక్ ఖాన్ భార్య గౌరీఖాన్ అందరికీ పరిచితమే. తను ఓ మంచి ఇంటీరియర్ డిజైనర్. ఖరీదైన ఇళ్లు, ఆఫీసులు, రెస్టారెంట్లకు ఘనంగా డిజైనింగ్ చేస్తారు. ఇటీవలే గౌరీ ఖాన్ ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 'టోరి' పేరుతో ఓ రెస్టారెంట్‌ను ఓపెన్ చేశారు. ముంబైలోని అత్యంత ఖరీదైన ప్రాంతం బాంద్రాలో ఈ రెస్టారెంట్ ఉంది. ప్రస్తుతం ఈరెస్టారెంట్ వివాదంలో చిక్కుకుంది. ఆ హోటల్‌లో సర్వ్ చేస్తున్న పనీర్ ఒరిజినల్ కాదని.. అది ఫేక్ పనీర్ అంటూ ఓ యూట్యూబర్ ఆరోపించారు.
సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ , యూట్యూబర్ సార్థక్ సచ్‌దేవా తరచూ సెలబ్రిటీలకు చెందిన రెస్టారెంట్లకు వెళ్తుంటారు. అక్కడి ఫుడ్‌ని టేస్ట్ చేసి రివ్యూస్ ఇస్తుంటారు. ఇలా గౌరీ ఖాన్‌కు చెందిన టోరి రెస్టారెంట్‌కు వెళ్లాడు. అక్కడ ఫుడ్ ఆర్డర్ చేశాడు. అందులోని పనీర్ ముక్కను కాస్త పక్కకు తీసి టెస్ట్ చేశాడు. దానికి అయోడిన్ టింక్చర్ పరీక్ష చేశాడు. అయోడిన్ వేయగానే పనీర్ ముక్క రంగు నలుపు నీలం రంగులోకి మారిపోయింది. దీంతో అతను షాక్ అయ్యాడు. ఇది నకిలీకి సూచికం అంటూ పేర్కొన్నాడు. 'షారుక్ ఖాన్ రెస్టారెంట్‌లో వడ్డించే పనీర్ నకిలీదని తేలింది' అంటూ పేర్కొన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీంతో ఈ విషయం కాస్తా చర్చకు దారి తీసింది.అంతకుముందు సచ్‌దేవా.. పలువురు సెలబ్రిటీల రెస్టారెంట్లకు కూడా వెళ్లాడు. క్రికెటర్ విరాట్ కోహ్లీ వన్8 కమ్యూన్, శిల్పా శెట్టి బాస్టియన్, బాబీ డియోల్ సమ్‌ప్లేస్ ఎల్స్‌కు వెళ్లి.. అక్కడి ఫుడ్‌ను టేస్ట్ చేశాడు. ఆ మూడు రెస్టారెంట్లలో వడ్డించిన పనీర్‌కు ప్యూరిటీ టెస్ట్ కూడా చేశాడు. అయితే, గౌరీఖాన్ రెస్టారెంట్‌లో పనీర్ మాత్రం ప్యూరిటీ టెస్ట్‌లో ఫెయిల్ అయింది. దీంతో టోరిలో వడ్డించే పనీర్ నకిలీదని అతను పేర్కొన్నాడు.యూట్యూబర్ ఆరోపణలపై టోరి యాజమాన్యం స్పందించింది. ఈ మేరకు సచ్‌దేవా ఆరోపణలను తోసిపుచ్చింది. అయోడిన్ పరీక్ష స్టార్చ్ ఉనికిని ప్రతిబింబిస్తుంది తప్ప పనీర్ నాణ్యత ప్రామాణికతను కాదు అంటూ వివరణ ఇచ్చింది. వంటకంలో సోయా ఆధారిత పదార్థాలు ఉన్నందు వల్లే, అలాంటి రియాక్షన్ వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. అంతేతప్ప, అది నకిలీదికాదని స్పష్టతనిచ్చింది. తమ పనీర్ చాలా స్వచ్ఛమైందనీ, టోరీలో వడ్డించే పదార్థాలన్నీ నాణ్యంగా, ఆరోగ్యంగా ఉంటాయని హామీ ఇచ్చింది. నకిలీ పనీర్ వడ్డిస్తున్నారనే వార్త విని ఆశ్చర్యపోయినట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.ముంబైలోని అత్యంత ఖరీదైన ప్రాంతం.. బాంద్రాలో గౌరీఖాన్ టోరి రెస్టారెంట్ ఉంది. నాలుగున్నర వేల చదరపు అడుగుల సువిశాల ఆవరణలో ఒకేసారి ఎనభై మంది కూర్చునేలా దీన్ని రూపొందించారు. రెస్టారెంట్ ఆవరణను తన స్వహస్తాలతో డిజైన్ చేశారు గౌరీ ఖాన్. మారియట్ లాంటి పేరున్న హోటల్స్‌లో పనిచేసిన స్టీఫెన్ చీఫ్ చెఫ్‌గా వ్యవహరిస్తున్నారు. భారతీయ, పాశ్చాత్య రుచుల మేళవింపుతో వంటకాలు ఇందులో వడ్డిస్తున్నారు. ధరలు కూడా ఆ స్థాయిలోనే ఉంటాయని టాక్. సాయంత్రం ఏడు గంటల నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఈ రెస్టారెంట్ నడుస్తుంది.

# వయసు దాచిన 'వాంఛ': సంచలన నివేదిక



:**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో పెరుగుతున్న అత్యాలిచార ఘటనలు సభ్య సమాజాన్ని నివ్వెరపోయేలా చేస్తున్నాయి. ఈ రాష్ట్రం ఆ రాష్ట్రం అని కాదు.. దాదాపు దేశవ్యాప్తంగా వయసుతో సంబంధం లేకుండా.. చిన్నారులు, మహిళలపై దారుణాలు జరుగుతున్నాయి. ఇక. పురుషుల విషయానికి వస్తే.. 70-90 ఏళ్ల వాళ్లు కూడా.. ఈ ఘటనల్లో నిందితులుగా తేలుతున్నారు. జైళ్ల పాలవుతున్నారు. మరి ఇలా ఎందుకు జరుగుతోంది? కారణాలు ఏంటి? అనేది ఆసక్తిగా మారింది. దీనిపై ఢిల్లీకి చెందిన ఓ సర్వే సంస్థ గత ఆరుమాసాలుగా దేశవ్యాప్తంగా సర్వే చేసింది. దీనిలో కొన్ని సంచ లన విషయాలు వెలుగు చూశాయి. తీసుకునే ఆహారంలో పెరుగుతున్న రసాయన పదార్థాలు వాంఛలను పేట్రేగేలా చేస్తున్నాయన్నది ప్రధాన అంశం. అయితే.. ఇది అందరిలోనూ కనిపించాలి కదా? అనే ప్రశ్న వస్తుంది. కానీ, దాదాపు కొన్నాళ్లుగా కోరికలను అణిచిపెట్టుకున్న వారిలో ఈ రసాయనాల ప్రభావం ఎక్కువగా ఉంటోందని తెలిపింది. ముఖ్యంగా షుగర్ వ్యాధిలేని పురుషులు.. మహిళల్లోనూ రసాయనాల ప్రభావం ఎక్కువగా ఉంటోందని తెలిపింది. ఢిల్లీలో కొన్నాళ్ల కిందట.. జరిగి ఓ ఘటనను ప్రస్తావిస్తూ.. దీనిలో బాధితులైన ఇద్దరు యువకుల వ్యవహారాన్ని ప్రస్తావించడం గమనార్హం. 50-60 ఏళ్ల మధ్య వయసున్న ఓ మహిళ.. ఇద్దరు యువకులను నిర్బంధించిన తీరు అప్పట్లో సంచలనం రేపింది. దీని కి కారణం.. రసాయనాలేనన్నది సర్వే సారాంశం. ఇక, చిన్నారులపై లైంగిక దాడులు పెరిగిపోవడానికి.. వయసు ద్వారా వచ్చిన అసహజ లైంగిక కోరికలే నన్నది సర్వే చెబుతున్న మాట.
అయితే.. దీనిని నిలువరించేందుకు రసాయనాలు తక్కువగా ఉండే.. సహజసిద్ధమైన పదార్థాలను తీసుకోవాలని.. మసాలా దినుసుల వాడకాలను తగ్గించాలని.. పిజ్జాలు బర్గర్ల వినియోగాన్ని తగ్గించాలని సూచించింది. దీనిని త్వరలోనే విడుదల చేయనుంది.



# మళ్లీ పవన్ కళ్యాణ్‌కి అనారోగ్యం.. చేతికి సెలైన్ డ్రిప్ చూసి ఆందోళనలో ఫ్యాన్స్



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంత ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సినిమాల్లోనే కాకుండా రాజకీయాలలోను పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగాను పవన్ కళ్యాణ్ అందరి మన్ననలు చూరగొంటున్నారు. అయితే రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ తన ఆరోగ్యాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉన్న పవన్ ఇలా అడుగడుగునా అనారోగ్యానికి గురి కావడం జన సైనికులు, అభిమానులు ఏ మాత్రం జీర్ణించుకోలేక పోతున్నారు. ఇటీవల ఏపీ కేబినెట్ మీటింగ్ ఉదయం పదకొండు గంటలకు స్టార్ట్ కావాల్సి ఉండగా పవన్ ఉదయం పదిన్నరకే చేరుకున్నారు.మీటింగ్ సమయంలో పవన్ తీవ్ర జ్వరంతో ఇబ్బంది పడ్డారు. అయితే ఓపిక లేని పవన్ తన క్యాంప్ ఆఫీసుకు తిరిగి వెళ్లిపోవాలని లిఫ్ట్ వద్దకు వెళ్లారు. లిఫ్ట్ డోర్స్ ఓపెన్ అయ్యే సమయం వరకు కూడా వేయిట్ చేయలేక కాసేపు అక్కడే ఉన్న కుర్చీలో కూర్చున్నారట. ఎందుకు పవన్ ఇలా తరచు అనారోగ్యానికి గురవుతున్నారు అనే చర్చ నడుస్తుంది. ఆయనకు స్పాండిలైటిస్ సమస్య కూడా ఉందని, దీనితో చాలా కాలంగా బాధపడుతున్నారట. ఆయన రాజకీయాల్లోకి రాక ముందు సినిమాల్లో ఉన్నప్పటి నుంచే పవన్ కు ఈ సమస్య ఉందని, రాజకీయాల్లోకి వచ్చాక క్షణం తీరిక లేకుండా పవన్ పర్యటిస్తున్న కారణంగా ఆయన అనారోగ్యం బారిన పడుతున్నారని అంటున్నారు.

# బంపరాఫర్ కొట్టేసిన మిల్కీ బ్యూటీ



మిల్కీ బ్యూటీ తమన్నా అందం, తన టాలెంట్ గురించి కొత్తగా చెప్పుకోనక్కర్లేదు. సౌత్ లోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన తమన్నా భాటియా గత కొంత కాలంగా చెప్పుకోదగ్గ సినిమాలేమీ చేయలేదు. తన డ్యాన్సులతో ఎంతో ఫేమస్ అయిన తమన్నా, కొన్ని స్పెషల్ సాంగ్స్ లో కాలు కదిపి అందరినీ అలరిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా తమన్నా విజయ్ వర్మతో లవ్‌లో ఉందని, రీసెంట్ గానే వారి లవ్ బ్రేకప్ అయిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు తమన్నాకు లక్ కలిసొస్తుందని సోషల్ మీడియాలో వార్తలొస్తున్నాయి. దానికి కారణం నో ఎంట్రీ2 లాంటి పెద్ద ప్రాజెక్టులో తమన్నా హీరోయిన్ గా సంతకం చేయడమే. అలాంటి ప్రిస్టీజియస్ ప్రాజెక్టులో భాగం కావడం తమన్నా అదృష్టమే అంటున్నారు. తమన్నా కెరీర్ ఫినిష్ అయిపోయిందని, ఇక ఆమెకు స్పెషల్ సాంగ్ లో ఆఫర్లు తప్పించి ఇంకేం రావని అందరూ అనుకున్నారు. అలాంటి స్థాయి నుంచి ప్రామిసింగ్ ప్రాజెక్టుల్లో ఆఫర్లు అందుకునే స్థాయికి చేరుకుంది తమన్నా ఇప్పుడు. తమన్నా నటించిన ఆజ్ కీ రాత్, కావాలయ్యా సాంగ్స్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవడంతో తమన్నా టాలెంట్ గురించి అందరికీ తెలిసింది. దాంతో పాటూ తమన్నా నుంచి గతేడాది వచ్చిన తమిళ సినిమా అరణ్మనై కూడా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇక తమన్నా తాజా చిత్రం ఓదెల2 పై కూడా మంచి అంచనాలున్నాయి. ఈ సినిమాలో తమన్నా పెర్ఫార్మెన్స్ గురించి అందరూ చాలా గొప్పగా చెప్తున్నారు. ఓదెల2 తర్వాత తమన్నాకు మంచి అవకాశాలొస్తాయని అందరూ ముందు నుంచి చెప్తూనే ఉన్నారు. దానికి తోడు తమన్నా తన అప్పియరెన్స్ తో ఎప్పుడూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గానే నిలుస్తూ ఉంటుంది. ఇక నో ఎంట్రీ విషయానికొస్తే ఈ సినిమాలో నో ఎంట్రీ మూవీ లో ఉన్నట్టు అనిల్ కపూర్, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్ క్యాస్టింగ్ లేకపోయినా ఈ సినిమా కూడా ఓ గొప్ప ప్రాజెక్టు అవుతుందని అందరూ భావిస్తున్నారు. తమన్నా సెలెక్ట్ చేసుకుంటున్న ప్రాజెక్టులు ప్రామిసింగ్‌గా ఉండటంతో ఫ్యాన్స్ ఆ సినిమాల కోసం వెయిట్ చేస్తూ, ఆమె మళ్లీ వరుస సినిమాలు చేస్తున్నందుకు

# లైమ్ లైట్‌లో ఉండలేకపోయా!



బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి. సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది. తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది. అలా చెప్పుకోవడం అసలు నచ్చదు దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.




# ఓటీటీలోకి వచ్చేసిన వరలక్ష్మి శరత్ కుమార్ 'శివంగి'

తమిళ నటి వరలక్ష్మి శరత్ కుమార్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. హన్‌మాన్, మ్యాక్స్ చిత్రాలతో ఇటీవల సూపర్‌హిట్లు అందుకున్న ఈ భామ.. మార్చి 7న 'శివంగి' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే థియేటర్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ విషయాన్ని ఆహా ఎక్స్ వేదికగా ప్రకటించింది. ప్రస్తుతం తెలుగు వెర్షన్ మాత్రమే అందుబాటులో రాగా.. రేపటినుంచి తమిళం వెర్షన్ కూడా అందుబాటులోకి రాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాన్ని ఫస్ట్‌కాపీ మూవీస్ పతాకంపై నరేష్ బాబు పి నిర్మించారు. ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ముఖ్య పాత్రలు పోషించారు.సినిమా కథ విషయానికి వస్తే.. సత్యభామ (ఆనంది) ఒకరిని ప్రేమించి, మరొకరిని వివాహం చేసుకుంటుంది. అయితే, పెళ్లైన మొదటి రాత్రే ఆమె భర్త యాక్సిడెంట్‌తో మంచాన పడుతాడు. అదే సమయంలో ఆమె అత్త మాటలతో ఆమెను వేధిస్తుంది. ఇంకోవైపు, ఆర్థిక సమస్యలు ఆమెను వెంటాడుతాయి. ఈ పరిస్థితుల్లో ఆమె మాజీ ప్రియుడు మళ్లీ ఆమె జీవితంలోకి ప్రవేశిస్తాడు. ఇన్ని సమస్యలతో సతమతమవుతున్న సత్యభామకు, తన తల్లిదండ్రులు వరదల్లో చిక్కుకున్నారనే మరో వార్త కూడా తెలుస్తుంది.

# మెగాస్టార్ చిరంజీవిని కలిసిన దర్శకుడు ఎన్ శంకర్ కొడుకు



విప్లవ చిత్రాల దర్శకుడు ఎన్ శంకర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. శ్రీరాములయ్య ఎన్‌కౌంటర్, భద్రాచలం జయం మనదేరా, జై బోలో తెలంగాణ వంటి సంచలన చిత్రాలు తెరకెక్కించి తెలంగాణ ప్రజలలో చోటు సంపాదించుకున్నాడు. కొన్నిరోజులుగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఈయన.. ప్రస్తుతం మూడు హిస్టారికల్ వెబ్ సిరీస్‌లు తెరకెక్కించే పనిలో ఉన్నాడు. అయితే శంకర్ బాటలో అతడి తనయుడు కూడా మెగాఫోన్ పట్టబోతున్నాడు. తన దర్శకత్వ ప్రతిభను నిరుపించేందుకు శంకర్ కుమారుడు దినేష్ మహీంద్ర ఓ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ క్రమంలోనే ఆయన తాజాగా అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి కలిసి ఆశీస్సులు తీసుకున్నాడు.ఈ సందర్భంగా చిరంజీవి, దినేష్‌ను అభినందిస్తూ, చిన్న వయసులో అద్భుతమైన కథతో సినీ రంగంలోకి అడుగుపెడుతున్నందుకు ప్రశంసించారు. అనంతరం సినిమా బడ్జెట్, హీరో-హీరోయిన్ పాత్రల గురించి కూడా చిరంజీవి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఇక తన తొలి సినిమాకు చిరంజీవి ఆశీస్సులు కావాలని కోరగా.. మెగాస్టార్ స్పందిస్తూ.. కచ్చితంగా నీ సినిమా చూస్తాను. నీలాంటి యువ దర్శకులను సినీ రంగంలో ఎంకరేజ్ చేయడం నా బాధ్యత," అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సినీ రంగంలో ఎన్. శంకర్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఆయనను మించి దినేష్ గొప్ప దర్శకుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ, భుజం తట్టి మెగాస్టార్ అభినందించినట్లు దినేష్ వెల్లడించారు.

# దిశా ట్రెడిషనల్ అండ్ బోల్డ్

ఒకే లుక్కులో రెండు వెర్షన్లు చూపించడం ఎలానో ఇదిగో ఇక్కడ దిశా పటానీని అడగాలి. ఓవైపు ట్రెడిషనల్ గా కనిపిస్తూనే, మరోవైపు టూమచ్ గ్లామ్ ని ఎలివేట్ చేసింది ఈ బ్యూటీ. తళతళా మెరుస్తున్న ఈ డిజైనర్ చీరలో దిశా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఆరెంజ్ అండ్ గోల్డ్ మిరుమిట్ల కాంతులతో చీరందం మతులు చెడగొడుతోంది. దిశా టోన్డ్ బాడీ కి సరిపోయే అందమైన డిజైనర్ లుక్కు ఇది. సీకే బ్యూటీగా దిశా అందాలను ఆరబోసింది. అందుకు భిన్నంగా ఇప్పుడు ట్రెడిషనల్ అవతార్ లోను గుబులు రేపుతోంది. ఇలాంటి విలక్షణత, అందం మత్తు తనకు మాత్రమే సొంతం అని నిరూపిస్తోంది. తారక్ వల్లే నా పని సులువైంది దిశా సినీ కెరీర్ కంటే ఇటీవల డేటింగ్ జీవితం హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఈ భామ టైగర్ ష్రాఫ్ నుంచి బ్రేకప్ అయ్యాక ఫిట్నెస్ ట్రైనర్ అలెగ్జాండర్ అలెక్స్ ఇలిక్ తో డేటింగ్ చేస్తోందని కథనాలొచ్చాయి. ఇటీవల స్టైలిస్ట్ మోహిత్ రాయ్ పుట్టినరోజు వేడుకలో కూడా ఈ జంట కలిసి కనిపించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. దిశా పటాని చివరిసారిగా కంగువాలో కనిపించింది. ఈ సినిమాతోనే తమిళంలో ఆరంగేట్రం చేసింది. కానీ తొలి ప్రయత్నం డిజాస్టరైంది. తదుపరి బాలీవుడ్లో వరుస చిత్రాలతో ఈ బ్యూటీ బిజీ కానుంది.



# 'దసరా' విలన్‌పై మలయాళ నటి విన్సీ ఫిర్యాదు



ఓ సినిమా సెట్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని మలయాళ నటి విన్సీ సోనీ అలోషియస్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె సదరు నటుడిపై చిత్ర పరిశ్రమకు ఫిర్యాదు చేసింది. 'సూత్రవాక్యం' సినిమా సెట్‌లో నటుడు షైన్ టామ్ చాకో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపించింది. ఈ మేరకు కేరళ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మలయాళ చిత్ర పరిశ్రమకు ఫిర్యాదు చేసింది.కాగా, 2019 లో విన్సీ సోనీ మళయాల ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'రేఖ' అనే మూవీతో కేరళ రాష్ట్ర ఉత్తమ నటి అవార్డును కూడా సొంతం చేసుకుంది. ఆమె నటించిన 'జనగణన' చిత్రం అభిమానుల నుంచి మంచి ఆదరణ పొందింది. అయితే ఓ సినిమా సెట్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆమె బుధవారం సంచలన ఆరోపణలు చేసింది. డ్రగ్స్ తీసుకొని వచ్చి తనతో అనుచితంగా ప్రవర్తించాడని పేర్కొంది. ఆ మూవీ షూటింగ్ జరిగినన్ని రోజులూ తాను ఎన్నో ఇబ్బందులు అనుభవించినట్టు తెలిపింది. ఓ సారి అయితే తన ముందే దుస్తులు మార్చుకోవాలని ఇబ్బందిపెట్టాడని కూడా తెలియజేసింది.సినిమా ఇండస్ట్రీలో చాలా మంది ఫిమేల్ ఆర్టిస్టులు వేధింపులకు గురౌతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

ఇప్పటికి కూడా చాలా మంది డ్రగ్స్ తీసుకుని మహిళలతో నీచంగా ప్రవర్తిస్తున్నారని చెప్పుకొచ్చింది. తనకు ఎదురైన వేధింపుల ఘటన అందరికి తెలిసిన కూడా దీనిపై ఎవరూ మాట్లాడలేదని విన్సీ సోనీ అలోషియస్ ఎమోషనల్ అయ్యింది. ఆ ఘటన తర్వాత డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో కలిసి నటించకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పింది. నేను తీసుకున్న నిర్ణయం వలన భవిష్యత్‌లో సినిమా అవకాశాలు రాకపోవచ్చని.. అయిన ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పదలచుకున్నాను అని పేర్కొంది విన్సీ. అయితే తనను వేధించిన ఆ హీరో ఎవరు అనేది మాత్రం ఆమె నిన్న రివీల్ చేయలేదు. తాజాగా పోలీసులకు చేసిన ఫిర్యాదులో మాత్రం నటుడి పేరును షైన్ టామ్ చాకోగా పేర్కొంది.

షైన్ టామ్ చాకో.. నాని నటించిన 'దసరా' చిత్రంతో తెలుగులోకి అడుగుపెట్టాడు. ఈ మూవీలో విలన్‌పాత్ర పోషించాడు. ఆ తర్వాత నాగశౌర్య 'రంగబలి', 'దేవర', 'డాకు మహారాజ్', 'రాబిన్ హుడ్' తదితర చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. అద్భుతమైన అవకాశాలు వస్తున్న తరుణంలో నటి ఆరోపణలతో అతడు చిక్కుల్లో పడ్డాడు.

# 'ఫూలే' సినిమా వివాదం.. సెన్సార్ బోర్డ్‌పై నిప్పులు



బాలీవుడ్ నుంచి వస్తున్న 'ఫూలే' సినిమాపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదల కావాల్సి ఉండగా.. బ్రాహ్మణ సమాజంలోని కొందరు వ్యక్తులు ఈ సినిమాలో తమ సమాజాన్ని తప్పుగా చూపిస్తున్నారని ఆరోపించడంతో సీబీఎఫ్‌సీ పలు సవరణలు చేయాలని ఆదేశించింది. 'మాంగ్', 'మహర్', 'పేష్వాయి' వంటి పదాలను తొలగించాలని, '3000 సంవత్సరాల గులామీ' అనే డైలాగ్‌ను 'కొన్ని సంవత్సరాల గులామీ'గా మార్చాలని ఆదేశించింది. అయితే దీనికి దర్శకుడు అంగీకరించకపోవడంతో ఈ సినిమా విడుదలను ఆపాలని బ్రాహ్మణ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సెన్సార్ బోర్డు కూడా సినిమా విడుదల కావాలంటే కుల సంబంధిత పదాలను తొలగించాలని చెప్పింది. దీంతో ఈ వివాదం ప్రస్తుతం నడుస్తునే ఉంది. అయితే ఈ వివాదం తాజాగా బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ స్పందిస్తూ.. సెన్సార్ బోర్డ్‌పై నిప్పులు చెరిగాడు.అనురాగ్ కశ్యప్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలలో ఈ మూవీ వివాదంపై స్పందిస్తూ.. నా జీవితంలో మొదటి నాటకం మహాత్మా జ్యోతి రావు ఫూలే, సావిత్రి బాయి ఫూలేలపైనే చేశాను. ఈ దేశంలో కులవాదం లేకపోతే వారిద్దరూ ఎందుకు పోరాడాల్సి వచ్చింది? ఇప్పుడున్న బ్రాహ్మణులు సిగ్గుపడు తున్నారా లేదా సిగ్గుతో చచ్చిపోతున్నారా లేదా మనం చూడలేని వేరే బ్రాహ్మణుడు భారతదేశంలో నివసిస్తున్నాడా దయచేసి ఎవరైనా వివరించండి - ఇక్కడ నిజమైన మూరు?డు ఎవరని పోస్ట్ పెట్టాడు.

# అభిషేక్ నాయర్, దిలీప్‌పై వేటు..?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత క్రికెట్ నియంత్రణ మండలి షాకింగ్ నిర్ణయం తీసుకున్నది. అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను తప్పించింది. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇద్దరిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ 1-3 తేడాతో ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించిన అభిషేక్ నాయర్‌కు ఉద్వాసన పలకాలని బోర్డు నిర్ణయించినట్లు జాతీయ మీడియా నివేదిక పేర్కొన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు బీసీసీఐ అధికారికంగా స్పందించలేదు. ఎనిమిది నెలల కిందట గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో అభిషేక్ నాయర్‌ను అసిస్టెంట్ కోచ్‌గా బీసీసీఐ నియమించింది. తాజాగా నాయంను అసిస్టెంట్ కోచ్ బాధ్యతల నుంచి తప్పిం చింది. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్‌తో పాటు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌లను సైతం తొలగించినట్లు తెలుస్తున్నది.రాహుల్ తర్వాత.. 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగిసిన తర్వాత బీసీసీఐ గంభీర్‌ను హెడ్‌కోచ్‌గా నయమించింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు గంభీర్ మెంటార్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఆ జట్టులో పని చేసిన అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డోస్చాట్‌ను గంభీర్ సపోర్టింగ్ స్టాఫ్‌గా తీసుకున్నాడు. మోర్నే మోర్కెల్ లక్నో సూపర్ జెయింట్స్‌లో గంభీర్‌తో కలిసి పనిచేశాడు. ద్రవిడ్ పదవీకాలం నుంచి దిలీప్ ఫీల్డింగ్ కోచ్‌గా పని చేశాడు. అయితే, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం తర్వాత అభిషేక్ పనితీరుపై ప్రశ్నలు తలెత్తాయి. ఈ క్రమంలో బీసీసీఐ టీమిండియా ఏ కోచ్ సితాన్షు కొటక్‌ను బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. ఆ తర్వాత టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని గెలి చింది. ఆ సమయంలోనూ అభిషేక్, ర్యాన్ టెన్, మోర్కెల్, దిలీప్ కూడా జట్టు సిబ్బందిగా కొనసాగారు.

# ఐపీఎల్‌లో హైదరాబాదీ ఫిక్సింగ్ కలకలం!..



**హైదరాబాద్-నవభూమి:** ఐపీఎల్ లో హైదరాబాదీ ఫిక్సింగ్ కలకలం రేపింది. సాఫీగా సాగుతున్న లీగ్‌లో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఐపీఎల్ ఫ్రాంచైజీ యాజమాన్యాలను, ప్లేయర్లు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, వ్యాఖ్యాతలను అలర్ట్ చేసింది. హైదరాబాద్‌కు చెందిన సదరు వ్యాపారికి పంటర్లు, బుకీలతో దగ్గరి సంబంధాలు ఉండటంతో పాటు గతంలోనూ ఫిక్సింగ్ చేసిన చరిత్ర ఉన్నట్లు యాంటీ కరప్షన్ సెక్యూరిటీ యూనిటీ(ఏసీఎస్‌యూ) గుర్తించింది. ఖరీదైన బహుమతులకు తోడు బంగారు అభరణాలను ఎరగా వేస్తూ ఫిక్సింగ్ చేసే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అభిమానిగా చెలామణి అవుతూ ప్లేయర్లు బస చేసే హోటల్స్‌తో పాటు ప్రత్యేక కార్యక్రమాలకు ఆహ్వానిస్తూ ఫిక్సింగ్‌కు పాల్పడేందుకు ప్రణాళికలు చేసినట్లు సమాచారం.

**కెనడా, నైజీరియా నుంచి తీవ్ర పోటీ**

ఢిల్లీ: 2030లో కామన్వెల్త్ క్రీడల బిడ్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్న భారత్‌కు కెనడా, నైజీరియా నుంచి తీవ్ర పోటీ ఎదురవుతున్నది. కెనడా, నైజీరియాతో పాటు మరో రెండు దేశాలూ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈవోఐ) వ్యక్తం చేసినట్టు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం. అయితే మిగిలిన రెండు దేశాల పేర్లు మాత్రం తెలియరాలేదు.



# 'సైజు' ముఖ్యం గురూ.. బ్యాట్లను తనిఖీ చేస్తున్న అంపైర్లు!



**ముల్లాన్‌పూర్-నవభూమి:** ఐపీఎల్-18లో గత నాలుగైదు మ్యాచ్‌ల నుంచి ఎవరైనా బ్యాటర్ క్రీజులోకి రాగానే అంపైర్లు వారి బ్యాట్లను తనిఖీ చేస్తున్న దృశ్యాలపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ నడుస్తున్నది. మంగళవారం పంజాబ్, కోల్‌కతా మ్యాచ్ సందర్భంగా కేకేఆర్ బ్యాటర్లు సునీల్ నరైన్, ఆన్రిచ్ నోకియా బ్యాట్ల సైజ్ తేడా రావడంతో అంపైర్లు వాటిని మార్చాలని ఆదేశించారు. దీంతో ఈ ఇద్దరూ వేరే బ్యాట్లతో ఆడాల్సి వచ్చింది. ఐపీఎల్ చరిత్రలో ఇలా జరగడం ఇదే ప్రథమం.

అయితే ఈ లీగ్‌లో ఇలాంటి దృశ్యాలు కొత్త అయినప్పటికీ నియమ నిబంధనలు మాత్రం పాతవే. గతంలో బ్యాటర్లు క్రీజులోకి తీసుకొచ్చే బ్యాట్లను డ్రెస్సింగ్ రూముల్లోనే కొలిచేవారు. కానీ ఇప్పుడు ఆన్‌ఫీల్డ్ అంపైర్ గానీ, బౌండరీ లైన్ వద్ద ఉండే మ్యాచ్ సిబ్బంది గానీ బ్యాట్లను పరిశీలిస్తున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం బ్యాట్ వెడల్పు 10.79 సెంటీమీటర్లకు మించకూడదు. బ్యాట్ మందం 6.7 సెం.మీ, పొడవు 96.4 సెం. మీ, బ్యాట్ అంచు వెడెల్పు 4 సెం.మీ దాటకూడదు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందునే అంపైర్లు నరైన్, నోకియా బ్యాట్లను మార్చారు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**